Pubilshed from Tirupathi

PRGI NO : APTEL/25/A2316

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




తిరుపతి TIRUPATHI | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 16 Issue No : 16 | గురువారం Thursday | ఆగస్టు 20, 2026 20 AUGUST 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## స్థానిక సంస్థ ఎన్నికల పోరుకు
# సిద్ధం కండి

**గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలి**



- మరో ఏడాదిలో నా పాదయాత్ర మొదలవుతుంది
- ఆ తర్వాత ఏడాదిలో ఎన్నికలు జరుగుతాయి
- ఎన్నికలు ఎప్పుడు జరిగినా మన గెలుపు తథ్యం
- సమావేశంలో వైయస్ జగన్ స్పష్టీకరణ

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి :

స్థానిక సంస్థ ఎన్నికల పోరుకు పార్టీ శ్రేణులంతా సిద్ధం కావాలని, గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. వెన్నుపోటు పార్టీ కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, ఈ రెండేళ్లలో ఈ ప్రభుత్వం ఏ ఒక్క వర్గానికీ మేలు చేయలేదని ఆయన వెల్లడించారు. అందుకే త్వరలో జరిగే స్థానిక ఎన్నికల్లో ఆ వ్యతిరేకత కనబడకుండా కుట్రలు చేసే వీలుందని, అందుకు పోలీసు బలగాలనూ వినియోగించవచ్చని చెప్పారు.

వివరాలు 2లో..




గ్రూప్-1 అక్రమాలపై మెతక వైఖరి వీడి ఉక్కుపాదం
## మోపాలి
**స్పీకర్ అయ్యన్నపాత్రుడు**

ప్రజాభూమి ప్రతినిధి అమరావతి : గ్రూప్-1 పరీక్షల్లో జరిగిన అవకతవకలపై శాసనసభలో చర్చ సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి సమాధానం ఇవ్వడానికి ముందు ఆయన మాట్లాడుతూ, తాను స్పీకర్ స్థానంలో ఉండి కాకుండా ఈ సభలోని ఒక శాసనసభ్యుడిగా తన మనసులోని మాటను చెబుతున్నానని పేర్కొన్నారు. గతంలో గ్రూప్-1 అక్రమాలపై వార్తా పత్రికలు, టీవీల్లో కథనాలు చూసినప్పటికీ వాటి తీవ్రతను ఇంతగా ఊహించలేదని, అయితే ఇప్పుడు సభలో ప్రదర్శించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చూశాక అభ్యర్థులకు ఎంతటి ఘోరమైన అన్యాయం

- మిగతా 2లో..

## గ్రూప్ 1 నియామకాల్లో
# బరితెగించారు

**ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు, ప్లంబర్లతో జవాబు పత్రాల మూల్యాంకనం**



- ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి అభ్యర్థుల జవాబు పత్రాలు
- 84 రోజుల పాటు హాయ్‌లాండ్‌లో పేపర్లు..నిబంధనలకు తిలోదకాలు
- సీఎం సీట్లో కూర్చుని నేరాలు చేసిన వ్యక్తి నేడు సమాధానం చెప్పేందుకు సభకు రాలేదు
- భవిష్యత్తులో ఇలాంటి అవకతవకలకు తావులేకుండా ఏపీపీఎస్సీ ప్రక్షాళన
- గత ప్రభుత్వ హయాంలో గ్రూప్ 1 అక్రమాలపై శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఏపీపీఎస్సీ గ్రూప్--1 పరీక్షల్లో ఊహకు కూడా అందని స్థాయిలో అక్రమాలు జరిగాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరోపించారు. గత పాలకులు బరితెగించి అక్రమాలకు పాల్పడ్డారని.. రాష్ట్ర భవిష్యత్తును నిర్దేశించాల్సిన గ్రూప్ 1 సర్వీసు అభ్యర్థుల నియామకాల్లో అవకతవకలకు పాల్పడ్డారని అన్నారు.

ప్లంబర్లు, ఎలక్ట్రీషియన్లు, సెక్యూరిటీ గార్డులతో జవాబు పత్రాల మూల్యాంకనం చేయించారని శాసనసభకు తెలియచేశారు. 344 నిబంధన కింద శాసనసభలో చేపట్టిన ప్రత్యేక చర్చలో ఆయన ఈ అంశాలను ప్రస్తావించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 315 ప్రకారం ఏర్పడిన ఏపీపీఎస్సీ రాష్ట్రానికి కీలకమైన అధికారులను ఎంపిక చేసే సంస్థ

2 పేజీలో..



## కోల్‌కతా హోటల్‌లో ఘోర అగ్నిప్రమాదం

**9 మంది బంగ్లాదేశీయులు మృతి**

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో బుధవారం తెల్లవారుజామున ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. మధ్య కోల్‌కతాలోని మీర్జా గాలిబ్ స్ట్రీట్ ప్రాంతంలోని హోటల్‌లో జరిగిన ఈ ప్రమాదంలో తొమ్మిది మంది బంగ్లాదేశీయులు మృతి చెందగా.. మరో ఆరుగురు గాయపడ్డారు.

- మిగతా 2లో..

## అవయవదాత కుటుంబాలకు రూ.లక్ష
# సాయం

**సీఎం చంద్రబాబుకు ప్రతిపాదనలు పంపాం**

- 5,920 మంది అవయవాల కోసం నిరీక్షణ
- కొత్త నిబంధనలతో అవయవదానానికి ఊతం
- 'స్వాప్ దానం'కు అవకాశం
- శాసనసభలో మంత్రి సత్యకుమార్ యాదవ్
- మంత్రి ప్రవేశపెట్టిన మానవ అవయవాల మార్పిడి సవరణ బిల్లుకు సభ ఆమోదం



ప్రజాభూమి ప్రతినిధి అమరావతి : జీవన్మృతుల ( బ్రెయిన్‌డెడ్ ) వ్యక్తుల అవయవదానానికి ముందుకొచ్చే కుటుంబాలకు ప్రస్తుతం అందిస్తున్న రూ.10,000 నుంచి ఆర్థిక సాయాన్ని రూ.లక్షకు పెంచే ప్రతిపాదనను ముఖ్యమంత్రి పరిశీలనకు పంపినట్లు వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ మానవ అవయవాల మార్పిడి సవరణ బిల్లు-2026పై బుధవా రం శాసనసభలో ప్రవేశ పెట్టిన సందర్భంగా మంత్రి మాట్లాడారు. అవ యవదానం, ప్రాముఖ్యత, ప్రస్తుత పరిస్థితులు, బిల్లులోని ముఖ్యాంశాల గురించి వివరించారు. ఒక బ్రెయిన్‌డెడ్ వ్యక్తి నుంచి ఎనిమిది అవయవాలను సేకరించి అవసరమైన వారికి అందిం చవచ్చని మంత్రి తెలిపారు.

**5,920 మంది నిరీక్షణ :** రాష్ట్రంలో సుమారు 5,920 మంది అవయవ మార్పిడి కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. వీరిలో దాదాపు 100 మంది గుండె, 3,000 మంది కిడ్నీ, 2,000 మంది లివర్ మార్పిడి కోసం నిరీక్షిస్తు న్నారని మంత్రి వివరించారు. పాంక్రి యాస్ మార్పిడి కోసం నలుగురు ఉన్నా రని తెలిపారు. పుట్టిన నెల రోజుల వయసున్న శిశువుల నుంచి 90 ఏళ్ల వయసున్నవారి వరకు అవయవాల కోసం ఎదురుచూస్తున్నారని చెప్పారు. పదేళ్లలోపు వయసున్న సుమారు 40 మంది పిల్లలు కూడా ఈ జాబితాలో ఉన్నారని వెల్లడించారు.

వివరాలు 2లో..

## డీఎస్సీ ఉద్యోగాలను
# అంగట్లో పెట్టి అమ్మారు

**అక్రమాలపై వెంటనే సీబీఐ విచారణ జరపాలి**

- నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి లోకేష్ రాజీనామా చేయాలి
- దమ్ముంటే సమావేశాలను పొడిగించి డీఎస్సీ, గ్రూప్-1 పై చర్చించాలి
- శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతోందని, డీఎస్సీ ఉద్యోగాలను అంగట్లో పెట్టి బహిరంగంగా అమ్ముకుందని శాసనమండలి విపక్ష నేత, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు బొత్స సత్యనారాయణ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ.. డీఎస్సీ నియామకాల్లో జరిగిన అవకతవకలు, పేపర్ లీకేజీలపై తక్షణమే సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ స్కామ్‌కు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తన పదవికి రాజీనామా చేయాలని ఆయన పట్టుబట్టారు.



- మిగతా 2లో..



## యుజిసి- నెట్ పరీక్షలను తిరిగి సెప్టెంబర్‌లో
# నిర్వహిస్తాం

**ఢిల్లీహైకోర్టుకు తెలిపిన కేంద్రం**

న్యూఢిల్లీ : యుజిసి-నెట్ 2026 పరీక్ష?ను తిరిగి సెప్టెంబర్‌లో నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వం బుధవారం ఢిల్లీ హైకోర్టుకు తెలిపింది. ప్రశ్నాపత్రాలలో కొన్ని లోపాలపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో, యుజిసి-నెట్ జూన్ 2026 పరీక్ష?కు సంబంధించి సోషల్‌తో సహా మూడు సబ్జెక్టులకు పున:పరీక్ష? నిర్వహిస్తున్నట్లు కేంద్రం తెలిపింది.


- మిగతా 2లో..

## మీది త్యాగం..మేము
# అండగా ఉంటాం..

**వెలిగొండ నిర్వాసితులకు మరో రూ.200 కోట్ల పరిహారం**

- నిర్వాసిత కుటుంబాలకు చెక్కు అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఇప్పటి వరకూ రూ.518 కోట్లు పరిహారం చెల్లింపు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ ప్రారంభోత్సవానికి గడువు దగ్గర పడుతున్న వేళ... నిర్వాసిత గ్రామాల ప్రజలకు పరిహారం అందిస్తూ ప్రభుత్వం భరోసా కల్పిస్తోంది. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములు, ఇళ్లు కోల్పోయి త్యాగాలు చేసిన నిర్వాసిత కుటుంబాలకు అండగా నిలుస్తోంది. జూన్ 27న రూ.300కోట్లు అందించిన ప్రభుత్వం...



- మిగతా 2లో..



## నీట్ ప్రశ్నపత్రం లీకేజ్
# వ్యవహారం

**సంస్కరణలపై సుప్రీంలో విచారణ**

న్యూఢిల్లీ : నీట్ ప్రశ్నపత్రం లీకేజ్ వ్యవహారం, జాతీయ పరీక్షల సంస్థలో సంస్కరణలకు సంబంధించిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. పరీక్షల నిర్వహణలో శాశ్వత, సమగ్ర సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరాన్ని కోర్టు స్పష్టం చేసింది. పరీక్షల నిర్వహణకు పటిష్ఠ వ్యవస్థ అవసరమని అభిప్రాయపడింది. ఎన్‌టీఏలో చేపట్టిన సంస్థాగత సంస్కరణలు, ప్రశ్నపత్రాల భద్రత, పరీక్షల

- మిగతా 2లో..

## ఏలేరు ఆయకట్టుకు
## సాగు, తాగునీటి సరఫరాపై
# ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**రెండేళ్లలో రూ.25 కోట్లతో 548 పనులు చేపట్టాం**

- రెండేళ్ళలో 1800కోట్లతో పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తి
- చంద్రబాబు ముందుచూపు వల్లే ఏలేరు ఆయకట్టుకు నీరిస్తున్నాం
- అసెంబ్లీలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఏలేరు రిజర్వాయర్ ఆయకట్టుకు సాగు, తాగు నీటి సరఫరా పై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సూచనల మేరకు ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు. బుధవారం అసెంబ్లీలో యల్లసిరి కెనాల్ పనులు, ఏలేరు జలాశయం పరిధిలోని ఆయకట్టుకు నీటి సరఫరాపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి నిమ్మల సమాధానం ఇచ్చారు.

- మిగతా 2లో..

## గ్రూప్-1 అక్రమాలపై మెతక వైఖరి

# వీడి ఉక్కుపాదం మోపాలి

జరిగిందో కళ్లకు కట్టినట్లయిందని స్పష్టం చేశారు. ?ఇంతటి తీవ్రమైన వ్యవహారంలో ప్రభుత్వం ఏమాత్రం మెతక వైఖరి ప్రదర్శించకూడదని స్పీకర్ తేల్చి చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సాధారణంగా ఎవరినీ నొప్పించని స్వభావం కలవారే అయినప్పటికీ, నిరుద్యోగుల జీవితాలతో ముడిపడిన ఈ వ్యవహారంలో మాత్రం నిందితులపై ఉక్కుపాదం మోపాల్సిందేనని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలకు పాల్పడాలంటేనే ఎవరైనా భయపడేలా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ఇకపై ఇలాంటి తప్పుడు పనులు ఎక్కడా పునరావృతం కాకుండా చూడాలని, అందుకు ఇక్కడి నుంచే పటిష్టమైన చర్యలకు శ్రీకారం చుట్టాలని ముఖ్యమంత్రిని, సభను కోరారు.

## డీఎస్సీ ఉద్యోగాలను అంగట్లో పెట్టి అమ్మారు

ప్రభుత్వానికి చిత్తశుద్ధి, దమ్ము ఉంటే అసెంబ్లీ సమావేశాలను మరో రెండు, మూడు రోజులు పొడిగించాలని ఆయన సవాల్ విసిరారు. డీఎస్సీతో పాటు గ్రూప్–1 నియామకాలపై సభలో పూర్తి స్థాయిలో చర్చించేందుకు తమ పార్టీ సిద్ధంగా ఉందని, ప్రభుత్వం చర్చకు ఎందుకు భయపడుతోందని ఆయన ప్రశ్నించారు. డీఎస్సీ లీకేజీపైనా మండలిలో చర్చకు పట్టుబడితే ప్రభుత్వం మూడో రోజు కూడా సమాధానం చెప్పలేక మోహం చాటేసిందన్నారు.

శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌గా ఎన్నికైన నూతన అధ్యక్షుడికి కనీస శుభాకాంక్షలు కూడా తెలపకుండా అధికార పక్షం సభ నుంచి మూకుమ్మడిగా వాకౌట్ చేయడంపై విపక్ష నేత బొత్స సత్యనారాయణ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇది ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే కనీవినీ ఎరుగని ప్రజాస్వామ్య విరుద్ధమైన “చెత్త సంప్రదాయమని” ఆయన విమర్శించారు. సభా మర్యాదలను, నిబంధనలను కాపాడాల్సిన అధికార పక్షమే “తాము చెప్పిందే శాసనం” అనే అహంకారంతో సభాధ్యక్షుడి స్థానాన్ని అవమానించడం వారి బాధ్యతారాహిత్యానికి, అవివేకానికి నిదర్శనమన్నారు. పాలకులకు చట్టాలు, రూల్ బుక్స్ పట్ల కనీస గౌరవం లేదని, సభను ఏకపక్షంగా నడపడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని విమర్శించారు. వ్యక్తిగత, రాజకీయ విభేదాలను సభా మర్యాదలకు దూరంగా తీసుకెళ్లడం సరికాదని, ఇలాంటి వ్యవహారశైలి భవిష్యత్ తరాలకు తప్పుడు రాజకీయ సంస్కృతిని అందిస్తుందని చెప్పారు. చట్టసభలను అపహాస్యం చేస్తూ కూటమి నాయకులు ప్రదర్శిస్తున్న ఈ అహంకార పూరిత పోకడలను, వారి దిగజారిన నైజాన్ని రాష్ట్రంలోని ఐదు కోట్ల ప్రజలు గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**బీసీల రిజర్వేషన్లపై టీడీపీది కపట ప్రేమ :** వెన్నుపోటు రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ అయిన చంద్రబాబు నాయుడు.. బీసీల రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించేందుకు గతంలో కోర్టుల ద్వారా కుట్రలు చేశారని బొత్స గుర్తుచేశారు. వైఎస్ జగన్ ప్రభుత్వంలో 50 శాతానికి పైగా రాజకీయ పదవులు (ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, నామినేటెడ్ పదవులు) బీసీ, ఎస్సీ, ఎస్టీలకే ఇచ్చి సామాజిక న్యాయాన్ని చేతల్లో చూపించామని బొత్స సత్యనారాయణ స్పష్టం చేశారు.

## ఏలేరు ఆయకట్టుకు సాగు, తాగునీటి సరఫరాపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

ఏలేరు రిజర్వాయర్ ఆయకట్టు సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు, స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి క్షేత్రస్థాయిలో ఇటీవలే పరిశీలనలు చేపట్టామని మంత్రి తెలిపారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేలోపు ఏలేరు రిజర్వాయర్ ఆయకట్టుకు నీరందించాలనే ముందుచూపుతో నాడు చంద్రబాబు పురుషోత్తపట్నం లిఫ్ట్ స్కీంను నిర్మించారని పేర్కొన్నారు. సూపర్ ఎల్‌నినో వంటి క్లిష్ట వాతావరణ పరిస్థితుల్లోనూ 53 వేల ఎకరాల ఏలేరు రిజర్వాయర్ ఆయకట్టు, 1.48 లక్షల ఎకరాల పుష్కర ఆయకట్టుకు సాగు, తాగునీరు అందిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే పోలవరం ఎడమ కాలువ పనులపై రూ.1,800 కోట్లు ఖర్చు చేసి, అత్యంత క్లిష్టమైన పాంపా, తాండవ, ఏలేరు నదుల క్రాసింగ్ పనులతో పాటు 11 హైవే క్రాసింగ్ వంతెనల పనులను పూర్తి చేశామని తెలిపారు. పురుషోత్తపట్నం లిఫ్ట్ స్కీంతో పాటు పోలవరం ఎడమ కాలువ పనులను ముందుకు తీసుకెళ్లడం వల్లే ఏలేరు ఆయకట్టుకు సాగు, తాగు నీరు అందించే పరిస్థితి ఏర్పడిందని మంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం ఏలేరు రిజర్వాయర్ ఆయకట్టు సాగునీటి అవసరాల కోసం 950 క్యూసెక్కుల నీటిని పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఏలేరు ఆయకట్టుకు ఇప్పటివరకు 2.6 టీఎంసీల నీటిని పంపిణీ చేశామని మంత్రి వెల్లడించారు. గత ఐదేళ్ల పాలనలో ఏలేరు నదీగర్భంలో జరిగిన అక్రమ ఇసుక తవ్వకాల కారణంగా బెడ్ లెవల్ పడిపోయిందని, దీంతో గ్రావిటీ ద్వారా నీటిని అందించలేని పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలోనే ఏలేరు రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో 548 గ్రాడ్ పనులకు రూ.25 కోట్లు మంజూరు చేసి పనులు చేపట్టిందని తెలిపారు. ఎల్‌నినో వంటి క్లిష్ట పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఏలేరు ఆయకట్టుకు నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మరో రూ.15.84 కోట్లతో ఓ అండ్ ఎం పనులకు ప్రతిపాదనలు పంపామని మంత్రి వెల్లడించారు.

## యుజిసి- నెట్ పరీక్షలను తిరిగి సెప్టెంబర్‌లో నిర్వహిస్తాం

ప్రశ్నాపత్రం లీకైందన్న ఆరోపణలపై స్వతంత్ర విచారణ, పరీక్ష?ను తిరిగి నిర్వహించే వరకు ఫలితాల విడుదలను నిలిపివేయాలని కోరుతూ జూన్ 30న సోషియాలజీలో పరీక్ష? రాసిన ఒక అభ్యర్థి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ జస్మీత్ సింగ్ విచారణ చేపట్టారు. ఇంగ్లీష్, కామర్స్ పేపర్‌లను సెప్టెంబర్ 9న, సోషియాలజీ పేపర్‌ను సెప్టెంబర్ 10న నిర్వహిస్తామని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. సొలిసిటర్ జనరల్ చేసిన ప్రకటన దృష్ట్యా, పిటిషన్‌లోని అభ్యర్థనకు ఇక ఆస్కారం లేదని, దీంతో పిటిషన్ పరిష్కరించబడిందని జస్టిస్ జస్మీత్ సింగ్ పేర్కొన్నారు. జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ (జెఆర్‌ఎఫ్- స్కాలర్‌షిప్), అసిస్టెంట్ ప్రొఫెసర్ అర్హత, పిహెచ్‌డి ప్రోగ్రామ్‌లలో ప్రవేశం కోసం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) జూన్ 22 నుండి 30 వరకు 87 సబ్జెక్టులలో యుజిసి-నెట్ జూన్ 2026 పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే.

## నీట్ ప్రశ్నపత్రం లీకేజ్ వ్యవహారం

పారదర్శకత, సైబర్ భద్రత తదితర అంశాలపై పూర్తి వివరాలను అఫిడవిట్‌లో పొందుపరచాలని సుప్రీంకోర్టు కోరింది. కేవలం తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ అలోక్ ఆరాధే ధర్మాసనం ఈ వ్యవహారాన్ని విచారిస్తోంది. ఎన్‌టీఏలో సంస్కరణలను తాము పర్యవేక్షిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. పరీక్షల నిర్వహణలో పదేపదే తలెత్తుతున్న సమస్యలకు తాత్కాలిక పరిష్కారాలు కాకుండా వ్యవస్థాగత మార్పులు అవసరమని పేర్కొంది. ఎన్టీఏను సంస్థాగతంగా బలోపేతం చేయాలని, నీట్ పరీక్షల భద్రతకు శాశ్వత కమిటీ అవసరమని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. విద్యార్థుల భవిష్యత్తు, విశ్వసనీయత కోసం ఎన్టీఏలో నిర్మాణాత్మక మార్పులు చేయాలని సూచించింది. నీట్–2026 ప్రశ్నపత్రం లీక్ నేపథ్యంలో పరీక్ష రద్దు చేయాల్సి రావడం, విద్యార్థులు ఎదుర్కొన్న ఇబ్బందుల తర్వాత ఎన్టీఏ పనితీరుపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎన్టీఏలో శాశ్వత సంస్కరణలు అమలు చేయడంపై సుప్రీంకోర్టు దృష్టి సారించింది.

## గ్రూప్ 1 నియామకాల్లో

# బరితెగించారు

మొదటి పేజీ తరువాయి

అని..దాని విశ్వసనీయతను దెబ్బతీసేలా గత ప్రభుత్వం వ్యవహరించిందని విమర్శించారు. గత ప్రభుత్వంలో సీఎం సీట్లో కూర్చుని నేరాలు చేసిన వ్యక్తి నేడు వాటిపై ప్రజలకు సమాధానం చెప్పేందుకు శాసనసభకు రాలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆక్షేపించారు. ఎదురు దాడి చేసేందుకు 24 గంటలూ కుట్రలు చేయటం కాదని బాధ్యతాయుతంగా జవాబు చెప్పాలని సవాలు చేశారు.

**కోర్టు ఆదేశాలను కూడా పట్టించుకోలేదు :** 2018లో జారీ చేసిన గ్రూప్--1 నోటిఫికేషన్‌కు 1.14 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. 325 మందిని షార్ట్‌లిస్ట్ చేశారని. ఎంతో శ్రమించి అభ్యర్థులు ఉద్యోగాలను సాధించుకునే ఈ పరీక్షల నిర్వహణలో నిబంధనలను పూర్తిగా విస్మరించారని సీఎం అన్నారు. పదో తరగతి పరీక్షల జవాబు పత్రాలను సైతం అత్యంత భద్రత మధ్య పోలీసు ఎస్కార్టుతో తరలిస్తామని, అలాంటిది రాష్ట్రాన్ని పాలించే అధికారులను ఎంపిక చేసే గ్రూప్--1 పరీక్షల జవాబు పత్రాల విషయంలో భద్రతను గాలికి వదిలేసి ఇష్టానుసారం వ్యవహరించారన్నారు. డిజిటల్ మూల్యాంకనాన్ని పక్కనపెట్టి మాన్యువల్ ఎవాల్యుయేషన్ చేయాలని హైకోర్టు ఆదేశించినప్పటికీ కోర్టును తప్పుదోవ పట్టించేలా అఫిడవిట్లు దాఖలు చేశారని చంద్రబాబు అన్నారు. కోర్టు ఆదేశాల తర్వాత సరిదిద్దుకోవాల్సింది పోయి హాయ్‌లాండ్‌లో మూల్యాంకనం కోసం రూ.1.19 కోట్లు విలువైన పనులకు ఉత్తర్వులు ఇచ్చారని తెలిపారు. ఒకవైపు కోర్టు ఆదేశాలు ఉండగానే ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగ నియామకాలు కూడా చేపట్టారని తెలిపారు. హైకోర్టు ఈ వ్యవహారంపై విచారణ జరిపి విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేసిందని తెలిపారు.

**ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు, ప్లంబర్లతో పేపర్లు దిద్దించారు :** గ్రూప్--1 వంటి అత్యున్నత స్థాయి ఉద్యోగాలకు అభ్యర్థులు రాసిన పరీక్షా పత్రాలను అర్హత లేని ప్రైవేటు వ్యక్తులతో దిద్దించారని సీఎం మండిపడ్డారు. ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు, ప్లంబర్లు, సెక్యూరిటీ గార్డులు, గృహిణులు, నిరుద్యోగులు, సేల్స్ ఎగ్జిక్యూటివ్‌లు, ల్యాబ్ టెక్నీషియన్లతో జవాబు పత్రాల మూల్యాంకనం చేయించారని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లు, హెచ్‌ఓడీలు వంటి నిపుణులు చేయాల్సిన మూల్యాంకనాన్ని టీచర్లు, లెక్చరర్లు, ఇతర అనర్హులతో చేయించడం తీవ్ర ఉల్లంఘన అని అన్నారు. మొత్తం 158 మంది ప్యానెల్‌ను ఎంపిక చేసి అందులో 72 మందికి మూల్యాంకన బాధ్యతలు అప్పగించారని, వారిలో 25 మంది అనధికారికంగా నియమించిన వారేనని చంద్రబాబు తెలిపారు. మరో 66 మంది ఎవాల్యుయేటర్లు అనధికారికంగా పరీక్ష పత్రాలు దిద్దారని ఆరోపించారు. ప్రైవేటు వ్యక్తుల ల్యాప్‌టాప్‌లకు పరీక్షా మూల్యాంకన వివరాలను పంపించారని, పీడీఎఫ్ జవాబు పత్రాలను ప్రైవేటు ఈ-మెయిల్స్, గూగుల్ డ్రైవ్, వాట్సాప్ ద్వారా పంపించారని చెప్పారు. ఏపీపీఎస్సీ స్ట్రాంగ్ రూమ్ నుంచి జవాబు పత్రాలను అనధికారికంగా తరలించి 84 రోజుల పాటు హాయ్‌లాండ్‌లో ఉంచారని సీఎం తెలిపారు. మొదట హైదరాబాద్‌లో, ఆ తర్వాత హాయ్‌లాండ్‌లో మూల్యాంకనం నిర్వహించారని చెప్పారు. హాయ్‌లాండ్‌లో మూల్యాంకనం జరుగుతోందని హైకోర్టుకు అఫిడవిట్ ఇచ్చిన సమయంలోనే లాజిస్టిక్స్ కోసం రూ.1.14 కోట్లు ఖర్చు చేశారని పేర్కొన్నారు.

**డూప్లికేట్ ఓఎంఆర్ స్లిప్పులు :** కొత్త చైర్మన్‌గా గౌతమ్ సవాంగ్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత మాన్యువల్ ఎవాల్యుయేషన్‌కు ఆదేశాలు ఇచ్చారని చంద్రబాబు తెలిపారు. 49 వేల డూప్లికేట్ ఓఎంఆర్ స్లిప్‌లను ముద్రించినట్లు చెప్పారు. జవాబు పత్రాల్లో వేర్వేరు రాతలు, మార్పులు, చేర్పులు, ఓవర్‌రైటింగ్‌లు గుర్తించారని తెలిపారు. 734 ఓఎంఆర్ స్లిప్‌లలో 718 స్లిప్‌లలో మార్పులు జరిగినట్లు వెల్లడించారు. 21 స్లిప్‌లపై ఎలాంటి సంతకాలు లేకపోవడం అక్రమాల తీవ్రతకు నిదర్శనమన్నారు. గ్రూప్--1 పరీక్ష రాసిన ఒక అభ్యర్థినే అదే పరీక్షకు ఎవాల్యుయేషన్ ఎగ్జామినర్‌గా నియమించడం మరింత దారుణమని సీఎం అన్నారు. ఎగ్జామినర్ల జాబితాలను వాట్సప్, టెలిగ్రామ్ గ్రూపుల్లో పెట్టారని తెలిపారు. మూల్యాంకనం జరిగే హాల్లో 17 రోజుల పాటు సీసీ కెమెరాలు లేకపోవడం, మొబైల్ ఫోన్లను అనుమతించడం వంటి దారుణాలు చోటుచేసుకున్నాయని చెప్పారు. ఏపీపీఎస్సీ నిబంధనల ప్రకారం వైటనర్ వినియోగించకూడదని స్పష్టం చేస్తుండగా, ఓఎంఆర్ వాల్యుయేషన్ స్లిప్‌లలో వైటనర్ వినియోగించినట్లు ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ నివేదికలు వెల్లడించాయని చంద్రబాబు తెలిపారు.

**వ్యవస్థలు యువత భవిష్యత్తు కోసమే :** 2019--24 మధ్య రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని చాలా సార్లు చెప్పానని సీఎం గుర్తుచేశారు. ప్రజా వేదిక నుంచి రాష్ట్ర బ్రాండ్ వరకు దెబ్బతీశారని, ప్రభుత్వంలోని వివిధ వ్యవస్థలపై ప్రజలకు విశ్వాసం పోయేలా గత పాలకులు వ్యవహరించారని విమర్శించారు. వ్యక్తుల కోసం వ్యవస్థ కాదు.. యువత భవిష్యత్తు కోసమే వ్యవస్థ. తప్పు చేస్తే కఠినంగా శిక్ష పడుతుందన్న భయం ఉండాలని అన్నారు. అసెంబ్లీ జవాబుదారీతనానికి వేదిక అని, ఇక్కడి నుంచే ప్రజలకు వాస్తవాలను వివరించాల్సిన బాధ్యత ఉందని చంద్రబాబు అన్నారు. తప్పు చేసి పారిపోవడం కాదని, ఎందుకు జరిగిందో చెప్పాల్సిన బాధ్యత సంబంధిత వ్యక్తులపై ఉందన్నారు. గ్రూప్--1 పరీక్షల్లో జరిగిన అక్రమాలను పూర్తిగా విశ్లేషించి తదుపరి చర్యలు తీసుకుంటామని చంద్రబాబు చెప్పారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఏపీపీఎస్సీని పూర్తిగా ప్రక్షాళన చేస్తామని, పారదర్శకమైన మూల్యాంకన విధానం, బలమైన భద్రతా ప్రమాణాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రజలు, మేధావుల నుంచి అభిప్రాయాలను తీసుకుని సంస్కరణలు చేపడతామని వెల్లడించారు. ఇలాంటి అక్రమాలు మళ్లీ జరగకుండా వ్యవస్థను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. తప్పు చేసిన వ్యక్తులు ఎప్పటికైనా దొరికిపోతారు అనడానికి ఏపీపీఎస్సీ గ్రూప్--1 పరీక్షలే ఉదాహరణ అని సీఎం అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇంత దారుణమైన కుంభ కోణం జరిగితే రాష్ట్ర భవిష్యత్తు ఏమిటో ప్రజలు ఆలోచించాలని ముఖ్యమంత్రి అన్నారు.

## స్థానిక సంస్థ ఎన్నికల

# పోరుకు సిద్ధం కండి

అయితే తమకు ఎంతో ప్రజాబలం ఉందన్న ఆయన, వచ్చే ఎన్నికల్లో వారే తమకు అండగా ఉంటారని, తోడుగా నిలుస్తారని అన్నారు. అందుకే అన్నీ ఎదుర్కొని స్థానిక ఎన్నికల్లో పోరాడాలని, ఈ ఎన్నికల్లో తమ గెలుపు తథ్యమని తేల్చి చెప్పారు.

నియోజకవర్గాల వారీగా ముఖ్య నాయకులతో భేటీ అవుతున్న శ్రీ వైయస్ జగన్, ఆ దిశలో రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో పార్టీకి చెందిన స్థానిక సంస్థల మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, ముఖ్య కార్యకర్తలతో పార్టీ కేంద్ర కార్యాలయంలో సమావేశమయ్యారు. ప్రతి ఒక్కరిని వ్యక్తిగతంగా పలకరించిన ఆయన, ఆప్యాయంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ “ వైయస్సార్‌సీపీకి సంబంధించిన ముఖ్యమైన నాయకులు, పార్టీ విభాగాల్లోని వివిధ హోదాల్లో పని చేస్తున్న అందరికీ.. ఇంకా నాయకులు, కార్యకర్తలు, స్నేహితులకు హృదయపూర్వకంగా స్వాగతం పలుకుతున్నాను. ఎన్నికలు జరిగి చూస్తుండగానే మూడో సంవత్సరంలోకి అడుగుపెట్టాం. కళ్ళు మూసుకొని, తెరిచే సరికి ఇంకో సంవత్సరం దాటితే, ఆ తర్వాత నా పాదయాత్ర మొదలవుతుంది. కళ్ళు మూసుకొని, తిరిగి తెరిచేసరికి ఈ రెండేళ్లు కూడా ఇట్టే ముగిసిపోతాయి. ఇంకా చూస్తుండగానే, మూడో ఏడాది కూడా వేగంగా గడిచిపోయే పరిస్థితి. ఈ క్రమంలో ఇప్పటికే ప్రతి ఇంట్లో చర్చ మొదలైంది. మామూలుగా ఏ పార్టీకైనా, ప్రభుత్వానికైనా మూడో ఏడాదిలో వ్యతిరేకత అనేది కనిపిస్తుంది. అయితే మనలాంటి పాలన చేస్తే అది అసలు ఉండదు. ఉండకూడదు. కానీ చంద్రబాబునాయుడుగారి పాలనలో అది ఈ స్థాయిలో ఇప్పటికే కనిపిస్తోంది. ప్రభుత్వం మీద తీవ్ర వ్యతిరేకత. దీనిపై ప్రతి ఇంట్లో చర్చ జరుగుతోంది. 5 ఏళ్ల మన పాలనను ఈరోజు పోల్చి చూస్తున్నారు. మన పాలన, చంద్రబాబుగారి పాలన మధ్య తేడా చూస్తున్నారు. అక్కడ జగన్ ఉన్నాడు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉంది. ఇక్కడ చంద్రబాబునాయుడు ఉన్నాడు. వెన్నుపోటు పార్టీ ఉంది. తేడా ఒక్క మనిషి మాత్రమే. ఆ రోజు మన ఐదు సంవత్సరాల పాలనపై ఈరోజు ప్రతి ఇంట్లో జరుగుతున్న చర్చ ఏమిటంటే.. జగన్ ఎలా చేయగలిగాడు? అదే చంద్రబాబునాయుడుగారి పాలనలో ఎందుకు జరగడం లేదు? అన్నదానిపై చర్చ జరుగుతోంది. ఈరోజుకు కూడా ఒక కార్యకర్తగా, సగర్వంగా ప్రతి ఇంటికి మనం వెళ్లగలం. ఎన్నికల మేనిఫెస్టో 99 శాతం పూర్తి చేసిన ఏకైక పార్టీ ఏదైనా, ఎప్పుడైనా ఈ రాష్ట్రంలో ఉంది. ఇంకా బహుశా దేశంలో కూడా ఎక్కడైనా ఉంది అని అంటే, అది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అని సగర్వంగా చెప్పగలం. చిరునవ్వుతో ప్రతి ఇంటికి వెళ్లి, మా పాలనలో ఇలా జరిగింది అని గొప్పగా కూడా చెప్పుకోగలం. మన పాలన, చంద్రబాబు పాలన మధ్య తేడా ప్రతి ఇంట్లో కూడా కనిపిస్తోంది.

గతంలో ఎన్నడూ చూడని విధంగా, ఆ రోజుల్లో బడ్జెట్ ప్రవేశపెట్టేటప్పుడే ఏ నెలలో ఏ పథకం వస్తుందో చెప్పేవాళ్లం. ఆ తర్వాత క్రమం తప్పకుండా అమలు చేసే వాళ్లం. అలా పక్కాగా బటన్ నొక్కిన పరిపాలన ఎక్కడైనా సాగింది అని అంటే, అది ఒక్క వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలో మాత్రమే జరిగింది. నిజంగా ఇది ఒక చరిత్ర. ఏకంగా రూ.2.73 లక్షల కోట్ల డీబీటీ.. అంటే నేరుగా బటన్ నొక్కడం, నేరుగా నగదు నా అక్కచెల్లెమ్మల కుటుంబాల ఖాతాలు, ఇళ్లలోకి వెళ్లిన పరిస్థితి. అలాంటి స్థితి చరిత్ర ఎప్పుడూ చూడలేదు. ఎక్కడా లంచాలు లేకుండా, ఎక్కడ వివక్ష లేకుండా, నేరుగా ఇంటి దగ్గరికే పాలన వచ్చి, ఇచ్చిన చరిత్ర ఎప్పుడూ చూడలేదు. ఇలాంటి పరిస్థితుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరగబోతున్నాయి. ఇక్కడ జాగ్రత్తగా చూసుకోండి. చంద్రబాబునాయుడు ఒక విలన్. ఆ ఎన్నికలు సరిగ్గా జరగనీయడు. పోలీసులను పెడతాడు. దౌర్జన్యం చేస్తాడు. బెదిరిస్తాడు. ప్రలోభాలు పెడతాడు. ఎన్నికలలో దుర్మార్గంగా గెలిచే ప్రయత్నం చేస్తాడు. ఎస్ చేస్తాడు. కానీ, అందరూ గుర్తు పెట్టుకోండి. మనకు ప్రజలు సపోర్ట్‌గా ఉన్నారు. ఇది మాత్రం ఖచ్చితంగా గుర్తు పెట్టుకోండి. ఎన్నికల్లో చురుగ్గా పాల్గొనండి. అన్ని రకాలుగా మీకు పార్టీ సపోర్ట్ ఉంటుంది. వేణు (చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ) అన్న సపోర్టుగా ఉంటాడు. మీ జగనన్న సపోర్ట్‌గా ఉంటాడు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సపోర్ట్‌గా ఉంటుంది. గెలుపు ఓటమిలు వాళ్ళు ఏ రకంగా మేనేజ్ చేసినా, ఏ రకంగా ఒత్తిడి తీసుకొచ్చినా, ఏ రకంగా పోలీసులను పెట్టుకొని ఏం చేసినా కూడా యుద్ధం మాత్రం జరగాలి. ఒకవేళ వీళ్ళను పోలీసులను దుర్వినియోగం చేసి, ఆ చిన్న చిన్న స్థానాల్లో సైతం గెలవడం కోసం వాళ్ళు దుర్మార్గాలు చేస్తే మాత్రం ఈ కసి రేపు పొద్దున జరగబోయే ఎన్నికల్లో చంద్రబాబునాయుడుగారి పునాదులు కూడా కదిలే విధంగా కసి పెరుగుతుంది అనేది మాత్రం గుర్తు పెట్టుకోండి. అందుకే ఆయన్ను గెలిపించే బాధ్యత మీ భుజస్కంధాలపై పెడుతున్నానని వైయస్ జగన్ అన్నారు.

# అవయవదాత కుటుంబాలకు రూ.లక్ష సాయం

**అపోహలు తొలగింపులో ఎమ్మెల్యేలూ భాగస్వామ్యం కావాలి :** అవయవదానంపై అపోహలను తొలగించే దిశగా ప్రభుత్వం అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందని చెప్పారు. ప్రజల్లో ప్రభావం చూపగల ప్రముఖులను కూడా భాగస్వాములను చేస్తున్నామని తెలిపారు. ఇటీవల విశాఖపట్నంలో ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పి.వి.సింధు ద్వారా అవయవదానంపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించినట్లు వివరించారు. అలాగే అవయవదానంపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు శాసనసభ్యులు అవయవదానం ప్రాముఖ్యత గురించి మాట్లాడాలని విజ్ఞప్తి చేశారు.

**ఉద్యోగ కల్పనపై పరిశీలన :** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జీవన్మృతుల అవయవదానానికి కుటుంబ సభ్యులు ముందుకొస్తే రూ.10 వేల ఆర్థిక సాయాన్ని అందజేస్తున్నామని, దాత పార్థివ దేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరుగుతున్నాయన్నారు. అలాగే దాతల కుటుంబాల ఆర్థిక నేపథ్యం ఇతర అంశాల ప్రాతిపదికన అర్హులైన వారు ఉంటే పొరుగు సేవలు లేదా ఒప్పంద విధానంలో ఉద్యోగాన్ని ఇచ్చే విషయాన్ని పరిశీలిస్తున్నామని వెల్లడించారు ప్రస్తుతం ఇస్తున్న రూ.10 వేల సాయాన్ని రూ.లక్షకు పెంచే ప్రతిపాదనను ముఖ్యమంత్రి పరిశీలనకు పంపినట్లు స్పష్టం చేశారు.

**మూడు నుంచి తొమ్మిదికి అవయవ మార్పిడి కేంద్రాలు :** రాష్ట్రంలో ఉన్న ఆర్గన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ కేంద్రాల సంఖ్యను మూడు నుంచి తొమ్మిదికి పెంచామని మంత్రి తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ అవయవ మార్పిడి సేవలను విస్తరించడమే లక్ష్యమన్నారు. రాష్ట్రంలోని 12 టీచింగ్ ఆసుపత్రులను కూడా రాబోయే రోజుల్లో ఆర్గన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. కిడ్నీ, లివర్ వంటి అవయవాల మార్పిడిలో ప్రైవేటు ఆసుపత్రుల వాటా ఎక్కువగా ఉన్నప్పటికీ, ప్రభుత్వ రంగంలోనూ ఈ సేవలను విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వ రంగంలోని పద్మావతి ఆసుపత్రిలో గత ఏడాది 18 హార్ట్ ట్రాన్స్‌ప్లాంటేషన్లు జరిగినట్లు మంత్రి వెల్లడించారు.


**100 మందికి పైగా దాతలు ముందుకొచ్చేలా కృషి :** ప్రభుత్వం చేపడుతున్న చర్యలు, అవగాహన కార్యక్రమాల ఫలితంగా అవయవదాతల సంఖ్య పెరుగుతోందని మంత్రి తెలిపారు. 2023లో 41 మంది దాతలు ముందుకు రాగా 126 అవయవ మార్పిడులు జరిగాయి. 2024లో 66 మంది దాతలు ముందుకు వచ్చి 210 అవయవ మార్పిడులు జరిగాయి. 2025లో 93 మంది దాతలు ముందుకు రాగా 300 అవయవ మార్పిడులు జరిగాయి. ఈ ఏడాది ఇప్పటికే 74 మంది దాతలు ముందుకు వచ్చారని, 200కు పైగా అవయవ మార్పిడులు జరిగినట్లు మంత్రి తెలిపారు. ఏడాది ముగిసేలోగా 100 మందికి పైగా దాతలు, 400కు పైగా అవయవ మార్పిడులు సాధించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గదర్శకత్వం మేరకు ఈ రంగంలో మరిన్ని నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు.

**తాత.. అవ్వలకు అవకాశం :** బిల్లులో పేర్కొన్న కొత్త నిబంధనలతో భార్య, భర్త, తల్లిదండ్రులు, పిల్లలు, అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్లతోపాటు తాత, అవ్వ, మేనమామ, మేనత్తలను కూడా దగ్గరి బంధువులుగా గుర్తించను నట్లు మంత్రి తెలిపారు గుర్తింపు పొందిన ఆసుపత్రుల్లో అవయవదాన ప్రక్రియను సమన్వయం చేసేందుకు ప్రత్యేక బాధ్యుల నియామకం జరుగుతుందని తెలిపారు తెలిపారు. దాత--గ్రహీతల వివరాలను నమోదు చేసి మార్పిడి ప్రక్రియను పర్యవేక్షిస్తారని చెప్పారు.

**స్వాప్ దానం'కు అవకాశం :** రెండు కుటుంబాల్లో దాత--గ్రహీతలకు అవయవాలు పరస్పరం సరిపడే పరిస్థితుల్లో లి'స్వాప్ దానం'లికు అవకాశం లభిస్తుందని తెలిపారు. నిర్దిష్ట వైద్య పరిస్థితుల్లో గుండె ఆగిన తర్వాత కూడా అవయవ సేకరణకు అవకాశం ఉంటుంది. మైనర్ల నుంచి అవయవాలు, కణజాలాల సేకరణపై కఠిన పరిమితులు విధించినట్లు తెలిపారు. విదేశీయులకు అవయవదానం విషయంలో ప్రత్యేక అనుమతి తప్పనిసరి చేశామని,
అవయవాల అక్రమ కొనుగోలు, అమ్మకాలు, మధ్యవర్తిత్వాన్ని అరికట్టేందుకు కఠిన శిక్షలు నిబంధనలు రూపొందించినట్లు పేర్కొన్నారు. అక్రమంగా అవయవం తొలగిస్తే గరిష్ఠంగా 10 ఏళ్ల జైలు, రూ.20 లక్షల జరిమానా.. అక్రమ వ్యాపారానికి 5--10 ఏళ్ల జైలు, రూ.20 లక్షల నుంచి రూ.కోటి వరకు జరిమానా విధించేలా నిబంధనలు ఉన్నాయని మంత్రి వివరించారు.

**బిల్లుకు ఆమోదం :** అసెంబ్లీలో మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రవేశపెట్టిన బిల్లుకు చర్చ అనంతరం డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు ఆమోదం తెలిపారు.

## మీది త్యాగం..మేము అండగా ఉంటాం..



బుధవారం ముంపు బాధితులకు మరో రూ.200 కోట్ల పరిహారాన్ని ప్రభుత్వం అందించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు శాసన సభ ఆవరణలో నిర్వాసిత కుటుంబాలకు రూ.200 కోట్ల చెక్కును అందజేశారు. ఇప్పటి వరకూ వెలిగొండ నిర్వాసిత కుటుంబాలకు ప్రభుత్వం రూ.518 కోట్లను పరిహారంగా అందించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ...

ప్రాజెక్టుల నిర్మాణం కోసం రైతులు, నిర్వాసితులు చేసిన త్యాగాలను ప్రభుత్వం గుర్తిస్తోందని వ్యాఖ్యానించారు. మిగతా పరిహారం సొమ్మునూ త్వరలోనే విడుదల చేస్తామని తెలిపారు. వెలిగొండ నిర్వాసితులను ఆదుకున్నది తమ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. మంచి చేసే ప్రభుత్వాలను గుర్తించాలని అన్నారు. భూములు, ఇళ్లను కోల్పోయిన తమకు ప్రభుత్వం అండగా నిలిచి పరిహారం అందించడం పట్ల నిర్వాసితులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజా ప్రతినిధులు, నేతలు పాల్గొన్నారు.

**రూ.518 కోట్ల మేర పరిహారం అందజేత :** వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా సర్వం కోల్పోతున్న బాధితులకు అన్ని విధాలా అండగా నిలిచేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. సొంతంగా ఇళ్లు నిర్మించుకున్నందుకు గానూ ఓటీఎస్ కింద 2,557 కుటుంబాలకు ప్రభుత్వం రూ.318 కోట్ల మేర పరిహారం ఇప్పటికే చెల్లించింది. మరో 1,600 కుటుంబాలకు ఓటీఎస్ కింద రూ.200 కోట్లు పరిహారానికి సంబంధించి చెక్కును బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వాసితులకు అందించారు. దీంతో నిర్వాసితులకు ఇప్పటి వరకు పరిహారం కింద 4,157 కుటుంబాలకు రూ.518 కోట్లను ప్రభుత్వం చెల్లించినట్లైంది. నిర్వాసితుల కోసం 7 పునరావాస కాలనీల్లో ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పిస్తోంది. వేములకోట మినహా మిగిలిన 6 కాలనీల్లో మౌలిక సదుపాయాల పనులు ఇప్పటికే పూర్తి అయ్యాయి. దీంతో ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలు ఆర్ అండ్ ఆర్ కాలనీల్లో నిర్మించిన ఇళ్లకు తరలి వెళ్తున్నాయి.

## కోల్‌కతా హోటల్‌లో

# ఘోర అగ్నిప్రమాదం

తెల్లవారుజామున సుమారు 2 గంటల సమయంలో మంటలు చెలరేగినట్లు పోలీసులు తెలిపారు. దట్టమైన పొగ కారణంగా ఊపిరాడక తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయినట్లు వెల్లడించారు. అగ్నిమాపక సిబ్బంది హోటల్ నుంచి మరో 15 మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. మృతులంతా బంగ్లాదేశ్ జాతీయులేనని పోలీసులు గుర్తించారు. వైద్య చికిత్స కోసం వారు కోల్‌కతాకు వచ్చినట్లు సమాచారం. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం కలకత్తా మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించారు.

**హోటల్ యజమానిపై కేసు :** ఈ ఘటనకు సంబంధించి హోటల్‌ను ‘హోటల్ శిఖాలీ’గా గుర్తించారు. హోటల్ యజమానిపై న్యూ మార్కెట్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. దట్టమైన పొగ కారణంగా అగ్నిమాపక సిబ్బంది మెట్ల ద్వారా పై అంతస్తులకు చేరుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు ఓ పోలీసు అధికారి తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. అగ్నిమాపక శాఖ మంత్రి కౌశిక్ చౌదరి సంఘటనా స్థలాన్ని సందర్శించి సహాయక చర్యలను సమీక్షించారు. ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చినప్పటికీ.. ప్రమాదంపై దర్యాప్తు కొనసాగుతోంది. ఇదిలా ఉండగా.. తారాపీఠ్‌లో మరో ఘోర హోటల్ అగ్నిప్రమాదంలో తొమ్మిది మంది మృతి చెందిన రెండు రోజులకే కోల్‌కతాలో ఈ ఘటన చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. తారాపీఠ్ ఘటన అనంతరం భద్రతా నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి కనీసం 15 హోటళ్లను సీజ్ చేసి కార్యకలాపాలను నిలిపివేయాలని అధికారులు ఆదేశించారు.

# ప్రాంప్ట్ నుంచి ప్రొడక్షన్ వరకు

## వైజేఆర్ డిఎమ్ఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో మూడ్రోజుల ఎఐ & ఆటోమేషన్ వర్క్‌షాప్ విజయవంతం




మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి ఆధునిక సాంకేతిక ప్రపంచంలో విద్యార్థులకు సరికొత్త నైపుణ్యాలను అందించే దిశగా మచిలీపట్నంలోని వైజేఆర్ డిఎమ్ఎస్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో నిర్వహించిన మూడు రోజుల ప్రత్యేక వర్క్‌షాప్ విజయవంతంగా ముగిసింది. 'కోడ్‌క్రాఫ్ట్ లెర్నింగ్ హబ్', 'దాసేతు ఏఐ' సంయుక్త సహకారంతో "ఫ్రమ్ ప్రాంప్ట్ టు ప్రొడక్షన్" (From Prompt To Production) అనే అంశంపై ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రత్యక్ష శిక్షణ – నయా టెక్నాలజీ:ఈ వర్క్‌షాప్‌లో విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), జనరేటివ్ ఏఐ, ప్రాంప్ట్ ఇంజనీరింగ్, ఇంటెలిజెంట్ ఆటోమేషన్‌పై లోతైన అవగాహన కల్పించారు. ముఖ్యంగా 'ఎన్8ఎన్' (n8n) అనే ఆటోమేషన్ టూల్ ద్వారా:ఏఐ టూల్స్, అప్లికేషన్లు, సర్వీసులను అనుసంధానించడంరోజువారీ పునరావృత పనులను ఆటోమేట్ చేయడంఇంటెలిజెంట్ వర్క్‌ఫ్లోలు రూపొందించడంఏఐ ఆధారిత ఆటోమేషన్ సొల్యూషన్స్ అభివృద్ధి చేయడం వంటి కీలక అంశాలపై విద్యార్థులతో ప్రత్యక్షంగా (హ్యాండ్స్-ఆన్ సెషన్స్) ప్రాక్టీస్ చేయించారు.రంగానుభవజ్ఞుల మార్గదర్శనం:పరిశ్రమలో సుదీర్ఘ అనుభవం కలిగిన నిపుణులు సతీష్ చలాది (16+ ఏళ్ల అనుభవం), దమయంతి మతూరి (10+ ఏళ్ల అనుభవం), సురేష్ కుమార్ చెరుకూరి (18+ ఏళ్ల అనుభవం), మనోజ్ దాసరి (20 ఏళ్ల అనుభవం) రిసోర్స్ పర్సన్స్‌గా వ్యవహరించారు. ఆధునిక పరిశ్రమ అవసరాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు సులభరీతిలో వివరించారు.యాజమాన్యం అభినందనలు:కళాశాల చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ వీరమాచనేని కిరణ్, ప్రిన్సిపాల్ డా.టి. రవికుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా.బి. నాగ జ్యోతి, సీఎస్‌ఈ హెచ్‌ఓడీ డా. సదత్ అలీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగం హెచ్‌ఓడీ ప్రొఫెసర్ ఎన్. సుష్మ వర్క్‌షాప్ నిర్వాహకులను, రిసోర్స్ పర్సన్స్‌ను, కోడ్‌క్రాఫ్ట్ లెర్నింగ్ హబ్ మరియు దాసేతు ఏఐ ప్రతినిధులను అభినందించారు. ఏఐ, ఆటోమేషన్, ఎన్8ఎన్ వంటి సాంకేతికతల్లో విద్యార్థులు ప్రాయోగిక నైపుణ్యాలు పెంపొందించుకుని భవిష్యత్తును బంగారు మయం చేసుకోవాలని ఆకాంక్షించారు.

"ఆలోచనకు ప్రాంప్ట్... ప్రాంప్ట్‌కు పరిష్కారం... పరిష్కారానికి ప్రొడక్షన్!" అనే నినాదంతో సాగిన ఈ శిక్షణ, విద్యార్థుల ఆలోచనలను ఆచరణాత్మక పరిష్కారాలుగా మార్చేందుకు ఎంతగానో ఉపయోగపడింది.



## జగ్గయ్యపేటలో గుర్తుతెలియని వాహనం ఢీ కొని వంగవీటి మోహనరంగా విగ్రహ స్తూపం పాక్షిక ధ్వంసం

### వంగవీటి రంగా అభిమానుల ఆగ్రహం, సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ లీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన కృష్ణదేవరాయ సేవా సమితి నేతలు

జగ్గయ్యపేట, ప్రజాభూమి

పట్టణంలోని కోదాడ రోడ్డు లో ఉన్న వంగవీటి మోహన రంగా విగ్రహ స్థూపాన్ని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతొ విగ్రహం వద్ద ఉన్న శిలాఫలకం పూర్తిగా ధ్వంసం కాగా, విగ్రహం కూడా పాక్షికంగా దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై జగ్గయ్యపేట శ్రీకృష్ణదేవరాయల సేవా సమితి సభ్యులు గోగుశెట్టి వెంకట మహేష్,వట్టెం మనోహర్, ముత్యాల శ్రీనివాసరావు, తదితర సేవా సమితి సభ్యులు, మోహ న్ రంగా అభిమానులు,ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనకు కారణమైన వాహనాన్ని పోలీసులు వెంటనే గుర్తిం చి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. సీసీ కెమెరాల ఆధారంగా వాహనాన్ని గుర్తించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.గుర్తుతెలియని వాహనం ఢీకొట్టిందా? లేక మరేదైనా కారణమా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టాలని సేవా సమితి ప్రతినిధులు కోరుతున్నారు. ఈ మేరకు సేవా సమితి ప్రతినిధులు పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. స్తూపాన్ని పరిశీలించిన వంగవీటి మోహన్ రంగ అభిమానులు..వంగవీటి మోహన రంగా విగ్రహ స్తూపం ధ్వంసం అయిన ప్రాంతాన్ని వంగవీటి మోహనరంగా అభిమానులు జక్కంపూడి మల్లికార్జున్, వల్లపు నేని గోవింద్, కలవారి నాగేశ్వరరావు, సుంకర వెంకటేశ్వరరావు, దామెర్ల ప్రసాద్, దామెర్ల పూర్ణ, కొలగాని శ్రీను, పసుపులేటి రామారావు, లు ఆ ప్రాంతాన్ని పరిశీలించి పలు అనుమానాలను వ్యక్తం చేస్తూ దీనిపై సమగ్రంగా విచారణ చేయాలని డిమాండ్ చేశారు.




## మచిలీపట్నంలో ఘనంగా 187వ ఫోటోగ్రఫీ డే..

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

మచిలీపట్నం డివిజన్ ఫోటోగ్రాఫర్లు మరియు వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం జిల్లా పరిషత్ సెంటర్ వద్ద గల కెమెరా సృష్టికర్త లూయిస్ డాగ్ రే విగ్రహం వద్ద 187వ ఫోటోగ్రఫీ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఫోటోగ్రాఫర్ల సంక్షేమ సంఘం లీగల్ అడ్వైజర్ న్యాయవాది లంకి శెట్టి బాలాజీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత కెమెరా సృష్టికర్త డాగురె విగ్రహానికి, కెమెరాకు పూలమాలలు వేసి ఇద్దరు సీనియర్ ఫోటోగ్రాఫర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ 187 సంవత్సరాల క్రితం హైదరాబాదులో దీన్ దయాల్ రాజ్ మదిలో మెదిలిన ఐడియా కెమెరా రూపాకల్పన జరిగిందని కెమెరా సృష్టికర్త లూయిస్ డాగ్ రే కెమెరా తయారు చేసి ప్రపంచానికి అందజేశారని అన్నరు.దక్షిణ భారతదేశంలోనే మొట్టమొదటి లూయిస్ డాగ్ రే విగ్రహాన్ని మచిలీపట్నంలోని ఏర్పాటు చేయటం అభినందనీయమని బాలాజీ అన్నారు. జిల్లా ముఖ్య కేంద్రం మచిలీపట్నంలో ఫోటోగ్రాఫర్లు వీడియో గ్రాఫర్ల కోసం సంక్షేమ భవన నిర్మాణానికి ఐదు సెంట్లు స్థలం కేటాయించాలని బాలాజీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నేటి యువ ఫోటోగ్రాఫర్లకు స్కిల్ సెంటర్ ద్వారా ఆధునిక టెక్నాలజీ నేర్పించాలని, అర్హులైన వృద్ధ ఫోటోగ్రాఫర్లకు వీడియో గ్రాఫర్లకు ఇళ్లస్థలాలు, పెన్షన్లు మంజూరు చేయాలని బాలాజీ అన్నారు. మచిలీపట్నం డివిజన్ ఫోటోగ్రాఫర్లు మరియు వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు గురిజాల సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు అందరూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గత 50 సంవత్సరాలు పైగా ఫోటోగ్రఫీలో అనుభవం ఉన్న ఇద్దరు సీనియర్ ఫోటోగ్రాఫర్లు ను సన్మానించి నూతన దుస్తులు అందజేశారు.



## బీసీలకు 34% రిజర్వేషన్ పునరుద్ధరణ

### మచిలీపట్నంలో కూటమి ప్రభుత్వం నిర్ణయంపై సంబరాలు

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

మచిలీపట్నం బస్టాండ్ సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్ కల్పించిన కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని హర్షిస్తూ సంబరాలు నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహంతో పాటు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా-ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు నాయకులు పాలాభిషేకం చేశారు.సామాజిక న్యాయానికి ప్రాతిపదిక – నాయకుల ప్రసంగాలు:వీరంకి వెంకట గురుమూర్తి (ఏపీ గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ & జిల్లా తెదేపా అధ్యక్షుడు):బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లకు ఎన్టీఆర్ పునాది వేస్తే, వాటిని 34 శాతానికి పెంచిన ఘనత చంద్రబాబు నాయుడిదే. గత ప్రభుత్వం తగ్గించిన రిజర్వేషన్లను పునరుద్ధరిస్తూ కేబినెట్ తీర్మానం చేసి అసెంబ్లీలో ఆమోదించడం కూటమి ప్రభుత్వ సామాజిక న్యాయానికి నిదర్శనం. ఆదరణ-2 ద్వారా కులవృత్తులకు అండగా నిలిచామని, త్వరలోనే ఆదరణ-3 అమలు చేసి ఆధునిక పరికరాలు అందిస్తామన్నారు. గవర్నర్ కోటాలో వర్ల రామయ్య, వడ్డెర సామాజిక వర్గానికి చెందిన రమాదేవికి ఎమ్మెల్సీ అవకాశమిచ్చి తెదేపా ఆచరణాత్మక సామాజిక న్యాయం నిరూపించిందన్నారు.కొణకళ్ల నారాయణరావు (ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్ & మాజీ ఎంపీ):బీసీల రాజకీయ సాధికారతకు ఈ నిర్ణయం గొప్ప ముందడుగు. విదేశీ విద్య, ఆదరణ వంటి పథకాలతో బీసీల అభ్యున్నతికి చంద్రబాబు ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని పేర్కొంటూ కూటమి పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.గొర్రెపాటి గోపీచంద్ & గోపు సత్యనారాయణ (తెదేపా నాయకులు):34 శాతం రిజర్వేషన్ల పునరుద్ధరణ బీసీల ఆత్మగౌరవాన్ని పెంపొందిస్తుందని, స్థానిక సంస్థల్లో సరైన రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తుందని హర్షం వ్యక్తం చేశారు.పాల్గొన్న ప్రముఖులు:ఈ కార్యక్రమంలో జనసేన మచిలీపట్నం పార్లమెంట్ ఇన్‌చార్జి బండ్రెడ్డి రామకృష్ణ, తెదేపా రాష్ట్ర కార్యదర్శి బచ్చుల బోస్, జిల్లా కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాచవరపు ఆదినారాయణ, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, బీసీ నాయకుడు గోకుల్ శివ, మాజీ కౌన్సిలర్ దేవరపల్లి అనిత, సమత కీర్తి, పిప్పళ్ల కాంతారావు, యార్లగడ్డ సీతారామయ్య, మత్స్య కార్పొరేషన్ డైరెక్టర్ లంకే నారాయణ ప్రసాద్, కరెడ్ల సుశీల, లంకిశెట్టి నీరజ, వేమూరి సుజాత, క్లస్టర్ ఇన్‌చార్జి తలారి సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## సారంగిపాలెంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

### కానూరు పంచాయతీలో రూ. 79,400ల వైద్య సాయం అందించిన టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ

మచిలీపట్నం రూరల్ ప్రజాభూమి ప్రతినిధి

కానూరు పంచాయతీ పరిధిలోని సారంగిపాలెం గ్రామంలో బుధవారం కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం తీవ్ర ఇబ్బందులు పడుతున్న పెదసింగు సుబ్రహ్మణ్యం కుటుంబానికి ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 79,400/-ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గోపు సత్యనారాయణ చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.కూటమి ప్రభుత్వం పేదలకు అండ:ఈ సందర్భంగా గోపు సత్యనారాయణ మాట్లాడుతూ... తీవ్రమైన వ్యాధితో బాధపడుతున్న పేద కుటుంబానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సాయం అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆపద సమయంలో ఉన్న ప్రతి పేద కుటుంబానికి కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.ఉచిత నగదు రహిత వైద్యం:డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకం పేద ప్రజలకు వరం లాంటిదని ఆయన పేర్కొన్నారు. పెద్ద పెద్ద జబ్బులకు సైతం నిరుపేదలు ఆర్థికంగా నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆసుపత్రుల ద్వారా పూర్తి నగదు రహిత (క్యాష్‌లెస్) వైద్య సేవలను ప్రభుత్వం అందిస్తోందని వివరించారు.పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు:ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పీత రాము, గోపు వెంకటరమణ, పెదసింగు వెంకటరమణ, మోకా నాగరాజు, పెదసింగు బుజ్జిబాబు, శేరూ లక్ష్మీ, పెదసింగు వాకలయ్య, పెదసింగు నాగార్జునలతో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.





## అన్నదానమే విశిష్ట దానం

### మూడు సంవత్సరాలుగా ప్రతి నెలా సేవా కార్యక్రమాలు.. 300 మంది విద్యార్థులకు పౌష్టిక భోజనం

మచిలీపట్నం
ప్రజాభూమి ప్రతినిధి

అన్నదానమే విశిష్ట దానం అనే నినాదంతో గత మూడు సంవ త్స రాలుగా ప్రతి నెలా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నడికోట నగేష్, ఆయన కుమారుడు కృష్ణ ప్రసాద్ సేవాభావాన్ని చాటుకుంటున్నారు.తమ సేవా కార్యక్రమాల్లో భాగంగా బుధవారం మచి లీపట్నం మండలం శారదానగర్‌లోని విజయశ్రీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 300 మంది విద్యా ర్థులకు మాంసా హారంతో కూడిన పౌష్టిక భోజనాన్ని పంపిణీ చేశారు. గాడెల్లి డేవిడ్ పాఠశాలలో ఈ కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా నడికోట నగేష్ మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యను అభ్యసించాలంటే పుస్తకాలతో పాటు పౌష్టికాహారం కూడా ఎంతో అవసరమని అన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువుపై ఏకాగ్రత సాధించగలరని పేర్కొన్నారు. అందుకే ప్రతి నెలా ఒక పాఠశాలను ఎంపిక చేసుకుని విద్యార్థులకు భోజనం అందిస్తున్నామని తెలిపారు."నేటి బాలలే రేపటి భారత పౌరులు. బాలతరం పౌష్టికంగా ఉంటేనే భవిష్యత్ భారతం బలంగా ఉంటుంది" అని నగేష్ అన్నారు.గత మూడు సంవత్సరాలుగా నిరంతరాయంగా ప్రతి నెలా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల ఆకలి తీర్చడంతో పాటు సమాజానికి సేవాభావాన్ని చాటుతున్న నడికోట నగేష్, కృష్ణ ప్రసాద్‌లను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయులు, పలువురు ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దళిత, గిరిజన సమస్యల పరిష్కారానికి... "ఆగస్టు 24న ఛలో కలెక్టరేట్"

### కులవివక్షత లేని సమాజం కోసం కలసిపోరాడదాం ప్రజా సంఘాల నాయకుల పిలుపు

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

కృష్ణా జిల్లా వ్యాప్తంగా దళిత, గిరిజన పేటలలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారానికై మరియు కులవివక్ష లేని సమసమాజ స్థాపన కోసం ఆగస్టు 24 సోమవారం నాడు మచిలీపట్నంలోని కలెక్టరేట్ వద్ద నిర్వహించే నిరసన/ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వివిధ ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.బుధవారం ఉదయం మచిలీపట్నంలోని 'మహాత్మా జ్యోతిబా పూలే విజ్ఞాన కేంద్రం'లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు.'సామాజిక శంఖారావం' అధ్యయనంలో వెలుగుచూసిన ప్రధాన సమస్యలు:గత రెండు నెలలుగా కృష్ణా జిల్లాలోని 25 మండలాల్లో, 90 గ్రామాలలోని దళిత, గిరిజన పేటలలో 'సామాజిక శంఖారావం' పేరుతో క్షేత్రస్థాయి అధ్యయనం నిర్వహించారు. ఈ అధ్య యనంలో ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యలు వెలుగులోకి వచ్చినట్లు నాయ కులు తెలిపారు.

స్మశానాలు & స్థలాలు: 1235 జీవో ప్రకారం స్మశానాలు ఏర్పాటు చేయకపోవడం, దళిత-గిరిజనులకు స్మశాన వాటికల కొరత.

భూమి & జీవోల అమలు: కోనేరు రంగారావు కమిటీ సిఫార్సులు అమలు కాకపోవడం, భూమిలేని పేదలకు భూసమస్యలు, పట్టాల పంపిణీ నిలిచిపోవడం.సబ్ ప్లాన్ నిధుల దారి

మళ్లింపు: ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఇతర అవసరాలకు పక్కదారి పట్టించడం.

కరెంట్ బిల్లుల షాక్: జగ్జీవన్ రామ్ ఉచిత విద్యుత్ పథకం అమలవుతున్నప్పటికీ, కొత్తగా అమర్చిన 'అదానీ స్మార్ట్ మీటర్ల' వల్ల లోడ్ పెరిగిందనే సాకుతో నెలకు ₹2,000 నుండి ₹3,000 వరకు భారీ బిల్లులు రావడం.

పక్షపాతం & మౌలిక వసతులు: దళిత, గిరిజన కాలనీలలో కొనసాగుతున్న కుల వివక్షత, జగనన్న కాలనీల్లో కనీస మౌలిక వసతులు లేకపోవడం.

సంక్షేమ పథకాల కొరత: తాగునీరు, అంతర్గత రోడ్లు, వ్యక్తిగత మరుగుదొడ్లు, గృహ నిర్మాణాలు, పెన్షన్లు, రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు మరియు 'తల్లికి వందనం' పథకాల అమలులో లోపాలు.

మచిలీపట్నం అర్బన్ గిరిజనుల / యానాదుల ఇబ్బందులు:మచిలీపట్నం పట్టణ పరిధిలోని వివిధ వార్డుల్లో ఉన్న గిరిజనులకు కనీస సదుపాయాలు లేకపోవడం, డ్రైనేజీ/పారిశుద్ధ్య లోపాలు. వేటకు వెళ్లే యానాదులకు మత్స్యశాఖ ద్వారా విచారణ జరిపి, వలలు సప్లై చేసి ఐడెంటిటీ కార్డులు జారీ చేయకపోవడం.

కలెక్టరేట్ ముట్టడికి రండి!ఈ అధ్యయనంలో తేలిన ప్రజా సమస్యలన్నింటినీ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, వాటికి తక్షణ పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 24 సోమవారం ఉదయం మచిలీపట్నం కలెక్టరేట్ వద్ద "ఛలో కలెక్టరేట్" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నాయకులు స్పష్టం చేశారు. బాధితులు, ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ విలేకరుల సమావేశంలో సిహెచ్. రాజేష్ (జిల్లా కార్యదర్శి, KVPS)ఎస్. నారాయణరావు (జిల్లా కార్యదర్శి, వ్యవసాయ కార్మిక సంఘం)పి. పవన్ కుమార్ (జిల్లా అధ్యక్షులు)కళ్ళం వెంకటేశ్వరరావు (జిల్లా అధ్యక్షులు, CITU)మిరియాల ఆనంద్ బెనర్జీ, రేమళ్ళ శరత్ బాబు, కల్లు వసంతరావు (KVPS నాయకులు)బూరా సుబ్రహ్మణ్యం, సిహెచ్. జయరావు, చంద్రపాల్ (CITU నాయకులు)కొడాలి శర్మ (పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు)నారాయణరావు (NPRD జిల్లా నాయకులు) తదితరులు పాల్గొన్నారు.



ప్రజాభూమి
ఏలూరు, పశ్చిమగోదావరి 4
గురువారం 20 ఆగస్టు 2026

# ఆగి ఉన్న ఆర్టీసీ బస్సులు ఢీకొన్న భారీ కంటైనర్

## బస్సులో ప్రయాణికులు లేకపోవడంతో తప్పిన పెను ప్రమాదం.




**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**
ఏలూరు జిల్లా పరిధిలో 16వ నెంబర్ జాతీయ రహదారిపై ఏలూరు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంతంలో ఏపీఎస్ఆర్టీసీ అమలాపురం డిపో బస్సును ఒక భారీ కంటైన ఢీకొన్న సంఘటనలో బస్సు వెనుక భాగం పూర్తిగా ధ్వంసం అయింది. రాత్రి 11 గంటల ప్రాంతంలో అమలాపురం నుంచి విజయవాడ వెళుతున్న అమలాపురం డిపోకు చెందిన ఏపీ 40 జెడ్ 0664 నెంబర్ గల ఉదయం 5:00 గంటలకి బస్సు ఏలూరు బైపాస్ రోడ్ లో వచ్చేసరికి సాంకేతిక లోపం ఏర్పడింది. అది గమనించడం డ్రైవరు బస్సుని సురక్షిత ప్రాంతంలో నిలుపుదల చేశాడు. అనంతరం బస్సు డ్రైవరు ప్రయాణికులను మరొక బస్సును ఆపి వాళ్లు చారవలసిన గమ్యస్థానాలకు సురక్షితంగా తరలించారు. సదరు విషయాన్ని ఆర్టిసి యాజమాన్యానికి ఫోన్ ద్వారా సమాచారాన్ని అందించినట్లు ప్రమాదానికి గురైన బస్సు డ్రైవర్ ప్రకాష్ తెలియజేశాడు. అదే క్రమంలో తాడేపల్లిగూడెం నుంచి విజయవాడ వైపు వెళుతున్న డబ్ల్యు బి 89 4443 నెంబర్ గల భారీ కంటైనర్ వాహనం ఆగి ఉన్న బస్సుని బలంగా ఢీకొంది. దీంతో బస్సు ముందుకి కదిలి రోడ్డు పక్కన ఉన్న ఇనుప రైలింగ్ దాటి కిందకు గాల్లో వేలాడుతూ ఉండిపోయింది. లారీ డ్రైవర్ జరిగిన ప్రమాదాన్ని గమనించి పరారయ్యాడు. ప్రమాదాన్ని గమనించిన ఆర్టీసీ సిబ్బంది సమాచారాన్ని స్థానిక రోడ్ సేఫ్టీ పోలీస్ అధికారులకు సమాచారం అందించారు. డ్రైవర్ నుంచి సమాచారం అందుకున్న అధికారులు పారిపోతున్న లారీని కలపర్రు టోల్గేట్ ప్రాంతంలో గుర్తించి నిలుపుదల చేశారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో స్థానికులు లారీ డ్రైవర్ నిద్రమత్తు వల్లే ఈ ప్రమాదం జరిగిందని అంటున్నారు. ప్రయాణికులతో బస్సు ఉన్నట్లయితే భారీ ప్రయాణిష్టం జరిగేదని స్థానికులు తెలిపారు. రోడ్డుమీద ప్రమాదం జరిగిన బస్సును అధికారులు క్రేన్ సహాయంతో బయటకు తీసి మరమ్మత్తుల కోసం తరలించారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి ప్రారంభించారు.

## బీసీలకు 34% రిజర్వేషన్లు చారిత్రాత్మకం: రెడ్డి అప్పలనాయుడు

**ఏలూరు**



స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయం చారి త్రాత్మకమని బీసీ నేత, ఆర్టీసీ జోన్-2 చైర్మన్, జనసేన ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు అన్నారు.బీసీల రాజకీయ సాధికారతకు ఈ నిర్ణయం ఎంతో దోహదప డుతుందని పేర్కొన్నారు.బీసీల సంక్షేమానికి కట్టుబడి నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో 34 శాతం, పట్టణ ప్రాంతాల్లో 33.01 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం బీసీలకు మేలు చేస్తుందన్నారు.మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, ఎంపీపీ, జడ్పీ చైర్మన్లను ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ప్రజలు ఎన్నుకునే విధానంపై కూడా ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాలతో స్థానిక సంస్థలు మరింత బలోపేతం అవుతాయని అన్నారు. సమావేశంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధర్మాజీగూడెంలో మన ఊరి ఆడపడుచు 173వ పెళ్లికానుక



**ప్రజాభూమి ప్రతినిధి-చింతలపూడి**
ఏలూరు జిల్లా , లింగపాలెం మండలం ధర్మాజీగూడెం లో ఉప్పలపాటి వర ప్రసాద్ శ్రీమతి భవాని దంపతులు యస్సి , ఎస్టీ , బిసి మరియు మైనారిటీ లకు ఇచ్చే మన ఊరి ఆడపడుచు 173 వ పెళ్లికానుక బుధవారం నాడు పడమట యస్సి కాలనీలో దాసరి వెంకటేశ్వరరావు సుజాత దంపతుల ద్వితీయ కుమార్తె వధువు తేజశ్రీకి వైయస్సార్ సిపి నాయకులు నూతులపాటి శ్రీనివాస్ భూపతి పుల్లయ్య చేతుల మీదుగా ఐదు వేల రూపాయలు అందజేశారు వధువు తల్లిదండ్రులు ఎంతగానో సంతోషం వ్యక్తం చేసి ఉప్పలపాటి వర ప్రసాద్ కుటుంబం బాగుండలని దీవించారు , ఇప్పటికే గ్రామములో నిరుపేద పిల్లలను సొంత డబ్బులతో కార్పొరేట్ స్కూల్ లో చదివించటం , తల్లిని గాని తండ్రిని గాని కోల్పోయిన చిన్నారులకు ఆర్థిక సహాయం చేస్తున్న ఉప్పలపాటి వర ప్రసాద్ గారి ని బట్టి గ్రామములోని పెద్దలందరూ హర్షం వ్యక్తం చేశారు ఇటువంటి నాయకులు మన గ్రామములో ఉండటం మన అదృష్టం అని కొనియాడారు.

## మాదకద్రవ్యాల వినియోగ నివారణపై అవగాహన కార్యక్రమం



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**
స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఈగల్ క్లబ్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగ నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కళాశాల ప్రిన్సి పల్ డాక్టర్ వి. శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం సమాజానికి తీవ్ర సమస్యగా మారిందని, విద్యార్థుల్లో అవగాహన కల్పిం చేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈగల్ క్లబ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మాదకద్రవ్యాలకు బానిసలైతే ఆరోగ్య పరంగా, ఆర్థికంగా తీవ్ర నష్టాలు ఎదురవుతాయని, అవగాహనతోనే ఈ సమ స్యను నివారించవచ్చని పేర్కొన్నారు.మాదకద్రవ్యాల వినియోగం గమనించినట్లయితే 1972 టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు "మాదకద్రవ్య రహిత భారత్" నినాదంతో ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కే. రమేశ్‌తో పాటు పలువురు అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చింతలపూడి గ్రంథాలయాన్ని పరిశీలించిన జుత్తుక నాగరాజు

**ప్రజాభూమి ప్రతినిధి-చింతలపూడి**
ఏలూరు జిల్లా చింతలపూడి గ్రంథాలయాన్ని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, ఉండి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి శ్రీ జుత్తుక నాగరాజు సందర్శించారు.ఈ సందర్భంగా గ్రంథాలయంలో ఉన్న పుస్తకాల సంఖ్య, వివిధ సబ్జెక్టులకు సంబంధించిన పుస్తకాల వివరాలను పరిశీలించారు. అలాగే ఆధార పట్టికలు, స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించి గ్రంథాలయ నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు.విద్యార్థులకు అవసరమైన చదువుకునే మెటీరియల్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని నాగరాజు తెలిపారు. విద్యార్థులకు ఏవైనా ప్రత్యేక పుస్తకాలు లేదా స్టడీ మెటీరియల్ అవసరమైతే తమ దృష్టికి తీసుకురావాలని, అవస రమైన మెటీరియల్‌ను తప్పకుండా అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. అదేవిధంగా చింతలపూడి గ్రంథాలయంలో త్వరలోనే డిజిటల్ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. డిజిటల్ వనరుల ద్వారా విద్యార్థులకు మరింత మెరుగైన విద్యా సమాచారాన్ని అందించడమే లక్ష్యమన్నారు.గ్రంథాలయాన్ని విద్యార్థులు, పాఠకులకు మరింత ఉపయోగకరంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని జుత్తుక నాగరాజు పేర్కొన్నారు.

## ఉత్తమ తహసీల్దార్ పవన్ కుమార్‌కు సత్కారం



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**
యలమంచిలి మండలం తహసీల్దార్ గ్రంధి వెంకట పవన్ కుమార్ "ఉత్తమ తహసీల్దార్ అవార్డు "ను అందుకున్న సందర్భంగా అయన ని దుస్సాలువ పూలమాలతో వైసీపీ నాయకులు సన్మానం చేసినారు. సత్కారం చేసిన వారిలో యలమంచిలి మండల ఎంపీపీ ఇనుకొండ ధనలక్ష్మి రవి కుమార్ , మండల అధ్యక్షులు ఉచ్చుల స్టాలిన్ వైస్ -ఎం. పి. పి.గొల్లపల్లి. శ్రీనివాసరావు,మాజీ ఎంపీపీ రావూరి వెంకటరమణ బుజ్జి , పాలంకి శ్రీను ,మానుకొండ సోమరాజు, మల్లుల బుజ్జి ,ఇలాపకుర్తి పండు , గురాలవెంకటరావు ,శివటం నాగేశ్వర రావు , మోకా నరసింహారావు , జవదాల సువర్ణ రాజు , సిర్రా నాగరాజు ,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగిరిపల్లి వైద్యశాలలో 60 రకాల ఉచిత పరీక్షలు

- రోజూ 50 నుంచి 70 మందికి ఓపీ నమోదు
- అత్యవసర సేవలు, ఉచిత మందులు అందుబాటులో ఉన్నాయి



**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**
ఆగిరిపల్లి ప్రాథమిక వైద్యశాలకు ప్రతిరోజూ సుమారు 50 నుంచి 70 మంది వరకు రోగులు చికిత్స కోసం వస్తున్నారని వైద్యులు డాక్టర్ టీన, డాక్టర్ మహిత తెలిపారు. బుధవారం సుమారు 70 మంది రోగులు ఓపీగా నమోదు అయినట్లు పేర్కొన్నారు. వైద్యశాలలో మలేరియా, టైఫాయిడ్, రక్తంలో హిమోగ్లోబిన్ శాతం, ప్లేట్‌లెట్‌ల సంఖ్య, రక్తంలో చక్కెర, మూత్ర పరీక్షలు, సీబీసీ తదితర సుమారు 50 రకాల పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అత్యవసర కేసులకు ఎల్లప్పుడూ వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని, అవసరమైన వారికి ప్రాథమిక చికిత్స అనంతరం ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేస్తామని చెప్పారు. వైద్యశాలలో 10 పడకలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండటంతో పాటు, వ్యాధికి అనుగుణంగా అవసరమైన మందులను ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ప్రసవాల కోసం అవసరమైన పరికరాలు, వైద్య సదుపాయాలు సిద్ధంగా ఉన్నాయని, గర్భిణులు, శిశువులకు అవసరమైన టీకాలు కూడా నిరంతరం అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. అలాగే కోతులు, కుక్కలు, ఎలుకలు తదితర జంతువులు కరిచినప్పుడు ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యశాలకు వచ్చి వైద్యు లను సంప్రదించాలని సూచించారు. వైద్యుల సూచనల మేరకు అవసరమైన ఇంజక్షన్లను నిర్ణీత మోతాదులో, నిర్ణీత వ్యవధిలో తప్పని సరిగా చేయించుకోవాలని తెలిపారు. ముఖ్యం గా వర్షాకాలంలో జలుబు, దగ్గు, జ్వరం తదితర లక్షణాలు కనిపించిన వెంటనే స్వ యంగా మందులు వాడకుండా వైద్యశాలకు వచ్చి వైద్యులను సంప్రదించాలని డాక్టర్లు సూచించారు.

# ఆపదలో ఉన్న సాటి మనిషికి చేయి అందించడమే మానవత్వం

## వాకర్స్ క్లబ్ పాలకొల్లు అధ్యక్షుడు సుధాకర్ రావు




**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**
ఆపదలో ఉన్న సాటి మనిషికి చేయి అందించడమే మానవత్వమని వాకర్స్ క్లబ్ పాలకొల్లు అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు అన్నారు. ఆగస్టు 19 ప్రపంచ మానవత్వ దినోత్సవం సందర్భంగా ఆచంట మండలం ఎం. పి. పాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ ప్లస్ లో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్న తల్లి తండ్రులు లేని బాలిక కంకిపాటి రత్న కుమారి కి సైకిల్ యొక్క అవసరాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వాకర్స్ క్లబ్ పాలకొల్లు దృష్టికి తీసుకురావడంతో స్పందించిన క్లబ్ అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు క్లబ్ తరపున 7 వేల రూపాయల విలువైన సైకిల్‌ను సభ్యులతో కలిసి ఆ బాలికకు అందించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, ఉపాధ్యక్షుడు మానెం బసవరాజు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆకన రామకృష్ణ సభ్యులు నంబూరి గంగాపవన్, విటాకుల వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి

## నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి బొరగం.



**బుట్టాయగూడెం**
ప్రతి తెలుగుదేశం కార్యకర్త పార్టీ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని పోలవరం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి, రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు అన్నారు. పోలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం పోలవరంలో ఘనంగా టిడిపి క్యాడర్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పార్టీని గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేయడంపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు పార్టీ కోసం నిరంతరం శ్రమించే ప్రతి కార్యకర్తకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో మండలం పార్టీ అధ్యక్షుడు మంగిన వెంకటరమణ, దోకుల నాగేశ్వరావు,ఆకుల రాజా,పాదం ప్రసాద్, చిన్నారి,కోడి శ్రీను, యడ్ల వినోద్, పిల్లి నాగరాజు,మాగంటి రాము,పోతుల శ్రీను, నల్ల రాంబాబు, గార్లు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి పాలు అయిన ప్రజాధనం!

**అధికారులు నిర్లక్ష్యంతో ఉపయోగపడాల్సిన బ్లీచింగ్, సున్నం నేలపాలు చేసి. కనిపించకుండా కప్పెట్టిన అధికారులు.**



**ప్రజాభూమి ప్రతినిధి-వేలేరుపాడు.**
గ్రామాలలో ప్రజలకు వర్షాకాలంలో ఏ విధమైన అంటువ్యాధులు ప్రబలకుండా పిచికారి చేయాల్సిన సుమారు 150 బస్తాల బ్లీచింగ్ సున్నం లను బయట పారేసి కనిపించకుండా పూడ్చిపెట్టిన సంఘటన భూదేవిపేట చాగరపల్లి గ్రామాల మధ్య వెలుగు చూసింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి వర్షాకాలంలో బ్లీచింగ్ సున్నం తగు మోతాదులో కలిపి డ్రైనేజీల్లో సందు వీధుల్లో తరచూ పిచ్చికారి చేపించాల్సిన బాధ్యత పంచాయితీ అధికారులపై ఉంటుంది. ఇందుకుగాను సంబంధిత శాఖ అధికారులు వీటి కొనుగోలుకి లక్షల్లో ప్రజాధనాన్ని జమ చేస్తూ ఉంటారు. ఆ విధంగా తీసుకున్న వీటిని సద్వినియోగం చేయటంలో నిర్లక్ష్యం వహించి కేవలం మండలానికి ఉన్నత అధికారులు ప్రజాప్రతినిధులు వస్తున్నారన్న సమయాల్లోనే నామమాత్రంగా పిచికారి చేసి మిగిలిన రోజుల్లో ఆ విషయాన్ని మర్చిపోవడం అధికారుల వంతయింది. ఈ విధంగా అధికారులు నిర్లక్ష్యంతో మర్చిపోయిన సుమారు 150 బస్తాల బ్లీచింగ్ సున్నం ఎక్స్పైర్ అవ్వటంతో ఎవరికీ కనిపించకుండా రహదారి పక్కన కుమ్మరించి మరలా రెండు రోజుల తర్వాత ఆ విషయం వెలుగు చూడకుండా జెసిబి సహాయంతో పూడ్చిపెట్టిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ విధంగా ప్రజలకు ఉపయోగపడాల్సిన సామాగ్రి నేలపాలు చేసిన సంబంధిత శాఖ అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకొని ప్రజాధనాన్ని వారి వేతనాల నుంచి రికవరీ చేయాల్సి ఉందని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు. ఈ విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటే మరోసారి ప్రజా సేవ చేయటంలో అధికారులు ఎవరూ నిర్లక్ష్యం చేసే అవకాశం ఉండదన్నది స్పష్టం అవుతుంది.ఈ విషయం పై ఎంపీడీవో శ్రీహరిని వివరణ కోరగా ఈ దుర్వినియోగం ఏ పంచాయితీ పరిధిలో జరిగిందో విచారణ జరిపి ఆ పంచాయతీ కార్యదర్శిపై శాఖపరమైన చర్యలు తీసుకోగలమన్నారు.

# పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి




**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**
ఆగిరిపల్లి గ్రామంలో బుధవారం ఎంపీడీఓ అబ్దుల్ సలాం నేతృత్వంలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్త, వ్యర్థాల డంపింగ్ కేంద్రాలను పారిశుద్ధ్య కార్మికులతో తొలగించి పరిసరాలను శుభ్రం చేయించారు. గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు నిరంతరం చర్యలు చేపడుతున్నట్లు ఎంపీడీఓ అబ్దుల్ సలాం తెలిపారు. మండల పరిధిలోని ఏ గ్రామంలోనైనా పారిశుద్ధ్య పరంగా సమస్యలు తలెత్తినట్లయితే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే స్పందించి, సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## యువతకు ఉద్యోగాలు కల్పించాలి

**-ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ తొర్లపాటి రాజు**




**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**
అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అసమర్థ విధానాల వల్ల యువత నిరుద్యోగం, ఉపాధి కొరత, వలసల సమస్యలతో ఇబ్బందులు పడుతోందని జిల్లా కన్వీనర్ తొర్లపాటి రాజు ఆందోళన వ్యక్తం చేశారు.ఎన్నికల హామీలైన జాబ్ క్యాలెండర్, 4 లక్షల ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి, కొత్త పరిశ్రమల ఏర్పాటు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ ప్రైవేటీకరణను నిలిపివేసి, పారదర్శక నియామక ప్రక్రియ చేపట్టాలని నాయకులు కోరారు.కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య, ఉప్పులూరి హేమశంకర్, కురెళ్ల వరప్రసాద్ పాల్గొన్నారు.

## గ్రామాల జనాభా వివరాలు నోటీసు బోర్డులో ప్రచురణ



**ప్రజా భూమి ప్రతినిధి - ఆగిరిపల్లి**
ఆగిరిపల్లి మండలంలోని మండల ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలకు సంబంధించిన గ్రామాల జనాభా వివరాలను 2011 జనాభా లెక్కల ఆధారంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయ నోటీసు బోర్డులో ప్రచురించినట్లు ఎంపీడీవో అబ్దుల్ సలాం తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాలకు 2011 జనాభా లెక్కల ప్రకారం ఎంత జనాభా ఉందనే వివరాలను గ్రామాల వారీగా పొందుపరిచినట్లు పేర్కొన్నారు. మండల ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి ఈ వివరాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు మండల పరిషత్ కార్యాలయానికి వచ్చి నోటీసు బోర్డులోని జనాభా వివరాలను పరిశీలించుకోవాలని ఎంపీడీవో సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ కె యస్ పి యన్ వర్మకు అభినందన సత్కారం




**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**
పాలకొల్లు రూరల్ లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు డాక్టర్ కె యస్ పి యన్ వర్మ యూత్ హాస్టల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గా ఎన్నికైన సందర్భంగా క్షత్రియ కళ్యాణ మండపం లో జరిగిన అభినందన సత్కార కార్యక్రమంలో మన క్లబ్ ప్రెసిడెంట్ కుక్కల అజయ్ కుమార్ ఆధ్వర్యం లో ఘనంగా సన్మానించుకొని అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఈదుపల్లి శ్రీధర్, ట్రెజరర్ మల్లిపూడి రామకృష్ణ, కారుమూరి రామలింగేశ్వర రావు, నిట్టల శైలజ, సొలస సుబ్బారావు, గొటేటి వెంకటేశ్వరరావు, యస్ వి రంగారావు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీకి వెన్నుముక బీసీలు



ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు

నూజివీడు రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి క్యాంపు కార్యాలయంనందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి పాలాభిషేకం చేసిన బీసీ నాయకులు కార్యకర్తలు. నిన్న చట్టసభల్లో బీసీలకు 34% రిజర్వేషన్ కేటాయించినందుకు గాను నూజివీడు నియోజకవర్గం లోని బీసీ ప్రముఖ నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా ఆగిరిపల్లి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్, వేణు మరియు కే,నరసింహారావు మాట్లాడుతూ బీసీలు అంటే తెలుగుదేశం తెలుగుదేశం అంటే బీసీలు అన్నారు. తెలుగుదేశం పార్టీకి వెన్నుముక బీసీలు అన్నారు. అన్న ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుండి బీసీలకు రాజకీయ భిక్ష పెట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు.బి,సి, లకు రాజకీయ చైతన్యం తెచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. ఆనాడు ఒక సామాన్య నాయకులైన బిసి ఎనమల రామకృష్ణుడు దేవేంద్ర గౌడ్ ఉన్నత పదవులు ఇచ్చి బీసీలకు అండదండగా నిలిచిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. ఈనాడు అచ్చం నాయుడు,మంత్రిగా రామ్మోహన్ నాయుడు కేంద్రమంత్రి గా అనేకమంది బి,సి, లకు ఉన్నత పదవులు ఇచ్చి బీసీలను గౌరవించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. నూజివీడు నియోజకవర్గం లో డైనమిక్ లీడర్ గా ఉన్న మన మంత్రివర్యులు కొలుసు పార్థసారథి వడ్డే ఓబన్న విగ్రహం, గౌతు లచ్చన్న విగ్రహం బీసీల కమ్యూనిటీ హాలు నిర్మాణం చేపట్టి ఇలా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి బీసీల పక్షపాతిగా చాటుకున్నారన్నారు. మరియు గౌడ సోదరులకు బారు వైన్ షాపులలో 10 శాతం రిజర్వేషన్ కేటాయించడం కూటమి పార్టీ యొక్క ఘనత అన్నారు. నేడు మునిపెన్నడూ లేని విధంగా వడ్డెర జాతికి మైనింగ్లో 10% రిజర్వేషన్ మరియు సామాన్య మహిళలకు ఎమ్మెల్సీ పదవినిచ్చిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. మహిళలకు ఆస్తి హక్కుల కల్పించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. ఈ విధంగా బీసీలను అనేక విధాలుగా ఆదుకుని ఆర్థికంగా సమాజంలో ఎదగడానికి గౌరవించబడడానికి కారణం తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నూజివీడు పట్టణ మరియు నూజివీడు నియోజకవర్గ బీసీ నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బీసీలకు న్యాయం చేసిన ఏకైక పార్టీ టీడీపీ

### -ఎంపీ పుట్టా మహేష్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు



స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలోని ఏపీ కేబినెట్ తీసుకున్న నిర్ణయంపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. టీడీపీ ఆవిర్భావం నుంచి బీసీల అభ్యున్నతికి కృషి చేస్తున్న ఏకైక పార్టీ టీడీపీ అని పేర్కొన్నారు.వైసీపీ హయాంలో తగ్గించిన బీసీ రిజర్వేషన్లను కూటమి ప్రభుత్వం తిరి గి పునరుద్ధరించిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో 34 శాతం, పట్టణ ప్రాంతాల్లో 33.33 శాతం రిజర్వేషన్లతో బీసీలకు రాజ్యాధికారంలో మరిన్ని అవకాశాలు లభిస్తాయని అన్నారు. చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన విషయాన్ని ఎంపీ గుర్తుచేశారు. బీసీల సామాజిక, రాజకీయ అభ్యున్నతికి ఈ నిర్ణయం చారిత్రా త్మకమని పేర్కొన్నారు.



## తీవ్ర అనారోగ్యంతో యువకుడు మృతి

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.

రెండు రోజులుగా వంట్లో బాగోక కుటుంబ సభ్యులు వైద్యం కోసం భద్రాచలంలోని ఓ ప్రవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ వైద్యం పొందిన యువకుడు పరిస్థితి విషమించి బుధవారం మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు.వివరాల్లోకి వెళ్తే మండలంలోని శ్రీరామగిరి గ్రామానికి చెందిన మాచినేని పోషిబాబు (38) పంచాయితీ పారిశుధ్య కార్మికులుగా కూడా ఇటీవలే పనిలో చేరారు. గత రెండు రోజులు కొంత అనారోగ్యం గా ఉండడంతో కుటుంబ సభ్యులు చికిత్స కోసం భద్రాచలం తరలించారు, అక్కడ వైద్యం పొందే సమయంలో పరిస్తితి విషమించి మృతి చెందారు. మృతుడు పోషిబాబు కు భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతి చెందిన పోషిబాబు మృతదేహాన్ని సిపిఎం, వైకాపా, తెలుగుదేశం నాయకులు సందర్శించారు. ఇంత పిన్న వయస్సులో ఇలా జరగడం అత్యంత బాధాకరం అని దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. వైకాపా నాయకులు మాదిరెడ్డి సత్తిబాబు, చిక్కాల బాలు, ఐనాల గోపీ, స్తానిక వైకాపా నాయకులు,, సిపియం నాయకులు ధర్మరాజు, గుండెపూడి లక్ష్మణరావు, నాళ్లరపు ప్రకాశ్ రావుకాంతారావు, టీడీపీ నాయకులు నాల్లారపు సత్యనారాయణ తదితరులు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

## జిల్లాలో జల్ జీవన్ మిషన్ ద్వారా మంజూరైన పనులను నిర్దేశించిన సమయంలోగా పూర్తిచెయ్యాలి


ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.



ఏలూరు, జిల్లా కలెక్టరేటు జిల్లా కలెక్టరు ఛాంబర్లో బుధవారం జిల్లా నీటి పారిశుధ్య మిషన్ భాగంగా జలజీవన్ మిషన్, స్వచ్ఛభారత్ మిషన్, తదితర అంశాలుపై జిల్లా కలెక్టరు కె.వెట్రి సెల్వి అధ్యక్షతన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో మంజూరైన రూ 264.61 కోట్లతో 1223 పనులు, తదితర అంశాలుపై మండలాలు, శాఖలు వారీగా జిల్లా కలెక్టరు సుదీర్ఘంగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో జల్ జీవన్ మిషన్ కింద మంజూరైన పనులను నిర్దేశించిన వ్యవధిలోగా పూర్తిచెయ్యాలని, నాణ్యతా ప్రమాణాలలో లోటు కనిపించినా అలసత్వం వహించినా సంబంధిత అధికారులు శాఖా పరమైన చర్యలు తప్పవని జిల్లా కలెక్టరు హెచ్చరించారు. జల్ జీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో హర్ ఘర్ జల్ పథకంలో ఇంటింటికీ కుళాయి కనెక్షన్లు 603 గ్రామాలకు 306 పూర్తయ్యాయని, మిగతా గ్రామాలు నిర్దేశించిన సమయంలో పూర్తిచెయ్యుటకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కుళాయిలు ద్వారా ప్రతీ కుటుంబానికి అవసరమైన నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని, నీటిసరఫరా పథకం కింద లబ్ధిదారులు ఇంటివరకు పైపులైన్ల ఏర్పాటు పనులను వెంటనే పూర్తిచేయాలన్నారు. ప్రజలకు కుళాయిలు ద్వారా నీటిని అందించేందుకు సరిపడా నీటివనరులు ఉండేలా చూడాలని తెలిపారు.ఈ సమావేశంలో జెడ్పీ సిఈవో పి.జగదాంబ, ఆర్డబ్ల్యూఎస్ యస్ఇ బి.వి.గిరి, జిల్లా పంచాయతీ శాఖ అధికారి జి.వి.కె. మల్లిఖార్జునరావు, డిఆర్డిఏ పిడి టి.వి.విజయలక్ష్మి, గ్రౌండు వాటరు డిడి పైలా కోదండ రామ్, సంబంధిత శాఖలు అధికారులు పాల్గొన్నారు.

## గృహనిర్బంధంపై తోట రామకృష్ణ ఫిర్యాదు హాస్యాస్పదం


ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి



డీఎస్సీలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ వైసీపీ చేపట్టిన నిరసనలకు వెళ్లనివ్వకుండా పోలీసులు గృహనిర్బంధం చేశారని, ఇంటి వద్ద పోలీసులు ఉండటంతో తన పరువు పోయిందంటూ తోట రామకృష్ణ కలెక్టర్కు ఫిర్యాదు చేయడం అత్యంత హాస్యాస్పదమని టీడీపీ తాళ్లపూడి మండల అధ్యక్షుడు సిద్దా దుర్గాప్రసాద్ అన్నారు.ప్రజల దృష్టిని మళ్లించేందుకు వైసీపీ నేతలు ఇలాంటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో టీడీపీ నేతలు, కార్యకర్తలను అనేక సందర్భాల్లో నిరసనలకు వెళ్లనివ్వకుండా తెల్లవారుజామునే పోలీసులు ఇళ్ల వద్ద గృహ నిర్బంధం చేశారని గుర్తుచేశారు. అప్పట్లో తమ మనోభావాలు దెబ్బతినలేదా అని ప్రశ్నించారు.ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగినా టీడీపీ నాయకులు, కార్యకర్తలు రోడ్డెక్కి పోరాటాలు చేశారే తప్ప, ఈ విధంగా కలెక్టర్ను ఆశ్రయించి ఫిర్యాదులు చేయలేదన్నారు. ఇప్పుడు వైసీపీ నేతలు చేస్తున్న ఫిర్యాదులు వారి బలహీనతకు నిదర్శనమని సిద్దా దుర్గాప్రసాద్ పేర్కొన్నారు.డీఎస్సీ ప్రక్రియను కూటమి ప్రభుత్వం పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించి వేలాది మంది అభ్యర్థుల కలలను నెరవేర్చిందని తెలిపారు. దీనిని ఓర్వలేక వైసీపీ నేతలు అసత్య ప్రచారాలు చేస్తూ యువతను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని, ఇకపై వైసీపీ చేస్తున్న బూటకపు నిరసనలు, రాజకీయ నాటకాలను ప్రజలు నమ్మరని సిద్దా దుర్గాప్రసాద్ హెచ్చరించారు.

## ఏలూరును స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

### -ఎమ్మెల్యే బడేటి చంటి



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

ఏలూరును పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దేందుకు ఆధునిక యంత్రాలతో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరుస్తున్నామని టీడీపీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి తెలిపారు.నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద సుమారు రూ.90 లక్షల కార్పొరేషన్ నిధులతో కొనుగోలు చేసిన 3 క్యూబిక్ మీటర్ల స్వీపింగ్ మిషన్ను బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు.అనంతరం 60 లీటర్ల డస్ట్బిన్లు 200, హ్యాండ్ మైక్లు 60, ఫోర్బిన్ ట్రాలీలు 28, కంపాక్టర్ బిన్లు రెండింటిని పారిశుధ్య సిబ్బందికి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చంటి మాట్లాడుతూ స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ఆదర్శవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందజేసి పారిశుధ్య సిబ్బందికి సహకరించాలని కోరారు. పారిశుధ్య సమస్యలపై 89789 99955 టోల్ఫ్రీ నంబర్కు సమాచారం అందించాలని సూచించారు.కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ ఎ.భాను ప్రతాప్, అధికారులు, టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మెరుగైన పౌర సేవలు అందించాలి: జేసీ అభిషేక్ గౌడ



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

నగర ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించేలా అధికారులు పనిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్, ఏలూరు నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి డా. ఎం.జె. అభిషేక్ గౌడ ఆదేశించారు.బుధవారం నగరపాలక సంస్థలోని పలు విభాగాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జేసీ, అనంతరం అధికారులతో పారిశుద్ధ్యం, ప్రజారోగ్యం, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, మెప్మా విభాగాల పనితీరును సమీక్షించారు.నగరంలో పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాల ని, రోడ్లపై చెత్త లేకుండా చూడాలని సూచించారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైన్లలో పూడిక తొలగించి ముంపు సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ప్రతిరోజూ ఇంటింటికీ తడి, పొడి చెత్త సేకరణ జరిగేలా పర్యవేక్షించాలని, పన్నుల వసూళ్ల లక్ష్యాలను సాధించాలని సూచించారు.ప్రమాదకర హోర్డింగ్లను ముందుగానే గుర్తించి చర్యలు తీసుకోవాలని తెలిపారు.కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ అన్నప్రగడ భాను ప్రతాప్, అదనపు కమిషనర్ డి. శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 3ను వెంటనే... పునరుద్ధరించి చట్టబద్ధత కల్పించేందుకు శాసనసభలో తీర్మానం చేయాలి..?

### ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం







మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు సున్నం రాజులు, పులి సంతోష్ పూలమాలలు వేసి దీక్షలను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ, ప్రస్తుతం వర్షాకాల శాసనసభ సమావేశాలు జరుగుతున్న తరుణంలోనే జీవో నెంబర్ 3ను వెంటనే పునరుద్ధరించి, చట్టబద్ధత కల్పించేలా శాసనసభలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు.ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు జీవనాధారంగా ఉన్న జీవో నెంబర్ 3ను పునరుద్ధరించాలనే డిమాండ్తో ఇప్పటికే పాడేరు, సీతంపేట, కేఆర్పురం, రంపచోడవరం వంటి జిల్లా కేంద్రాల్లో ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు, ముట్టడి కార్యక్రమాలు జరిగాయని తెలిపారు.అలాగే మండలంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు అన్ని వర్గాల ప్రజలు, ఆదివాసీ యువతీ యువకులు మద్దతు ఇచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ దీక్షలకు సంఘీభావం తెలిపిన ఎంపీపీ పాయం రంగమ్మ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని అన్నారు. ఇటీవల జరిగిన ఆదివాసీ ఉద్యమాల నేపథ్యంలో ఇచ్చిన హామీలను కూడా రాష్ట్ర మంత్రి సంధ్యారాణి వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఆదివాసీల హక్కులపై ప్రభుత్వాలు చేస్తున్న దాడులను తక్షణమే నిలిపివేయాలని, గిరిజన మంత్రులు, ఎమ్మెల్యేలు చట్టసభల్లో ఆదివాసీల సమస్యలపై గళం విప్పాలని కోరారు. ఆదివాసీ ప్రాంతాల్లో నివసిస్తున్న స్థానిక ఆదివాసీ యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో 100 శాతం స్థానిక ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు.జీవో నెంబర్ 3 పునరుద్ధరణ కోసం చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు ఆదివాసీ ప్రజలంతా ఐక్యంగా మద్దతు ఇవ్వాలని ఆదివాసి గిరిజన సంఘం పిలుపునిచ్చింది ఈ దీక్షలు పాల్గొన్న ఎంపీటీసీలు ధర్మలు అమ్మాజీ కారం జయసుధ మాజీ సర్పంచులు మడకం నాగమణి బొగ్గ వెంకమ్మ గుండం బుచ్చమ్మ ఆదివాసిగిరిజన సంఘ నాయకులు పాయం సీతారామయ్య బాబు బోరయ్య తెల్లం తమ్మయ్య పాయం సత్యనారాయణ మడెం బాబు మడకం సత్యనారాయణ చిచ్చడి సత్యనారాయణ ఉయిక కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఆసరాగా సానా సతీష్ బాబు:డాక్టర్ చప్పిడి

### సానా పుట్టినరోజు పురస్కరించుకుని వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ.

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం





కరప మండల పరిధిలో నడకుదురు గ్రామంలో ఉన్న జనావళి స్వచ్ఛంద సేవా సంస్థ వృద్ధుల అనాథ ఆశ్రమంలో బుధవారం రాజ్యసభ సభ్యులు, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ సానా సతీష్ బాబు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు ఆశ్రమవాసులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అండగా నిలుస్తున్నారని కొనియాడారు. కాకినాడ, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల్లో ఏ కార్యక్రమం తలపెట్టినా ఆయన వంతు పాత్ర ప్రత్యేకంగా ఉంటుందని, పెన్షన్లు, నివాస గృహాలు, ఉద్యోగ అవకాశాలు వంటి ఏ అవసరమొచ్చినా తనవంతు సహాయ సహకారాలు అందిస్తూ నిరుపేదలకు ఆసరాగా నిలుస్తున్నారని తెలిపారు. సానా సతీష్ బాబు ఫౌండేషన్ ద్వారా ఉమ్మడి జిల్లాల్లో అనేక సామాజిక, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ముఖ్యంగా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడా పోటీలు నిర్వహించడంతో పాటు వైద్య సహాయం కోరే రోగులకు సీఎం రిలీఫ్ ఫండ్ అందిస్తూ ఎంతోమందికి భరోసానిచ్చారని వెల్లడించారు. ఢిల్లీలో బిజీగా ఉన్నప్పటికీ ప్రతి క్షణం ఇక్కడి ప్రజల సంక్షేమం గురించే ఆలోచిస్తూ సేవలు అందిస్తున్న ఆయన నిండు నూరేళ్లు ఆరోగ్యంగా వర్ధిల్లాలని కోరుకుంటూ, వారి తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరి దేవు వెంకటేశ్వరరావు (వెంకన్న), కరప మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు, కాకినాడ రూరల్ నియోజకవర్గ ఐటీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి గుబ్బల ప్రసాద్ రావు, వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి చీపురుపల్లి జయేంద్రబాబు నాయకులు కర్రెడ్ల సురేష్, యాసలపు విష్ణు, డాక్టర్ సుధాకర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పునరావాస కాలనీ స్థల ఎంపికపై గ్రామసభ

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం



పోలవరం ప్రాజెక్టు ఫేజ్-1బి పరిధిలో వీఆర్ పురం గ్రామానికి చెందిన గిరిజనేతర ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాల పునరావాస కాలనీ స్థల ఎంపిక పై స్థానిక విఆర్ పురం గ్రామంలోని సచివాలయం వద్ద బుధవారం అధికారులు నిర్వాసిత ప్రజలతో గ్రామసభ నిర్వహించారు. పునరావాస కాలనీ స్థల ఎంపికకు సంబంధించి ఇంతకు ముందు ఆప్షన్-1 లేదా ఆప్షన్-2ను ఎంచుకోవాలని గిరిజనేతర పిడిఎఫ్స ను కోరి, ఆప్షన్ ఫారాలను అధికారులు స్వీకరించి ఉన్నారు. బుధవారం జరిగిన ఈ గ్రామసభలో ఎస్డిసి బాలకృష్ణ రెడ్డి మాట్లాడుతూ తాడ్వాయి ఆప్షన్ కు 481 మంది కూరుకోగా, తిరువూరు ఆప్షన్ కు 181 మంది ఎన్నుకున్నారని అన్నారు. ఇంకా 120 మంది ఎటువైపు ఎన్నుకోకుండా ఉన్నారని, వారి వద్ద నుంచి ఈ రెండు రోజుల్లో అనగా, బుధ, గురు వారాల్లో వారి ఆప్షన్ ఫారాలను మాకు ఇవ్వాలని ఆయన కోరారు. ఇప్పటి వరకు వచ్చిన రెండు ఆప్షన్లో తాడ్వాయి కోరుకున్న నిర్వాసితులను ముందుగా వారిని సర్దుబాటు చేయటం జరుగుతున్నదని ఆయన పేర్కొన్నారు. తిరువూరు కోరుకున్న వారి గురించి తర్వాత చూస్తామని తెలిపారు. ఈమేరకు ఆయన తాడ్వాయి ప్రాంత పునరావాస నివాస స్థలాలు ఉన్న ప్రదేశాన్ని ఫ్లెక్సీ మ్యాపులో చూపించి ఎక్కడెక్కడ ఎన్ని ప్లాట్స్ ఉన్నాయో చూపించారు. దీనికి నిర్వాసిత ప్రజలు మాకు ఆ ప్రదేశాన్ని నేరుగా చూపించాలని, ఆతరువాత మేము ఎక్కడ ఉండాలో నిర్ణయిస్తామని వారు తెలపగా, నిర్వాసితులకు ఆ ప్రదేశాలు తప్పని సరిగా చూపిస్తామని ఎస్డిసి అన్నారు. ఈ కార్యక్రమంలో స్తానిక తహసిల్దార్ వై సరస్వతి, యటపాక సిఐ కృష్ణ, ఎస్ఐ షేక్ సాదిక్, విఆర్వో భవాని, నిర్వాసిత ప్రజలు పాల్గొన్నారు.



# ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

గురువారం 20 ఆగష్టు 2026


## సీఎం చంద్రబాబుకి, ఎమ్మెల్యే దగ్గుపాటికు నూతన ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి కృతజ్ఞతలు

**ముఖ్యమంత్రి చంద్రబాబుని ప్రత్యేకంగా కలిసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ**



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

ఒక సామాన్య క్లస్టర్ ఇంచార్జ్ కు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకుకి అనంత పురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, నూతన ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి కృతజ్ఞతలు తెలిపారు. వడ్డెర సామాజిక వర్గానికి చెందిన రమాదేవిని ఎమ్మెల్సీగా ప్రకటించిన నేపథ్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, రమాదేవి దంపతులు, ముఖ్యమంత్రి చంద్రబాబుని ప్రత్యేకంగా కలిశారు. తనకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి రమాదేవితో పాటు ఆమె భర్త టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దళవాయి వెంకటనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించడంపై ఆమె సంతోషం వ్యక్తం చేశారు. అనంతపురం నియోజకవర్గంలోని టిడిపి క్లస్టర్ ఇంచార్జ్, వడ్డెర సామాజిక వర్గానికి చెందిన మహిళకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే తో పాటు జిల్లాలో ప్రజా ప్రతినిధులు అందరితో కలిసి సమన్వయంతో పని చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రమాదేవికి ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడ్డ వారికి పదవులు వస్తాయి అని చెప్పడానికి ఇది ఒక నిదర్శనమని అన్నారు. ఒక సామాన్య బీసీ మహిళకు ఎమ్మెల్సీ పదవి రావడం అన్నది చిన్న విషయం కాదని.. తెలుగుదేశం పార్టీతోనే ఇది సాధ్యమని అన్నారు. అనంతపురం జిల్లాకు చెందిన బీసీ మహిళలకు ఎమ్మెల్సీ అవకాశం అందించడంపై సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ హర్షం వ్యక్తం చేశారు. మరోవైపు నూతన ఎమ్మెల్సీ రమాదేవి మాట్లాడుతూ ప్రభుత్వానికి మంచి పేరు వచ్చే విధంగా పనిచేస్తానని చెప్పారు. తనపై నమ్మకంతో ఇచ్చిన పదవికి కచ్చితంగా న్యాయం చేస్తానని ఆమె తెలిపారు.

## డాక్టర్ ఆఫ్తాబ్ ను సన్మానించిన అల్-ఇందాద్ చారిటబుల్ ట్రస్టు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి నూతన సూపరింటెండెంట్‌గా నియమితులైన డాక్టర్ ఆఫ్తాబ్ ను అల్-ఇందాద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆఫ్తాబ్ మాట్లాడుతూ, "అల్-ఇందాద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని, ప్రజలకు సేవ చేయడంలో మా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్-ఇందాద్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు ఎం.డి.ఎస్. అమన్, కార్యదర్శి ఉమర్ ఫారూఖ్, కోశాధికారి అర్ఫాత్, హుజైఫా, భక్తర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు పిల్లలకు ప్రతిభా పురస్కారాలు అందజేసిన జిల్లా ఎస్పీ పి. జగదీష్



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

పోలీసు పిల్లలకు ప్రతిభా పురస్కారాలు అందజేసిన జిల్లా ఎస్పీ పి. జగదీష్ పదవ తరగతి నుండీ పి.జి వరకు చదువులో



ప్రతిభ చూపిన 109 మంది పోలీసు పిల్లలకు రూ. 6.35 లక్షలు అందజేత ఆందోళన లేకుండా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఘనంగా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం పదో తరగతి నుంచి పోస్ట్ గ్రాడ్యుయేషన్ (పీజీ) వరకు చదువుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 109 మంది పోలీసు పిల్లలకు జిల్లా ఎస్పీ పి జగదీష్ బుధవారం ప్రతిభా పురస్కారాలు అందజేశారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో అత్యంత వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు జ్ఞాపికలను బహుకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాఖలో రాత్రింబవళ్లు విధి నిర్వహణలో బిజీగా ఉండే సిబ్బంది పిల్లలు చదువుల్లో రాణించడం అభినందనీయమన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి, లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ భవిష్యత్తులో దేశానికి, సమాజానికి మంచి పేరు తేలాలని ఆకాంక్షించారు. ?ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.నాగభూషణం,పలువురు పోలీసు అధికారులు, ఎస్పీ సీసి ఆంజనేయ ప్రసాద్, పలువురు పోలీసు అధికారుల సంఘం అడ్హాక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, సూర్య కుమార్, లక్ష్మినారాయణ, సరోజ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వృత్తిలో నైపుణ్యత ప్రదర్శించాలి

**-ప్రాంగణ నియామకాల్లో 16 మంది ఎంపిక**

ప్రజాభూమి, హిందూపురం టౌన్

వృత్తిలో నైపుణ్యతను ప్రదర్శించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సప్తగిరి కళాశాల ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి సూచించారు. సప్తగిరి ఎంబీఏ, ఎంసీఏ కళాశాలల ఆధ్వర్యంలో బుధవారం జరిగిన ప్రాంగణ నియామకాల్లో 16 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. బెంగళూరుకు చెందిన ప్రముఖ కంపెనీలైన ఐఎంఆర్ షార్ట్స్, గ్రాస్ రూట్స్, ఏఐ కంపెనీలు అభ్యర్థులను ఎంపిక చేసుకున్నట్లు కళాశాల యాజమాన్యం పేర్కొంది. సప్తగిరి ఎంబీఏ కళాశాలలో ఇటీవల ఎంబీఏ పూర్తి చేసుకున్న 180 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఆన్ లైన్ పరీక్ష, మౌఖిక పద్ధతుల ద్వారా ఆయా కంపెనీల ప్రతినిధులు అభ్యర్థులకు ఇంటర్వ్యూ నిర్వహించగా ప్రతిభ కనబరిచిన 16 మందిని ఉద్యోగాల కోసం ఎంపిక చేశారు. ఎంపికైన అభ్యర్థులకు వార్షిక వేతనం కింద రూ.3.20 లక్షలు చెల్లించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా కంపెనీల ప్రతినిధులు సుష్మ శ్రీ, సందీప్, ప్లేస్ మెంట్ ఆఫీసర్ బాబా ఫక్రుద్దీన్, సప్తగిరి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ రెడ్డి, పరిపాలన అధికారి గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎంపికైన అభ్యర్థులను సప్తగిరి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కృష్ణ కిషోర్ అభినందించారు.



## ఎక్సైజ్ వాహనాలకు వేలం పాటలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

అక్రమ మద్యం రవాణా చేస్తూ పట్టుబడిన వాహనాలకు బుధవారం స్థానిక ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో బహిరంగ వేలం పాటల నిర్వహించారు. ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఎస్.కే.డి.వి ప్రసాద్, శ్రీ సత్య జిల్లా ఎక్సైజ్ అధికారి గోవింద నాయక్ ఆధ్వర్యంలో వివిధ కేసుల నందు పట్టుబడిన 9 వాహనాలకు వేలం పాటలు నిర్వహించినట్లు ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య తెలిపారు. సదరు వేలం నందు మొత్తం 11 వాహనాలకు వేలం నిర్వహించగా ఆయా వాహనాలను ప్రభుత్వం నిర్దేశించిన ధరావత్తు చెల్లించి అభ్యర్థులు పాల్గొనగా హెచ్చు పాట పాడిన అభ్యర్థులకు వాహనాలను అందజేసినట్లు సిఐ తెలిపారు. కాగా ప్రభుత్వం నిర్దేశించిన ధర కంటే అదనంగా ప్రభుత్వ ఖజానాకు జమ అయినట్లు చెప్పారు. అనంతరం జిల్లా ఎక్సైజ్ అధికారి ఎస్.గోవింద నాయక్ ఆధ్వర్యంలో 16 ఆంధ్ర మద్యం, 55 కర్ణాట క మద్యం కేసుల్లో గతంలో పట్టుబడిన మద్యాన్ని పంచాయతీ దారుల ఆధ్వర్యంలో 123 లీటర్ల మద్యం ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ మద్యం విలువ రూ.73,867లుగా ఉంటుందన్నారు.

**అక్రమ మద్యం రవాణా దారుల అరెస్ట్**

హిందూపురం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత రెండు రోజులుగా హిందూపురం, లేపాక్షి, చిలమత్తూరు, పరిగి మండలాల పరిధిలో అక్రమ మద్యం రవాణాపై ప్రత్యేక దృష్టి సారించి తొమ్మిది మందిని అరెస్టు చేసినట్లు సీఐ లక్ష్మీ దుర్గయ్య తెలిపారు. కర్ణాటక, ఇతర రాష్ట్రాల అక్రమ మద్యం రవాణా పైన నిఘా ఉంచి కర్ణాటక మద్యం, ఆంధ్ర మద్యం రవాణాదారులు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపై 9 కేసులు నమోదు చేసి తొమ్మిది మంది ముద్దాయిలని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు తెలిపారు. ఈ దాడుల నందు ఎస్ఐలు పృథ్వీరాజ్, వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుళ్లు రమణ, వెంకటేష్, నరసింహ, సతీష్, కానిస్టేబుళ్లు సుధాకర్ రెడ్డి, రంగధామ, ఆంజనేయులు, కుమార్, రవీంద్ర, శివకుమార్, విశాలాక్షి తదితరులు పాల్గొన్నట్లు సిఐ వివరించారు.

## దళవాయి రమాదేవికి ఎమ్మెల్సీ పదవి.. వడ్డెర్ల హర్షం

**-సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం**



ప్రజాభూమి ప్రతినిధి,అనంతపురం

దళవాయి రమాదేవికి ఎమ్మెల్సీ పదవి దక్కిన సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా వడ్డెర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నాయకులు ఆమె స్వగృ హంలో ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు చిత్రపటానికి పాలా భిషేకం నిర్వహించారు. శ్రీ వెంకట రమణ స్వామి బోర్వెల్స్ అసోసియేషన్ అధ్యక్షులు దళవాయి పెద్ద మారెప్ప ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా వడ్డెర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఇందుకూరుపల్లి ఉత్తన్న, సీనియర్ నాయకులు వలిపి గంగులప్ప, ఉపాధ్యక్షులు గంగరాజు, గోగుల రామాంజనేయులు, కళ్యాణదుర్గం వడ్డెర సంఘం అధ్యక్షులు నాగరాజు, సెట్టూరు గంగాధర్, ముదిగళ్ళు శ్రీనివాసులు, పాల్వాయి అనిల్, సీరిపికొట్టాలు శ్రీనివాసులు, పల్లపు రామమోహన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దళవాయి రమాదేవికి ఎమ్మెల్సీ పదవి కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. చట్టసభల్లో వడ్డెర్ల సమస్యలను బలంగా వినిపిస్తూ సామాజిక వర్గ అభ్యున్నతికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

# భవాని లేఔట్‌లో జేసీబీ కలకలం..!

**-పేదల ప్లాట్లపై కబ్జా యత్నం -హద్దు రాళ్లు తొలగించి చదును**

**-కొనుగోలు పత్రాలు చూపిస్తూ బాధితుల ఆందోళన -అధికారుల జోక్యానికి డిమాండ్**





ప్రజాభూమి, హిందూపురం టౌన్

కష్టపడి కూడబెట్టిన డబ్బుతో, అప్పులు చేసి కొనుగోలు చేసిన ఇంటి స్థలాలపై కబ్జా యత్నాలు జరుగుతున్నాయంటూ బాధితులు ఆందోళన వ్యక్తం చేయడంతో హిందూపురం రూరల్ పరిధిలోని కిరికెర రెవెన్యూ గ్రామంలోని భవాని లేఔట్‌లో కలకలం రేగింది. కొంతమంది వ్యక్తులు జేసీబీ యంత్రంతో లేఔట్‌లోని ప్లాట్ల హద్దు రాళ్లను తొలగించి స్థలాలను చదును చేశారని బాధితులు ఆరోపించారు. బాధితుల వివరాల మేరకు కిరికెర రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 215/4లో 5.14 ఎకరాల భూమిని కొన్ని సంవత్సరాల క్రితం ఎంకే నాగరాజ్ అనే వ్యక్తి భవాని లేఔట్ పేరుతో ప్లాట్లుగా ఏర్పాటు చేసి విక్రయించినట్లు తెలిపారు. ఈ లేఔట్‌లో సుమారు 60 మంది ఒక్కొక్కరు ఇంటి స్థలాలను కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన పలువురు తమ జీవితకాల పొదుపు సొమ్ముతో పాటు అప్పులు చేసి స్థలాలను కొనుగోలు చేశామని తెలిపారు. ఇంటి స్థలాలు కొనుగోలు చేసిన అనంతరం వాటిలో ఇళ్లు నిర్మించుకోవాలని భావిస్తున్న సమయంలో కొంతమంది వ్యక్తులు తమ ప్లాట్లను ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని బాధితులు ఆరోపించారు. తాజాగా జేసీబీ యంత్రంతో లేఔట్‌లోకి ప్రవేశించి ప్లాట్లకు ఏర్పాటు చేసిన హద్దు రాళ్లను తొలగించి, స్థలాలను చదును చేసినట్లు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న బాధితులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. బుధవారం రామకృష్ణ, సుబ్బు, వెంకటేష్‌బాబు, అక్కయమ్మ, నరసింహమూర్తి, కిరణ్, నరసింహారెడ్డి, మారుతిరెడ్డి తదితర బాధితులు భవాని లేఔట్‌లో తాము కొనుగోలు చేసిన స్థలాల వద్దకు చేరుకున్నారు. అక్కడ జేసీబీతో స్థలాలను చదును చేసిన దృశ్యాలను చూసి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తమ వద్ద ఉన్న కొనుగోలు పత్రాలను చేతిలో పట్టుకుని, తాము కొనుగోలు చేసిన ప్లాట్లను చూపిస్తూ తమ గోడును వెళ్లబోసుకున్నారు. తమ పేర్లతో ఉన్న కొనుగోలు పత్రాలు, ఇతర ఆధారాలు ఉన్నాయని బాధితులు తెలిపారు. ఏళ్ల తరబడి కష్టపడి సంపాదించిన డబ్బుతో పాటు అప్పులు చేసి ఇంటి స్థలాలు కొనుగోలు చేశాం. మా వద్ద స్థలాలకు సంబంధించిన పత్రాలు ఉన్నాయి. ఇళ్ల నిర్మాణం చేపట్టాలని సిద్ధమవుతున్న సమయంలో మా స్థలాల హద్దు రాళ్లను తొలగించి జేసీబీతో చదును చేయడం ఏమిటంటూ ప్రశ్నించారు. తమ ఇంటి స్థలాలను కొంతమంది ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్న విషయాన్ని ఇప్పటికే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. అయినప్పటికీ ఆక్రమణ ప్రయత్నాలు జరుగుతుండటంపై ఆవేదన వ్యక్తం చేశారు. పత్రాలు పరిశీలించి, భూముల హక్కులు, హద్దులను అధికారులు స్పష్టంగా నిర్ధారించాలని కోరారు. మా స్థలాలు మాకు దక్కేలా చూడాలి. కబ్జాదారుల నుంచి రక్షణ కల్పించాలి. జీవితకాల పొదుపుతో కొనుగోలు చేసిన ప్లాట్లను కోల్పోతే మా పరిస్థితి ఏమిటంటూ బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. తమ ఇంటి స్థలాలను కబ్జా చేయకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని, అక్రమంగా హద్దు రాళ్లు తొలగించి స్థలాలను చదును చేసిన వ్యవహారంపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. భవాని లేఔట్‌లో చోటుచేసుకున్న వ్యవహారంపై హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణతో పాటు జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని బాధితులు కోరారు. సంబంధిత రెవెన్యూ, పోలీసు, ఇతర శాఖల అధికారులు స్థలాలను పరిశీలించి, బాధితుల వద్ద ఉన్న కొనుగోలు పత్రాలను పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాలని విజ్ఞప్తి చేశారు. పేదలు, నిరుపేదలు అప్పులు చేసి కొనుగోలు చేసిన ఇంటి స్థలాల విషయంలో ఎలాంటి అన్యాయం జరగకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు. తమ ప్లాట్లను కబ్జాదారుల నుంచి కాపాడి, న్యాయం జరిగేలా చూడాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

## ఆర్టీసీ డిపో మేనేజర్ గా రామకృష్ణ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం ఆర్టీసీ డిపో మేనేజర్ గా రామకృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ డిపో మేనేజర్ గా పనిచేస్తున్న ముని రామయ్య గత నెలలో పదవీ విరమణ చేయడంతో ఆ పోస్టు ఖాళీ పడింది. దీంతో కదిరి అసిస్టెంట్ ఇంజనీర్ గా పనిచేస్తున్న రామకృష్ణకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ హిందూపురం డిపో మేనేజర్ గా నియమించడంతో ఆయన ఇక్కడ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ, ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఆర్టీసీ అధికారులు, కార్మికుల సమన్వయంతో డిపోను అభివృద్ధి చేసేందుకు పనిచేద్దామని సూచించారు. శ్రీ శక్తి పథకాన్ని పకడ్బందీగా అమలు చేయనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ డిపో, రీజనల్ నాయకులు బొకే అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రాజారెడ్డి, వెంకటేష్, కిరణ్ కుమార్, రంగనాథ్, టిఎస్. నాథ్, ఎల్. ఎన్ .టి.రెడ్డి, రవికుమార్ ,గోపి, అల్లా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేదంతో సంపూర్ణ ఆరోగ్యం

**-ఎస్.డి.జి.ఎస్ కళాశాలలో ఆయుర్వేద వైద్య శిబిరం**



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఆయుర్వేదంతో సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని సేవా మందిరం ఆయుర్వేద ఆసుపత్రి వైద్యులు రమణ రాజు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఎస్.డి.జి.ఎస్. కళాశాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమణ రాజు మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో అల్లోపతికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని, దీని వల్ల అనేకమైన ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందన్నారు. అయితే ఆయుర్వేదం వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయని, ఆయుర్వేద మందులు వాడటం వల్ల ఎటువంటి ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తవన్నారు. ఆయుర్వేదం-అల్లోపతి మధ్య ఉన్న తేడాలు గురించి విద్యార్థులకు మధ్య తేడాల గురించి క్షుణ్ణంగా అర్థవంతంగా తెలియజేశారు. ఆయుర్వేదంలో మూలికలు, వేర్లు, నూనెలు, ఖనిజాల వంటి సహజ వనరులను ఉపయోగించడం జరుగుతుందని, చూర్ణాలు, కషాయాలు,అరిష్టాలు, తైలాలు వంటి సాంప్రదాయ పద్ధతుల ద్వారా మందులు తయారు చేయనున్నట్లు తెలిపారు. అల్లోపతి ప్రయోగశాలలో సింథటిక్, రసాయనాలు, బయో ఇంజనీరింగ్ సమ్మేళనాల నుండి ఎక్కువగా తయారు చేయడం జరుగుతుందని, వీటి వల్ల ట్యాబ్లెట్లు, క్యాప్సిల్స్, సిరప్ లు, ఇంజక్షన్లు ఉత్పత్తి చేయనున్నట్టు తెలిపారు. ఇందులో భాగంగా ఆయుర్వేద మొక్కల ఉపయోగాలు, ఆయుర్వేద చిట్కాలు, ఆయుర్వేద ఔషధ మొక్కలు, ఆయుర్వేద నాటు వైద్యం గురించి విద్యార్థులకు తెలియజేశారు. భవిష్యత్తులో ఆయుర్వేదంతో ఎటువంటి హానికరమైన రోగాలు దరిదాపులకు రావని, ఆయుర్వేద మందులను ఉపయోగించి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. అనంతరం బిపి, షుగర్, చర్మం సంబంధ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కమిటీ సంయుక్త కార్యదర్శి దాసా గంగాధర్, ప్రిన్సిపాల్ పోలయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బి. రాజన్న, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులపై సమీక్ష సమావేశం



ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండలానికి గౌరవ ప్రాజెక్టు డైరెక్టర్ సలీం భాషా, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, పుట్లూరు మండలం నందు జరుగుతున్నటువంటి ఉపాధి పనుల పైన అదేవిధంగా నిర్దేశించిన లక్ష్యాల పైన బుధవారం వి బి జి రాంజీ -సిబ్బంది అందరితోటి సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి సాంకేతిక సహాయకుల క్లస్టర్ వారీగా రివ్యూ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి పనులలో ఎలాంటి అవకతవకలు లేకుండా అడిగిన వారికి పనులు కల్పించాలని, పని ప్రదేశంలో తప్పనిసరిగా ఫోటోలను అప్లోడ్ చేయడం మరచిపోకూడదని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి ఏ.పీ.ఓ ఈ.సీ క్షేత్ర సహాయకులు సాంకేతిక సహాయకులు బిఎప్టీలు కంప్యూటర్ ఆపరేటర్స్ అందరూ హాజరవడం జరిగినది.

# అనంతపురం ఉమ్మడిజిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

**శాశ్వత కరువు నివారణ పథకాలు చేపట్టాలి-గ్రామీణ పేదల సంఘం జిల్లా కన్వీనర్ ఏ నాగభూషణం**



ప్రజా భూమి శింగనమల

శింగనమల మండల కేంద్రంలోని కావ్రేడ్ తరిమెల నాగిరెడ్డి ఆశయాలను పైన కొనసాగించాలంటూ ఆత్మ రామాలయం దేవాలయం వద్ద సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామీణ పేదల సంఘం జిల్లా కన్వీనర్ ఏ నాగభూషణం మాట్లాడుతూ అనంతపురం జిల్లా కరువు చాలా సంవత్సరాల నుంచి విజయతాండం చేస్తూ పాలకులు పట్టించుకోవడం లేదు అంటూ వెంటనే జిల్లాలో కరువు శాశ్వత నివారణ కోసం అవసరమైన పథకాలను ప్రకటించాలని అన్నారు ఉద్యాన పంటలు పెట్టిన రైతులు బోరుబావుల నీళ్లు లేక లబోదిబమంటూ పంటలు ఎండిపోతు ఉండడం వలన రైతులు తీవ్ర ఆందోళన గురవుతున్నారని అన్నారు వెంటనే రైతులకు ప్రభుత్వమే ట్రాక్టర్ ద్వారా నీటి సపరి కల్పించాలంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అనంతపురం ఉమ్మడి జిల్లాలో కరువు పరిస్థితి పై రెవెన్యూ అధికారులతో సరైన సర్వే చేయించాలంటే కరువు పీడత రైతాంగాన్ని ఉన్న అన్ని రంగాల అప్పులను ప్రభుత్వమే మాఫీ చేసి రైతులకు కొత్త రుణాలు మంజూరు చేయాలని అన్నారు తీవ్రమైన పశుగ్రాసము కొరత ఏర్పడడంతో ఉన్న పశువులు కూడా కలేబియాలను అమ్ముకుంటూ రైతులకు తక్షణమే పశుగ్రాము ఏర్పాటు చేసి రైతుల దగ్గర ఉన్న పశువులకు రైతులకుపశు గ్రాసం అందించాలని అన్నారు. పంటలు దెబ్బతిన్న ప్రాంతాలలో రైతులకు ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను రాయితీపై అందించాలి గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ పనులు తగిన నేపథ్యంలో ఉపాధి హామీ పథకం ద్వారా అవసరం అయినాపని దినాలు కల్పించి వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించాలని అన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో శాశ్వత కరువు నివారణ పథకాలను విద్య ప్రాతి పథకం చేపట్టి అమలు చేయాలని గ్రామీణ పేదల సంఘం జిల్లా కన్వీనర్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రఘునాథపురం కృష్ణారెడ్డి తలగానపల్లి రామాంజనేయులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# రైతులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

**కదిరి పరిశోధన కేంద్రానికి 60 మంది రైతులతో విజ్ఞాన యాత్రబి**
**వేరుశనగ వంగడాలు, ప్రకృతి వ్యవసాయ వద్ధతుల పరిశీలన**
**పులివెందుల వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి**



ప్రజాభూమి,పులివెందుల

వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో బుధవారం రైతు విజ్ఞాన యాత్ర నిర్వహించారు. పులివెందుల నుంచి సుమారు 60 మంది రైతులు సత్యసాయి జిల్లా కదిరి వ్యవసాయ పరిశోధన స్థానాన్ని సందర్శించారు. ఈ యాత్రను పులివెందుల వ్యవసాయ డివిజన్ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు వ్యవసాయ సాగులో సాంకేతికతను అందిపుచ్చుకొని అధిక దిగుబడు లు సాధించాలని పిలుపునిచ్చారు. కదిరి పరిశోధన స్థానంలో అధిక దిగుబడినిచ్చే వివిధ రకాల వేరుశనగ వంగడాలను రైతులకు పరిచయం చేస్తున్నామన్నారు. అక్కడి శాస్త్రవేత్తల ద్వారా వివిధ సాగు పద్ధతులను తెలుసుకొని మన ప్రాంతానికి అనుకూలమైన వంగడాలను ఎంపిక చేసుకునేందుకు ఈ యాత్ర ఉపయోగపడుతుందన్నారు. రానున్న కాలంలో వేరుశనగ విస్తీర్ణం పెంచే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా సత్యసాయి జిల్లాలో ప్రకృతి వ్యవసాయం ద్వారా ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ విధానాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు ఈ యాత్ర ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ వ్యవసాయ అధికారి సునీల్ కుమార్ రెడ్డి, వేంపల్లి మండల వ్యవసాయ అధికారి బాలగంగాధర్ రెడ్డి, ఆత్మ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్లు రాజారెడ్డి, రమాదేవి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తో పాటు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వీరనారాయణ స్వామి అంధుల ఆశ్రమం 11వ వార్షికోత్సవం



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణం కచేరీ రోడ్డు, గీత మందిరం పక్కన ఉన్న శ్రీ వీరనారాయణ స్వామి అంధుల ఆశ్రమం 11వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పులివెందుల తహసీల్దార్ నజీర్ అహ్మద్, ఆర్డీవో కార్యాలయ పరిపాలనా అధికారి వెంకటసుబ్బయ్య, ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ రావు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. తహసీల్దార్, పరిపాలనా అధికారి, సిఐల చేతుల మీదుగా లక్ష్మీనారాయణను పూలమాల, శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆంధ్రునికి సర్వేంద్రియానాం నయనం ప్రధానం అన్నారు. తాను బ్రెయిలీ లిపి ద్వారా చదువుకొని ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సాధించా నని తెలిపారు. కళ్లు ఉన్న పిల్లలకు పాఠాలు చెప్పి ఎంతోమందిని ఉత్తమ పౌరులుగా తీర్చిద్దానని అన్నారు. తన శిష్యుల్లో 12 మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారని, 16 మంది అంధులకు తానే పెళ్లిళ్లు కూడా చేయించానని చెప్పారు. ఈ సందర్భంగా తహసీల్దార్ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ శ్రీ వీరనారాయణ స్వామి అంధుల ఆశ్రమానికి స్థలం కేటాయింపు కోసం దరఖాస్తు పెట్టుకున్నామని, ఆ దరఖాస్తును కలెక్టరేట్‌కు పంపించామని తెలిపారు. త్వరలోనే ఆశ్రమానికి స్థలం ఏర్పాటు కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమం లో అంధుల వస్త్ర దుకాణం అధ్యక్షుడు చాగలేటి సుబ్బారాయుడు అంధులకు చీరలు పంపిణీ చేశారు. బ్రాహ్మణపల్లె సాయిబాబా ట్రస్ట్ ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు చేశారు. ఆశ్రమ నిర్వాహకులు అనిమెల రామమోహన్ మాట్లాడుతూ ఆశ్రమ అభివృద్ధికి సహకారం అందించిన అధికారులు, దాతలు, మీడియా మిత్రులు, రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, శ్రేయోభిలాషులు, జెఎన్‌టియు అధ్యాపకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో బీటెక్ జెఎన్‌టియు విద్యార్థులు నరసింహ, హర్షవర్ధన్, రఘు, హిమబిందు, హేమ, శ్రీ, చందన తదితరులు పాల్గొని సేవలు అందించారు.



# రైతులు విశిష్ట సంఖ్య నమోదు చేసుకోవాలి

**- రైతులకు పలు సూచనలు చేసిన వ్యవసాయ అధికారులు**




ప్రజాభూమి, వేంపల్లె

మండలంలోని ఇడుపులపాయ గ్రామంలో బుధవారం మండల వ్యవసాయ అధికారి బాలగంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో పొలం బడి కార్యక్రమం నిర్వహించారు. పులివెందుల డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏడిఏ) ప్రభాకర్ రెడ్డి పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. రైతులందరూ తప్పనిసరిగా విశిష్ట సంఖ్యను నమోదు చేయించుకోవాలని, భవిష్యత్తులో వివిధ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందాలంటే 11 అంకెలతో కూడిన ఐడీ నంబర్ తప్పనిసరిగా పొందాలని ప్రభాకర్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి బాలగంగాధర్ రెడ్డి మాట్లాడుతూ వరి నాటే సమయంలో నారు కొనలను తుంచి నాటుకోవాలని, పొలాల్లో కాలిబాటలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించడంతో పాటు ఈ-పంట నమోదు చేయించుకోవాలన్నారు. ప్రస్తుత ఎల్‌నినో వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని స్వల్పకాలిక పంటలను సాగు చేయాలని సూచించారు. అనంతరం క్షేత్రస్థాయిలో వరి పంట పొలాలను పరిశీలించి చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రాల సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత అవగాహనలో భాగంగా స్కూల్ జోన్ బోర్డులు

**వాహనదారులు వేగం తగ్గించాలి - ట్రాఫిక్ సిఐ**




ప్రజాభూమి, పులివెందుల

రోడ్డు భద్రత అవగాహనలో భాగంగా పులివెందుల పట్టణంలోని అన్ని పాఠశాలల వద్ద స్కూల్ జోన్ బోర్డులను ఏర్పాటు చేశారు. కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు, పులివెందుల డిఎస్పీ మురళి సూచనలతో ట్రాఫిక్ సిఐ జి.ప్రసాదరావు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. వాహనదారులు, ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడంతో పాటు విద్యార్థుల భద్రతకు అధిక ప్రాధాన్యతనిస్తూ, ప్రధాన రహదారుల వెంబడి ఉన్న అన్ని పాఠశాలల వద్ద ఈ బోర్డులను ఏర్పాటు చేశారు. పాఠశాలల సమీపంలో వాహనదారులు వేగాన్ని తగ్గించి అప్రమత్తంగా ప్రయాణించేలా ఈ బోర్డులు ఉపయోగపడతా యని పోలీసులు తెలిపారు. విద్యార్థుల రాకపోకల సమయంలో ప్రమాదాలను నివారించడం, పాఠశాలల పరిసరాల్లో సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ గంగాధర్ రెడ్డి, సిబ్బంది శ్రీను, సహదేవరెడ్డి, మహేష్, శివ, కిరణ్, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

# ఎన్నికలకు భయపడే వైకాపా కోర్టులకు వెళ్తోంది

**పిటిషన్ ఉపసంహరించుకుని ఎదుర్కోవాలి - బీటెక్ రవి**




ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మున్సిపల్ ఎన్నికలను నేరుగా ఎదుర్కొనే ధైర్యం లేకనే వైఎస్సార్‌సీపీ నాయకులు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి ఆరోపించారు. బుధవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వార్డుల మార్పును కారణంగా చూపి మున్సిపల్ ఎన్నిక లపై స్టే ఇవ్వాలని వైఎస్సార్‌సీపీ మాజీ కౌన్సిలర్ రమణ హైకోర్టును ఆశ్రయించడాన్ని తప్పుపట్టారు. ఎన్నికలంటే వైకాపా నాయకులకు భయం పట్టుకుందని, ధైర్యం ఉంటే వెంటనే పిటిషన్ ఉపసంహరిం చుకుని ఎన్నికలకు సిద్ధం కావాలని డిమాండ్ చేశారు. నలంద స్కూల్, తపస్య కాలేజీ విద్యార్థులను తల్లిదండ్రులు, యాజమాన్యాల అనుమతి లేకుండా రాజకీయ ధర్నాలకు తరలించడం సరికాదన్నారు. ఇది బీఎన్ఎస్ సెక్షన్ 317(1)(బి) ప్రకారం నేరమని, బాధిత తల్లిదండ్రులకు ఎంపీ అవినాష్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని కోరారు. ఎంపీ పార్లమెంట్‌లో ప్రజా సమస్యలను పక్కన పెట్టి అనవసర విషయాలపై మాట్లాడుతున్నారని విమర్శించారు. తాడిపత్రి–ముద్దనూరు ఫోర్ లేన్ రోడ్డును పులివెందుల మీదుగా అనుసంధానిస్తే ప్రజలకు ఉపయోగపడుతుందన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

**- నూతన సాంకేతికతను అందిపుచ్చుకుని వృత్తిపరంగా మరింత అభివృద్ధి సాధించాలి**



ప్రజాభూమి, వేంపల్లె

వేంపల్లి ఫోటో ఽ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోటోగ్రఫీ రంగానికి విశిష్ట సేవలందించిన ప్రముఖులను స్మరించుకుని నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు, డ్రోన్ ఆపరేటర్లు, ఆల్బమ్ డిజైనర్లు, మిక్సింగ్ ఆపరేటర్లు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ కాలానుగుణంగా ఫోటోగ్రఫీ రంగంలో సాంకేతికత గణనీయంగా అభివృద్ధి చెందిందన్నారు. ఆధునిక కెమెరాలు, డ్రోన్లు, డిజిటల్ టెక్నాలజీ అందుబాటులోకి రావడంతో ఫోటోగ్రఫీ రంగం మరింత విస్తృతమైందని తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలోని మరపురాని జ్ఞాపకాలను పదిలపరచడంలో ఫోటోగ్రాఫర్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఫోటోగ్రఫీ రంగంలో పనిచేస్తున్న వారంతా ఐక్యంగా ఉంటూ నూతన సాంకేతికతను అందిపుచ్చుకుని వృత్తిపరంగా మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫోటో ఽ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు, ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

# నించున్న ఆటోను ఢీకొట్టిన కారు



ప్రజాభూమి, సిద్ధవటం:

సిద్ధవటం మండలం మాధవరం-1 గ్రామం పార్వతీపురం సమీపంలో కడప--చెన్నై జాతీయ రహదారిపై బుధవారం కారు ప్రమాదం చోటుచేసుకుంది. కడప వైపు వెళ్తున్న ఎలక్ట్రిక్ కారు అదుపుతప్పి, గ్యాస్ సిలిండర్ల సరఫరాకు వినియోగించే ఖాళీ ఆటోను ఢీకొట్టింది. రోడ్డుపక్కన నిలిపి ఉంచిన ఆటో పాక్షికంగా దెబ్బతింది. కారులో ఉన్న వ్యక్తి కడప నగరానికి చెందిన రిటైర్డ్ ఎంఆర్ఓగా సమాచారం. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. సమాచారం అందుకున్న సిద్ధవటం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదంపై విచారణ చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ప్రాణనష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

# ఎయిడ్స్ నివారణ అవగాహన కార్యక్రమం-నివారణ పోస్టర్స్ విడుదల



ప్రజా భూమి శింగనమల

శింగనమల మండల కేంద్రంలో గవర్నమెంట్ జూనియర్ కళాశాల లో ఇంటెన్సిఫైడ్ ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ క్యాంపెయిన్ (ఐ ఈ సి ), హెచ్ఐవి/ఎయిడ్స్ నివారణ అవగాహన, పోస్టర్స్ విడుదల కార్యక్రమము . ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ అనంతపురం జిల్లా ,దిశా లెడ్ లింక్ వర్కర్ స్కీమ్ వారు ఐఇసి క్యాంపెయిన్ మరియు యాక్టివిటీస్ శింగనమల ప్రభుత్వ కళాశాల. విద్యార్థులకు హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రిన్సిపాల్ కవిత మాట్లాడుతూ విద్యార్థులు హెచ్ఐవి పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఐసిటిసి కౌన్సిలర్ వెంకటపతి హెచ్.ఐ.వి వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబంధం గూర్చి, సుఖ వ్యాధులు గురించి వివారించారు. డి ఆర్ పి రమేష్ యాదవ్ మాట్లాడుతూ హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017,ఏ ఆర్ టి మందులు ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 , క్యూఆర్ కోడ్, గూర్చి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కవిత, ఐ సి టి సి కౌన్సిలర్ వెంకటపతి,డి ఆర్ పి రమేష్ యాదవ్, జోనల్ సూపర్వైజర్ శ్రీరాములు,లింక్ వర్కర్స్ మారుతి,విజయ్, కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎల్‌పీజీ ఈ-కేవైసీ గడువు పొడిగింపు

**వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలి**



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఎల్‌పీజీ వినియోగదారులందరూ ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని తహసీల్దార్ వెంకటేష్ సూచించారు. ఈ-కేవైసీ పూర్తి చేసేందుకు ముందుగా నిర్ణయించిన గడువు ఆగస్టు 16, 2026 కాగా, తాజాగా ఆ గడువును ఆగస్టు 23, 2026 వరకు పొడిగించినట్లు బుధవారం ఆయన మీడియాకు తెలిపారు. జిల్లాలోని దేశీయ ఎల్‌పీజీ వినియోగదారులందరూ ఆగస్టు 23లోగా తప్పనిసరిగా ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు. వినియోగదారులు తమకు సంబంధించిన ఎల్‌పీజీ మొబైల్ యాప్ ద్వారా స్వయంగా ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. మొబైల్ ద్వారా పూర్తి చేసుకోలేని వారు సమీపంలోని గ్యాస్ ఏజెన్సీని సంప్రదించి ఈ-కేవైసీ పూర్తి చేసుకోవచ్చని సూచించారు. చివరి తేదీ వరకు వేచి ఉండకుండా వీలైనంత త్వరగా ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని, తద్వారా ఎల్‌పీజీ సేవల్లో ఎటువంటి అంతరాయం కలగకుండా చూసుకోవచ్చని తహసీల్దార్ వెంకటేష్ పేర్కొన్నారు. ఎల్‌పీజీ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి గడువులోగా ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని కోరారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**- నడుచుకుంటూ వెళ్తుండగా ప్రమాదం.. మృతదేహం రిమ్స్‌కు తరలింపు**



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధిలోని బంగారుపేట వద్ద కడప-చెన్నై జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో వెంకటేశ్వరాపురం గ్రామానికి చెందిన మాడా బాలాజీరావు (45) మృతి చెందాడు. బాలాజీరావు నడుచుకుంటూ వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొని ఆగకుండా వెళ్లిపోయినట్లు స్థానికులు తెలిపారు. తలకు బలమైన గాయాలు తగలంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు 108 సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి బాలాజీరావు మృతి చెందినట్లు నిర్ధారించారు. సమాచారం అందుకున్న సిద్ధవటం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించారు. కుమార్తె మధుమిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ప్రమాదానికి కారణమైన గుర్తుతెలియని వాహనం కోసం దర్యాప్తు చేపట్టినట్లు ఏ యస్ ఐ సుబ్బరామచంద్ర తెలిపారు. మృతుడికి భార్య పార్వతితో పాటు పిల్లలు మధుమిత, పార్థు ఉన్నారు. కుటుంబ పోషణ నిమిత్తం భార్య గల్ఫ్ దేశంలో పనిచేస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# షాపింగ్ మాల్ నిర్మాణ పనులు నిలిపివేత



ప్రజాభూమి, సిద్ధవటం: కడప--చెన్నై జాతీయ రహదారిలోని ఉప్పరపల్లి గ్రామ పరిధిలో అక్రమంగా చేపడుతున్న షాపింగ్ మాల్ నిర్మాణ పనులను రెవెన్యూ అధికారులు బుధవారం నిలిపివేశారు. సిద్ధవటం మండలం పెద్దపల్లి రెవెన్యూ పరిధిలోని ఉప్పరపల్లి వద్ద సర్వే నంబర్ 936/సాలో అనుమతులు లేకుండా నిర్మాణ పనులు చేపడుతున్నారంటూ స్థానిక టీడీపీ నేత పొట్ట శివకుమార్ మే నెలలో కడప జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై సిద్ధవటం తహసీల్దార్ విజయ్‌కుమార్ బుధవారం స్థలాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు. నిర్మాణానికి సంబంధించిన అన్ని పత్రాలను రెవెన్యూ కార్యాలయంలో సమర్పించాలని, సమగ్ర విచారణ పూర్తయ్యే వరకు నిర్మాణ పనులు చేపట్టరాదని సంబంధిత వ్యక్తికి సూచించారు. కార్యక్రమంలో వీఆర్వో హరికృష్ణ, వీఆర్ఏ వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులు మామిడి సాగుతో అధిక దిగుబడి పొందాలి



ప్రజాభూమి, సిద్ధవటం: రైతులు మామిడి మొక్కల పెంపకం చేపట్టి అధిక దిగుబడులు సాధించాలని అదనపు ప్రాజెక్టు డైరెక్టర్, క్లస్టర్ ఏపీడీ ఆజాద్ సూచించారు. మండలంలోని జ్యోతి గ్రామంలో ఉపాధి హామీ నిధులతో రైతు శనివారపు ప్రసాద్ తన 1.50 ఎకరాల పొలంలో చేపడుతున్న మామిడి మొక్కల పెంపకాన్ని బుధవారం ఆయన పరిశీలించి మొక్కలు నాటారు. రూ.1.14 లక్షల ఉపాధి నిధులతో 104 మామిడి మొక్కలను పెంచుతున్నట్లు తెలిపారు. రైతులు మామిడి తోటల పెంపకంపై ఆసక్తి చూపాలని, దీర్ఘకాలంలో అధిక దిగుబడితో పాటు ఆదాయం పొందేందుకు ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధి ఏపీఓ నరసింహులు, టెక్నికల్ అసిస్టెంట్ యశోదమ్మ, వీసీ శిరీష, ఫీల్డ్ అసిస్టెంట్ యశోద, రైతులు పాల్గొన్నారు.

# ఓటర్ల విచారణకు 244 మంది హాజరు



ప్రజాభూమి, సిద్ధవటం: ఓటర్లకు జారీ చేసిన నోటీసులపై బుధవారం సిద్ధవటం సచివా లయంలో నిర్వహించిన విచారణకు 244 మంది హాజరైనట్లు తహసీల్దార్ విజయ్ కుమార్ తెలిపారు. సిద్ధవటం గ్రామ పంచాయతీ పరిధిలోని ఓటర్లకు విచారణకు హాజరు కావాలని నోటీసులు జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. సిద్ధవటం గ్రామ పంచాయతీకి చెందిన 244 మందితో పాటు బందారుపల్లి, ఎగువపేట గ్రామాలకు చెందిన 386 మంది ఓటర్లను కూడా విచారించినట్లు తెలిపారు. విచారణ సందర్భంగా ఓటర్లు సమర్పించిన సంబంధిత ధ్రువపత్రాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసినట్లు తహసీల్దార్ వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మాధవీలత, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, వీఆర్వోలు, బీఎల్ఓలు పాల్గొన్నారు.

# రైతులకు సరైన సమయంలో నీరు అందిస్తాం

**మార్కెట్ కమిటీలో నూతన గదులను ప్రారంభించిన బీటెక్ రవి**



ప్రజాభూమి,పులివెందుల

రైతులకు సరైన సమయంలో అవసరాన్ని బట్టి నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి అన్నారు. బుధవారం పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గదులను బీటెక్ రవి, వేంపల్లె ఇన్చార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ 28 లక్షల రూపాయల వ్యయంతో గదుల నిర్మాణం పూర్తయిందని, వీటి ద్వారా మార్కెట్ కమిటీకి నెలకు 40 వేల వరకు అద్దె ఆదాయం వస్తుందన్నారు. మార్కెట్‌ను చీనీతో పాటు అరటి పంటకు కూడా విస్తరించేందుకు కలెక్టర్‌తో చర్చిస్తున్నామన్నారు. కాలువల్లో నీటి ప్రవాహం సక్రమంగా ఉండేందుకు చర్యలు తీసుకున్నామని, గాలి వైపరీత్యాలతో అరటి, చీనీ తోటలు దెబ్బతిన్న రైతులకు అండగా ఉంటామన్నారు. ప్రతి పంచాయతీలో గాలి వేగాన్ని కొలిచే మీటర్లు ఏర్పాటు చేసి ఎకరాకు 3 నుంచి 4 లక్షల బీమా వచ్చేలా విధానం రూపొందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, మార్కెట్ యార్డ్ సిబ్బంది, వ్యాపారులు, రైతులు పాల్గొన్నారు.

# బాలికల భద్రతపై అవగాహన

**- ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి- ఎస్సై. శ్రీప్రియ**



ప్రజాభూమి, వేంపల్లె

ఆర్కే వ్యాలీ ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో మహిళా సెల్, ఐసీసీ, ఎన్ఎస్ఎస్ సంయుక్తల ఆధ్వర్యంలో పీయూసీ విద్యార్థినులకు బాలికల భద్రత, స్వీయరక్షణ, ఆత్మవిశ్వాసం, సామాజిక అవగాహనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్కే వ్యాలీ ఎస్సై శ్రీప్రియ బాలికల భద్రత, చట్టపరమైన హక్కులు, అప్రమత్తతపై అవగాహన కల్పించారు. ఎటువంటి పరిస్థితులు ఎదురైనా ధైర్యంగా ఉండాలని, సమస్యలను నిర్భయంగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యార్థినులు తమ భద్రత పట్ల అప్రమత్తంగా ఉండడంతోపాటు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఎస్సై పేర్కొన్నారు. అవసరమైన సందర్భాల్లో చట్టపరమైన సహాయం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. జే. దీప్తి, ఐసీసీ కోఆర్డినేటర్ చల్లా రత్నకుమారి, వార్డెన్లు డా. ప్రభావతి, శంషాద్ బేగం, సెక్యూరిటీ ఆఫీసర్ డా. రుద్ర రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

గురువారం 20 ఆగస్టు 2026


## తొండవాడ అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో గోశాల, అన్నదాన భవనాలకు భూమిపూజ



ప్రజా భూమి ప్రతినిధి చంద్రగిరి
తొండవాడ శ్రీ అగస్త్యేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో బుధవారం పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం 3:30 గంటలకు గోశాల నిర్మాణానికి ఆలయ ధర్మకర్త మొగిలి ఇందుమౌళి రెడ్డి వేద పండితుల సమక్షంలో శంకుస్థాపన, భూమిపూజ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఉదయం 9:30 గంటలకు అన్నదాన భవన నిర్మాణానికి వేద పండితుల ఆధ్వర్యంలో భూమిపూజ నిర్వహించారు. తదుపరి ఉదయం 10 గంటల నుంచి శ్రీ అగస్త్య మహాముని--లోపముద్ర దేవి ఆలయంలో మండల పూజా కార్యక్రమాలను వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్త మొగిలి ఇందుమౌళి రెడ్డితో పాటు తొండవాడ గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆలయంలో గోశాల, అన్నదాన భవన నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టడంపై భక్తులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీ స్వయంభు మొగిలీశ్వర స్వామి దేవస్థానం నందు వరుణ హోమం



ప్రజాభూమి ప్రతినిధి
బంగారు పాళ్యం,
శీయుత కమీషనరు హిందూ దేవాదాయశాఖ విజయవాడ వారి ఆదేశాల మేరకు రాష్ట్రంలో విస్తారంగా వానలు పడాలని, రాష్ట్రం సుభిక్షంగా వుండాలని ఆలయములో వరుణ జపం మరియు వరుణ హోమం నిర్వహించవలసినదిగా ఆదేశించియున్నారు. వారి ఆదేశాల మేరకు ఈరోజు అనగా బుధవారం నాడు చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం మొగిలి గ్రామంలో వెలసిన శ్రీ స్వయంభు మొగిలీశ్వర స్వామి దేవస్థానం నందు వరుణ జపం మరియు వరుణ హోమం నిర్వహించడం జరిగినది. ఆలయము నందు రెండు ప్రధాన కలసములను ఏర్పాటు చేసి వాటికి శాస్త్రోక్తంగా గణపతి పూజ ,వరుణ పూజ అనంతరం నిర్వహించి ఆలయము వెలుపల గల కోనేరు వద్ద ముగ్గురు రుత్వికులు చేత వరుణ జపం కార్యక్రమం చేయడం జరిగినది మరల వరుణ జపం పూర్తి అయిన తరువాత ఆలయము లోపల ఐదుగురు రుత్వికుల చేత వరుణ హోమం, నైవేద్యం పూర్ణాహుతి అనంతరం ప్రతిష్టించిన కలసం తీసుకొని వెళ్ళి స్వామి వారికి అభిషేకం,హారతి నిర్వహించడం జరిగినది. ఈకార్యక్రమములో ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఎం బి విజయకుమార్ , కార్యనిర్వహణాధికారి ఎ. మునిరాజ ఆలయ అర్చకులు గంగాధర్ గురుకుల్, సోము గురుకుల్, పవన్ గురుకుల్, దండపాని గురుకుల్ , కార్తిక్ ,సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మెగ్వాల్ కి తిరుపతి విమానాశ్రయంలో సాదర స్వాగతం పలికిన బిజెపి రాష్ట్ర లీగల్ సెల్ కో కన్వీనర్ కొత్తపల్లి అజయ్ కుమార్



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి
కేంద్రాన్ని న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మెగ్వాల్ ని తిరుపతి విమానాశ్రయము నందు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కో కన్వీనర్ కొత్తపల్లి అజయ్ కుమార్, మరియు మరి కొంతమంది న్యాయవాదులు సాదరంగా ఆహ్వానించి దృశ్యాలువతో సత్కరించడం జరిగినది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రితో అజయ్ కుమార్ కొద్దిసేపు సమావేశమై రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రజలకు న్యాయపరమైన అవగాహన కల్పించేందుకు పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ముఖ్యంగా సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేలా న్యాయ అవగాహన శిబిరాలు, యువతకు చట్టాలపై అవగాహన కార్యక్రమాలు, మహిళలు, విద్యార్థులు, బలహీన వర్గాలకు న్యాయపరమైన హక్కులపై అవగాహన కల్పించే కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. అలాగే రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా లీగల్ సెల్‌ను మరింత క్రియాశీలంగా తీర్చిదిద్దడం, న్యాయవాదులను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడం, ప్రజా సమస్యలను చట్టపరమైన కోణంలో అధ్యయనం చేసి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం వంటి అంశాలపై చర్చ జరిగినట్లు తెలిపారు. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ పార్టీ బలోపేతానికి, ప్రజలకు న్యాయ సహాయం మరియు చట్టాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించినట్లు అజయ్ కుమార్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో న్యాయవాదులు, లీగల్ సెల్ కీలక పాత్ర పోషించేలా భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి , మరియు అజయ్ కుమార్ నేషనల్ సాంస్క్రిట్ యూనివర్సిటీ నందు జరిగిన ఉత్కర్ష మహోత్సవ నందు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది. అలాగే కేంద్ర న్యాయశాఖ మంత్రి తిరుపతి పర్యటన విజయవంతం కావాలని కోరుకోవడం జరిగినది.

## దృష్టిలోపం ఉన్నవారికి కంటి అద్దాలు పంపిణీ

### చికెన్ పాక్స్ సోకకుండా హోమియో మందులు పంపిణీ

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు
గూడూరు పట్టణంలోని బాలాజీ నగర్ అంగనవాడి కేంద్రంలో బుధవారం కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన ఎం వి రావు ఫౌండేషన్ సౌజన్యంతో దృష్టిలోపం ఉన్నవారికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. గత రెండు రోజుల క్రితం బాలాజీ నగర్ లోని ఓ కళాశాలలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించి అందులో దృష్టిలోపం ఉన్నవారికి వారికి అవసరమైన దృష్టిలోపు కలిగిన నాణ్యమైన కంటి అద్దాలను అందజేశారు. అదేవిధంగా చికెన్ ఫాక్స్ అమ్మవారు లాంటి వ్యాధులు చూపకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా వ్యాధులు ప్రబలకుండా ఆ వ్యాధి నివారణకు గాను హోమియో మందులను ఎం వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ ఆ ప్రాంత వాసులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలామోహన్ కృష్ణ, కార్యదర్శి ఎం విజయలక్ష్మి, అంగన్వాడీ సిబ్బంది దృష్టిలోపం ఉన్నవారు విద్యార్థులు పాల్గొన్నారు.



## స్వర్ణముఖి నదిలో క్షుద్ర పూజలు నిర్వహించారనే సోషల్ మీడియా కథనంపై వాస్తవ పరిస్థితి



ప్రజాభూమి ప్రతినిధి (నాయుడుపేట)
నాయుడుపేట పట్టణంలోని బీడీ కాలనీ సమీపంలో గల స్వర్ణముఖి నదిలో 17-08-2026 రాత్రి సుమారు 10:00 గంటల సమయంలో క్షుద్ర పూజలు నిర్వహించారని, దీనివల్ల ప్రజల్లో ఆందోళన కలిగించే విధంగా కొన్ని సోషల్ మీడియా వేదికల్లో ప్రచారం జరుగుతున్న విషయం పోలీసుల దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో నాయుడుపేట పట్టణ పోలీసులు వెంటనే స్పందించి, సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న సమాచారంపై సమగ్రంగా విచారణ నిర్వహించారు.

**విచారణలో వెల్లడైన వాస్తవ వివరాలు ఈ విధంగా ఉన్నాయి:**

చెన్నై, రెడ్‌హిల్స్ ప్రాంతానికి చెందిన చిన్నదొరై గణశేఖర్, వయస్సు సుమారు 60 సంవత్సరాలు, కొంతకాలంగా కిడ్నీ సంబంధిత అనారోగ్య సమస్యలతో పాటు మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు విచారణలో తెలిసింది. అతని భార్య పేరు పద్మావతి. పద్మావతికి నాయుడుపేట ప్రాంతంలో బంధువులు ఉండటంతో, ఆమె భర్తకు ఉన్న అనారోగ్య సమస్యలు నయమవుతాయనే మూఢనమ్మకంతో, సదరు బంధువుల సూచన మేరకు నాయుడుపేట అగ్రహారం ప్రాంతానికి చెందిన కటకం ముత్యాలయ్య అనే వ్యక్తి ద్వారా స్వర్ణముఖి నది వద్ద దిష్టి పూజ నిర్వహించినట్లు విచారణలో వెల్లడైంది. ఈ కార్యక్రమంలో భాగంగా దిష్టి తీసే సమయంలో ఒక బొమ్మ/ఆకారం గీసి పూజా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిసింది. అయితే సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్న విధంగా ఇది క్షుద్ర పూజలు నిర్వహించిన సంఘటనగా నిర్ధారించబడలేదు. పూజా కార్యక్రమం అనంతరం చిన్నదొరై గణశేఖర్ అస్వస్థతకు గురికావడంతో, అతని ఆరోగ్య పరిస్థితిపై కూడా విచారణ చేపట్టగా, ఆయనకు ఇప్పటికే కిడ్నీ సంబంధిత అనారోగ్య సమస్యలు ఉన్నట్లు తెలిసింది. అందువల్ల ఆయన అస్వస్థతకు గురైన విషయాన్ని క్షుద్ర పూజలతో ముడిపెట్టి సోషల్ మీడియాలో ప్రచారం చేయడం వాస్తవ పరిస్థితులకు భిన్నంగా ఉందని పోలీసుల విచారణలో వెల్లడైంది. కావున నాయుడుపేట పట్టణం మరియు మండల పరిధిలోని ప్రజలు ఈ విషయంపై ఎటువంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదు. సోషల్ మీడియాలో వస్తున్న అసత్య లేదా నిర్ధారణ కాని సమాచారాన్ని నమ్మకుండా, వాస్తవ పరిస్థితులను మాత్రమే విశ్వసించాలని పోలీసులు ప్రజలకు సూచిస్తున్నారు. అలాగే, ఇటువంటి సంఘటనలు ఏవైనా ప్రజల దృష్టికి వచ్చినప్పుడు వాటిని సోషల్ మీడియాలో ప్రచారం చేయడం లేదా వదంతులను వ్యాప్తి చేయడం కాకుండా, వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు లేదా పోలీసు సిబ్బందికి సమా చారం అందించాలని కోరడమైనది. ప్రజల భద్రత ,శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరిస్తూ, ధృవీకరించని సమాచారాన్ని ఇతరులకు పంప కుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరడమైనది.

మీడియా మిత్రులకు ప్రత్యేక విజ్ఞప్తి: ప్రజల్లో భయాందోళనలు కలిగించే అవకాశం ఉన్న ఇటువంటి సున్నితమైన అంశాలను ప్రచురించే ముందు సంబంధిత పోలీసు అధికారుల వద్ద వాస్తవాలను నిర్ధారించుకోవాలని కోరడమైనది. నిర్ధారణ కాని సమాచారం, వదంతులు లేదా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న కథనాలను యథాతథంగా ప్రచారం చేయకుండా ప్రజలకు వాస్తవ పరిస్థితులను తెలియజేయడానికి సహకరించాలని నాయుడుపేట పోలీస్ శాఖ కోరడమైనది.

## బిసిలకు స్థానిక సంస్థలలో 34శాతం రిజర్వేషన్ లు కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం చారిత్రాత్మకం

**... టిడిపి తోనే అన్ని రంగాలలో బిసిల అభివృద్ధి కి బాటలు ... - తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి , సీనియర్ బీసీ నేత బిల్లు చెంచురామయ్య ..**




ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,
ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు (బీసీ) 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న చరిత్రాత్మక నిర్ణయం పట్ల సీఎం ఎన్. చంద్రబాబు నాయుడికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి , సీనియర్ బీసీ నేత బిల్లు చెంచురామయ్య కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ స్థానిక సంస్థల్లో 34%, పట్టణ స్థానిక సంస్థల్లో 33.33% రిజర్వేషన్లను పునరుద్ధరిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ గ్రామీణ స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు.పట్టణ స్థానిక సంస్థల్లో 33.33 శాతం రిజర్వేషన్లు,నామినేటెడ్ పోస్టుల్లోనూ బీసీలకు 34% ప్రాధాన్యం,చట్టసభల్లో బీసీలకు 33% రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో తీర్మానం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో బిసిల అభ్యున్నతికి శాశ్వతమైన బాటలు వేశాయన్నారు. ఇప్పుడు ఒకే ఒక్క నినాదం వినిపిస్తోందని అదే స్థానిక సంస్థల్లో బీసీల సంపూర్ణ రాజకీయ హక్కుల సాధన తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యం" అని చాటుతోందన్నారు. ఒక రాష్ట్ర ప్రగతికి స్థానిక స్వపరిపాలన ఎంత కీలకమో, ఆ పరిపాలనలో అత్యధిక జనాభా కలిగిన వెనుకబడిన తరగతులకు సరైన ప్రాతినిధ్యం దక్కడం అంతే ముఖ్యమనే సంకల్పం తో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆచరణలో అమలు చేస్తున్న హామీ హర్షదాయకం అని చెంచురామయ్య అన్నారు. 2019-24 మధ్య ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో 24 శాతానికి కుంచించుకుపోయిన బీసీల రిజర్వేషన్లను తిరిగి భారీగా పెంచుతూ కూటమి ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్ర కేబినెట్ తాజా సమావేశంలో గ్రామీణ స్థానిక సంస్థల్లో 34 శాతం, పట్టణ స్థానిక సంస్థల్లో 33 శాతం రిజర్వేషన్లు బీసీలకు కేటాయిస్తూ ఆమోదముద్ర వేయడం బిసి వర్గాల్లో అవధులు లేని ఆనందానికి దోహద పడిందన్నారు. రాష్ట్ర జనాభాలో సగానికి పైగా వాటా ముఖ్యమంత్రి నిర్ణయం తో బీసీలకు దక్కుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ సమాజానికి వెనుకబడిన తరగతులే వెన్నుముక అనే దూర దృష్టితో ముఖ్యమంత్రి చంద్రబాబు విజనరీ సీఎంగా చరిత్రలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు.రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు కేవలం ఓటర్లు మాత్రమే కాదు.. ఈ రాష్ట్ర ఆర్థిక, సామాజిక ప్రగతిని శాసించే శక్తులు అని చాటి చెప్పిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు కే దక్కుతుందన్నారు.గ్రామీణ ఆర్థిక వ్యవస్థ నుంచి పట్టణాల అభివృద్ధి వరకు ప్రతిచోటా బిసి ల శ్రమ, భాగస్వామ్యం దాగి ఉన్నాయనే సత్యాన్ని తెలుగుదేశం గుర్తించిందన్నారు. రాజకీయంగా కూడా స్థానిక సంస్థలైన గ్రామ పంచాయతీలు, మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తులు, మున్సిపాలిటీలలో బీసీల ప్రాతినిధ్యం అనేది రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి అత్యంత కీలకంకాబోతుందన్నారు. దశాబ్దాలుగా స్థానిక సంస్థల్లో లభిస్తున్న రిజర్వేషన్ల వల్లే ఎందరో సామాన్య బీసీ నాయకులు సర్పంచులుగా, ఎంపీటీసీలుగా, జెడ్పీటీసీలుగా ఎదిగి, రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారు. అలాంటి వారికి అయిదేళ్ల జగన్ పాలనలో ఊహించని నష్టం జరిగిందన్నారు. రాష్ట్రంలో మొట్ట మొదట బిసి లకు తెలుగుదేశం హయాంలోనే స్వర్గీయ ఎన్ టి ఆర్ అమలు చేశారన్నారు.నిజానికి మొదట్నుంచీ కూడా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మొదటిసారిగా 1987లో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించారన్నారు. గ్రామీణ స్థానిక సంస్థల్లో 20శాతం, పట్టణ స్థానిక సంస్థల్లో 24శాతం మేరకు ఈ కోటాను అమలు చేశారన్నారు. తర్వాత 1995-1999 మధ్య చంద్రబాబు హయాంలో మొత్తంగా 34 శాతానికి పెంచారన్నారు. 2001లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలుపెంచిన 34 శాతం బీసీ రిజర్వేషన్లతోనే జరిగాయని చెంచు రామయ్య గుర్తు చేశారు. "భారతదేశ జనాభాలో 50 శాతం ఉన్నప్పటికీ వెనుకబడిన తరగతుల వారు విద్య, వ్యాపారం, రాజకీయ రంగాలలో తగిన ప్రాతినిధ్యం లేక ఇప్పటికీ అట్టడుగున ఉండిపోయారన్నారు. స్థానిక సంస్థలలో వీరికి 25 శాతం రిజర్వేషన్‌ను ప్రవేశపెట్టిన మొదటి నాయకుడు నందమూరి తారక రామారావు అన్నారు. ఆ తర్వాత, ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారా చంద్రబాబు నాయుడు ఈ కోటాను 34 శాతానికి పెంచారన్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో ఇది ఒక మంచి అవకాశమని నమ్మించి రిజర్వేషన్‌ను 30 శాతం నుంచి 10 శాతానికి తగ్గించడం ద్వారా మేము ఈ ప్రయోజనంలో గణనీయమైన భాగాన్ని కోల్పోయాం" అన్నారు. జగన్ చేసిన నష్టానికి కూటమి చికిత్స చేసిందన్నారు.అయితే తర్వాత సుప్రీంకోర్టు మార్గదర్శకాలను కారణంగా చూపిస్తూ జగన్ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లను 34% నుంచి ఏకంగా 24% కి తగ్గించింది. అంటే పదిశాతం వాటాకు కోత పెట్టారన్నారు. ఈ ఒక్క నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా బీసీలు ఏకంగా 16 వేల స్థానిక సంస్థల పదవులను కోల్పోయి తీవ్ర రాజకీయ అన్యాయానికి గురయ్యారు. సుప్రీం కోర్టు నిబంధనల ప్రకారం 50శాతం పరిమితిని దాటి రిజర్వేషన్లు ఇవ్వాలంటే ట్రిపుల్ టెస్ట్ ప్రమాణాల్ని పాటించాలి అంటే ప్రత్యేకమైన కమిషన్ ఏర్పాటు చేసి స్పష్టమైన డేటా సేకరించాల్సి ఉండగా అందుకు సంబంధించిన న్యాయపరమైన, పాలనా పరమైన అంశాల్ని ముందుకు తీసుకుని వెళ్లడంలో చొరవ చూపని నాటి వైఎస్సార్సీపీ ప్రభుత్వం బీసీల వాటాను మాత్రం తగ్గించి అప్పటికి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి ఊరుకుందన్నారు.నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్ ల అమలుకు కృషి చేయడం పట్ల బిసి వర్గాలు రుణ పడి ఉంటాయన్నారు.

## అక్రమాలకు పాల్పడుతున్న సర్వేయర్‌పై చర్యలు చేపట్టాలి- సీపీఐ నాయకులు డిమాండ్




ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,
గూడూరు మండలంలో పలు రికార్డులు తారుమారు చేసి అక్రమాలకు పాల్పడుతున్న గూడూరు మండల సర్వేయర్ విశ్వనాథం పై చర్యలు చేపట్టాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట సీపీఐ నాయకులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ సీనియర్ నాయకులు సివిఆర్ కుమార్ మాట్లాడుతూ గూడూరు పట్టణంలోని పడమర గూడూరు సర్వే నెంబర్. 520 సబ్ డివిజన్‌లో జి. లైన్, ఎఫ్. లైన్ కొలతలు మార్చి సర్వే రికార్డులు టాంపరింగ్ కు పాల్పడిన అవినీతి అనకొండ గూడూరు మండల సర్వేయర్ విశ్వనాథం పై క్రిమినల్ కేసులు నమోదు చేసి, శాశ్వతంగా ఉద్యోగం నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. రిజిస్ట్రేషన్ భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారికి లబ్ధి చేకూరేలా రికార్డులు తారుమారు చేశారు అన్నారు. సర్వే నెంబర్ 520 య 2.66ట్లు భూమి మాత్రమే కల్గి ఉన్న పద్మ ప్రసన్న రెడ్డి భూమి 2.67 ట్లుగా ఎఫ్.ఎం.బి లో నమోదు చేశారన్నారు. అదనంగా 3 సెంట్లు చిట్టెటి అమరావతికి సంబంధించిన భూమిని తగ్గించి రియల్ ఎస్టేట్ వ్యాపారి నువ్వురు పద్మ ప్రసన్న రెడ్డికి లబ్ధి చేకూర్చారన్నారు. 90 సెంట్లు భూమిని 0.87 సెంట్లుగా భూమిని రికార్డుల్లో నమోదు చేయడం జరిగిందన్నారు. రెవిన్యూ రికార్డులు తారుమారు చేసిన సర్వేయర్ పై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మండల సర్వేయర్ విశ్వనాథంపై క్రిమినల్ చర్యలు నమోదు చేసి, ఉద్యోగం నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి శశి కుమార్, పట్టణ కన్వీనర్ సునీల్ మాట్లాడుతూ రెవెన్యూ రికార్డులు తారుమారు చేసి, అవినీతికి పాల్పడిన సర్వేయర్ విశ్వనాథం ను ఉద్యోగం నుండి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. సబ్ డివిజన్ చేసే సమయంలో 1, అడంగల్‌ను పరిశీలించకుండా సర్వేయర్ తన విధులను దుర్వినియోగం చేస్తున్నారన్నారు. రికార్డులను తారుమారు చేసిన సర్వేయర్‌ను వెంటనే ఉద్యోగం నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీవో అరుణకుమారికి వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏ. ఐ.టి. యు.సి జిల్లా అధ్యక్షులు నారాయణ , చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి

### కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా చిత్తూరు ప్రజలకు 24/7 రక్షణ



ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు
ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ మరియు నేరాల నివారణ కోసం అత్యాధునిక సాంకేతిక పద్ధతులతో ఏర్పాటుచేసిన ఈ సెంటర్ ను జిల్లా ఎస్పీ బుధవారం సందర్శించారు. సెంటర్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల నియంత్రణ వ్యవస్థ, ట్రాఫిక్ మానిటరింగ్ వ్యవస్థ, అలాగే ఎమర్జెన్సీ రెస్పాన్స్ మెకానిజం వంటి అంశాలను పరిశీలించారు. సెంటర్ నెట్‌వర్క్‌కు అనుసంధానించబడిన నగరంలోని ముఖ్య కూడళ్లలో ఉన్న సీసీ కెమెరాల దృశ్యాలను లైవ్‌గా పరిశీలించి, వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలు మరియు బాలికల రక్షణ కోసం రూపొందించిన శక్తి యాప్‌లో అత్యవసర సమయంలో సంకేతం ద్వారా ఫిర్యాదులు అందిన వెంటనే కంట్రోల్ సెంటర్ సిబ్బంది పనితీరును పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. శక్తి యాప్‌లో




అందించే SOS సంకేతం, మహిళలు, బాలికలకు రక్షణ కవచంగా పరిగణించవచ్చు. SOS సంకేతం అందగానే, సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం చేరి, మహిళలు లేదా బాలికలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఎస్పీ గారు సూచించారు. డయల్ 112 విభాగాన్ని పరిశీలించిన ఎస్పీ, ఇది ప్రజలకు అత్యవసర పోలీసు, వైద్య, అగ్నిమాపక సేవలను అందించే అత్యంత కీలకమైన నంబర్ అని అన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో పనిచేసే సిబ్బంది, డయల్ 112 సిబ్బంది, మరియు గస్తీ వాహన సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, ప్రతి కాల్ కూడా ఒక ప్రాణాంతక పరిస్థితిని సూచించవచ్చని చెప్పారు. అందుకే, కాల్ వచ్చిన వెంటనే త్వరితగతిన స్పందించడం అత్యంత అవసరం. స్పందన సమయాన్ని తగ్గించి, బాధితులకు తక్షణ సహాయం అందించడం, నేరాలను అరికట్టడం, ప్రజలలో భద్రత పట్ల నమ్మకం పెంచడం అనేది ముఖ్యమైన లక్ష్యం. ప్రతి క్షణం విలువైనదిగా భావించి, 112 కాల్‌లకు సరైన సమాధానం ఇవ్వడం, పెట్రోలింగ్ వాహనాలు వేగంగా సంఘటన స్థలానికి చేరుకోవడం, పోలీసుల బాధ్యతని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ఇన్స్పెక్టర్ వేణు గోపాల్, ఎస్.ఐ. మోబీన్ తాజ్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాభూమి



# ఏపీ టిట్కో అపార్ట్మెంట్ ప్రజలకు పొంచి ఉన్న ప్రమాదం

- చెట్టును తొలగించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న విద్యుత్ శాఖ, మున్సిపల్ శాఖ అధికారులు...
- వర్షాకాలంలో ముప్పు పొంచి ఉందంటున్న స్థానికులు..
- విద్యుత్ తీగలపై చెట్టు కొమ్మలు, చెట్టును తొలగించండి- ప్రమాదాన్ని నివారించండి...
- విద్యుత్ లైన్లపై పడే ప్రమాదం.. అధికారుల తక్షణ చర్యలకు స్థానికుల విజ్ఞప్తి...




ప్రజా భూమి ప్రతినిధి గూడూరు

నెల్లూరు జిల్లా గూడూరు పట్టణం గాంధీనగర్ ప్రాంతంలో ఉన్న ఏపీ టిట్కో అపార్ట్మెంట్స్ గృహాలు సముదాయంలో విద్యుత్ లైన్లపై చెట్లు కూలే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పార్కు సమీపంలో ఎప్పుడు కూడా ప్రజలు, పిల్లలు, పెద్దలు నిత్యం తిరుగుతూనే ఉంటారు గృహాల మధ్యలో ఉన్న చెట్టు కొమ్మలు విద్యుత్ వైర్లను తాకుతున్నాయి, గాలి వీచినప్పుడు మరియు వర్షాల సమయంలో చెట్ల కొమ్మలు విద్యుత్ వైర్లను తాకడం వల్ల మంటలు ఏర్పడుతున్నాయి.అని దానివల్ల ప్రమాదం పొంచి ఉందని చెబుతున్నారు.. వర్షాకాలంలో బలమైన గాలులు, వర్షాలకు చెట్లు లేదా భారీ కొమ్మలు విద్యుత్ లైన్లపై విరిగిపడే అవకాశం ఉందని స్థానికులు తెలిపారు. అదే జరిగితే విద్యుత్ అంతరాయంతో పాటు విద్యుత్ షాక్ ప్రమాదం కూడా తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.. గతంలో విద్యుత్ తీగలపై ఉండే చెట్టు కొమ్మలు విద్యుత్ శాఖ వారే తొలగించేవారు ఎవరో ఒకరు పచ్చని చెట్టు నరికి వేస్తున్నారని నేపథ్యంలో మునిసిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేయగా అప్పటి కమిషనర్ విద్యుత్ శాఖ అధికారులకు చెట్లు నరకవద్దు అని ఆదేశాలు ఇచ్చారు అప్పటినుండి చెట్లు విపరీతంగా పెరిగిపోయి విద్యుత్ తీగలపై పడిపోవడంతో విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడడమే కాకుండా ప్రజలకు కూడా ప్రమాదం జరిగే అవకాశం ఉన్నప్పటికీ ప్రమాదం జరిగే వరకు వేచి చూడకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు ముందుగా విద్యుత్ సరఫరాను నిలిపివేసి, సంబంధిత శాఖల సిబ్బంది సహకారంతో చెట్టు కొమ్మలను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ శాఖ సిబ్బంది సమన్వయంతో ప్రమాదకరంగా ఉన్న చెట్టును తొలగించి ముప్పును నివారించాలని స్థానికులు డిమాండ్ చేశారు. ప్రమాదం జరిగే ముందు అధికారులు స్పందించి చెట్టును తొలగించాలని, అపార్ట్మెంట్ ప్రజలు విద్యార్థులు, స్థానికుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని వారు కోరారు.

# స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాలను పకడ్బందీగా చేపట్టాలి

## కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా ఆదేశాలు

## జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు 622 గ్రామ పంచాయతీలు, 5,914 వార్డులలో పకడ్బందీ ఏర్పాట్లు-: జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:: రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను స్వేచ్ఛాయుతంగా, నిష్పాక్షికంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని జిల్లాల కలెక్టర్లు సమగ్ర ముందస్తు ప్రణాళికతో ఎన్నికల సన్నాహాలను చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా ఆదేశించారు. బుధవారం విజయవాడ నుండి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, ఎన్నికల సన్నాహాలు, ఓటర్ల జాబితాలు, పోలింగ్ స్టేషన్ల ఏర్పాట్లు, ఎన్నికల సామగ్రి సమీకరణ, సిబ్బంది, భద్రతా ఏర్పాట్లు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం తదితర అంశాలపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఎన్నికల నిర్వహణ అత్యంత సమయపరిమితితో కూడుకున్న బాధ్యతాయుతమైన ప్రక్రియ అని, చివరి నిమిషంలో సమస్యలు తలెత్తకుండా ప్రతి అంశానికి ముందుగానే కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. బ్యాలెట్ పేపర్లు, ఎన్నికల సామగ్రి, ఎంపీటీసీ--జెడ్పీటీసీ ఫారాలు, బుక్‌లెట్లు, శిక్షణ తదితర ముందస్తు ప్రక్రియలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎన్నికల నిర్వహణలో సమర్థవంతంగా వినియోగించుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ఎలక్షన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ద్వారా ఓటర్ల జాబితాలు, పోలింగ్ స్టేషన్లు, స్వీప్ కార్యక్రమాలు, పరిశీలకుల నియామకం, నామినేషన్లు, నోటీసులు తదితర ఎన్నికల ప్రక్రియలను సమర్థవంతంగా పర్యవేక్షించాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలు, సూచనలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించాలన్నారు. ఎన్నికల నిర్వహణలో నిబంధనలను కచ్చితంగా పాటించాలని, ప్రతి నిర్ణయం పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా ఉండేలా అధికారులు వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఎన్నికల విధుల్లో నిష్పాక్షికత అత్యంత కీలకమని, ఏ అభ్యర్థి లేదా వర్గానికి అనుకూలంగా వ్యవహరించారనే అనుమానం కూడా రాకుండా అధికారులు తమ విధులను నిర్వర్తించాలన్నారు. ఫిర్యాదులు వచ్చినప్పుడు నిబంధనలు, అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించి నిష్పాక్షికంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తులో న్యాయపరమైన పరిశీలనకు లోనయ్యే అవకాశం ఉన్నందున, ప్రతి దశలో రికార్డులను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ముఖ్యంగా గ్రామ పంచాయతీ, మండల స్థాయిలో తీసుకునే నిర్ణయాలు నిబంధనలకు అనుగుణంగా ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సూచించారు. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు సమన్వయంతో పనిచేసి సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ఓటరు ఎలాంటి భయం, ఒత్తిడి లేకుండా తన ఓటు హక్కును వినియోగించుకునే వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత ఎన్నికల యంత్రాంగంపై ఉందన్నారు. పట్టణ స్థానిక సంస్థలు, జెడ్పీటీసీ--ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నిర్దేశించిన సమయపట్టిక ప్రకారం ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలను రెండు దశల్లో నిర్వహించే అంశాన్ని దృష్టిలో ఉంచుకుని అవసరమైన సిబ్బంది, ఎన్నికల సామగ్రి, రవాణా, భద్రత తదితర అంశాలపై ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఓటర్ల జాబితాల తయారీ, ప్రచురణ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని, కొత్త మండలాలు, జిల్లా పరిషత్‌లు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల పునర్వ్యవస్థీకరణకు అనుగుణంగా జాబితాలను సిద్ధం చేయాలని అన్నారు. పట్టణ స్థానిక సంస్థల ఓటర్ల జాబితాల ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, అనంతరం పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు ప్రక్రియను చేపట్టాలని ఆదేశించారు. పోలింగ్ స్టేషన్ల పునర్వ్యవస్థీకరణ, ప్రచురణ ప్రక్రియను కూడా నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో అష్యూర్డ్ మినిమమ్ ఫెసిలిటీస్ అందుబాటులో ఉండేలా ముందుగానే పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణ తీరును వివరించిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లాలో 622 గ్రామ పంచాయతీలు, 5,914 వార్డులు, నాలుగు పట్టణ స్థానిక సంస్థలు ఉన్నాయని తెలిపారు. పలమనేరు, నగరి, చిత్తూరు, కుప్పం మున్సిపాలిటీల్లో కూడా ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను సమన్వయంతో చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని పోలింగ్ స్టేషన్లను క్షేత్రస్థాయిలో ఫీల్డ్ సిబ్బంది నేరుగా సందర్శించి తనిఖీ చేస్తున్నారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, లోపాలు, అవసరమైన మార్పులను గుర్తించి, వాటి ఆధారంగా మ్యాపింగ్ ప్రక్రియను కొనసాగిస్తున్నట్లు వివరించారు. పోలింగ్ స్టేషన్ల తనిఖీ ప్రక్రియను నిర్దేశిత సమయానికి పూర్తి చేసేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అదేవిధంగా ఓటర్ల తనిఖీ ప్రక్రియను కులాల వారీగా చేపడుతున్నామని, ఈ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని చెప్పారు. క్షేత్రస్థాయిలో ఓటర్ల వివరాలను సమగ్రంగా పరిశీలించి, అవసరమైన సవరణలు, మార్పులను నిబంధనల ప్రకారం చేపడుతున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు వివరించారు. జిల్లాలో ఎన్నికలకు సంబంధించి ప్రస్తుతం ఎలాంటి కోర్టు కేసుల సమస్యలు లేవని, ఎన్నికల ప్రక్రియను కొనసాగించేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి న్యాయపరమైన సమస్యలకు అవకాశం లేకుండా ఎన్నికల నిబంధనలు, కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి డైరెక్ట్ పోల్స్, బ్యాలెట్ బాక్సులకు సంబంధించి కొంతమేర సిబ్బంది, ఇతర వనరుల కొరత ఉన్నట్లు గుర్తించామని, ఈ వివరాలను ఇప్పటికే పంచాయతీరాజ్ కమిషనర్‌కు సమర్పించినట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు వివరించారు. అవసరమైన వనరులను సమకూర్చుకునేందుకు సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఇచ్చిన సూచనలు, అందజేసిన సమాచారాన్ని తూచా తప్పకుండా అమలు చేస్తున్నామని చెప్పారు. పట్టణ స్థానిక సంస్థల్లో ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను కూడా ముందుగానే పూర్తి చేస్తున్నట్లు వివరించారు. క్షేత్రస్థాయిలో గుర్తించిన లోపాలు, గ్యాప్‌లను ఎప్పటికప్పుడు గుర్తించి వాటిని పూరించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్లు, ఎన్నికల సిబ్బందికి అవసరమైన కనీస సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ముందస్తు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు చేస్తున్నామని, నిర్దేశిత గడువులోగా అన్ని ప్రక్రియలను పూర్తి చేసి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను స్వేచ్ఛాయుతంగా, నిష్పాక్షికంగా, ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.ఓటర్లు, పోలింగ్ సిబ్బందికి అవసరమైన కనీస సౌకర్యాలు, తాగునీరు, విద్యుత్, ర్యాంపులు, ఇతర మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు. .వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్ఓ మోహన్ కుమార్, జెడ్పీ సీఈఓ రవి కుమార్ నాయుడు, డీపీఓ సుధాకర్, డీఎల్‌పీఓ సురేష్ బాబు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల ఆరోగ్యం, నివారణాత్మక వైద్య సంరక్షణకు అమర రాజా ప్రాధాన్యత




ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

తిరుపతి, ఆగస్టు 19, 2026: ఉద్యోగుల ఆరోగ్యం, సంక్షేమం మరియు నివారణాత్మక వైద్య సంరక్షణకు మరింత ప్రాధాన్యతనిస్తూ అమర రాజా సంస్థ వార్షిక వైద్య పరీక్షల కార్యక్రమాన్ని బుధవారం, ఆగస్టు 19న అమర హాస్పిటల్ భాగస్వామ్యంతో ఘనంగా ప్రారంభించింది. ఈ ఏడాది వార్షిక వైద్య పరీక్షల్లో భాగంగా తొలిసారిగా 45 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న ఉద్యోగులకు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలను ప్రవేశపెట్టారు. ఉద్యోగుల్లో ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి, అవసరమైన వైద్య సహాయాన్ని సకాలంలో అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన అంశంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రారంభోత్సవంలో డా. ప్రసాద్ గౌరినేని, చైర్మన్, అమర హాస్పిటల్; డా. రామాదేవి గౌరినేని, మేనేజింగ్ డైరెక్టర్, అమర హాస్పిటల్; శ్రీమతి భాగ్యలక్ష్మి, సీవోవో, అమర హాస్పిటల్; ప్రశాంత్ తివారీ, సీఎస్ఓ, అమర రాజా; డా. చంద్రబాబు, చీఫ్ మెడికల్ ఆఫీసర్, అమర రాజా; శ్రీ నళిని కుమార్, హెడ్ -- షేర్డ్ సర్వీసెస్, అమర రాజా; శ్రీరామ్ ఎస్‌వీ, సీఈఓ- మంగళ్ ఇండస్ట్రీస్; శ్రీరామ్ వై., బిజినెస్ హెడ్ -- గల్లా ఫుడ్స్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. ప్రసాద్ గౌరినేని, డా. రామాదేవి గౌరినేని ఉద్యోగుల ఆరోగ్యం, సంక్షేమం యొక్క ప్రాధాన్యతను వివరించారు. ప్రతి ఉద్యోగి ఆరోగ్యంగా ఉండటం వ్యక్తిగత సంక్షేమానికే కాకుండా, సురక్షితమైన, ఉత్పాదకమైన మరియు సుస్థిరమైన సంస్థ నిర్మాణానికి ఎంతో కీలకమని పేర్కొన్నారు. వార్షిక వైద్య పరీక్షలు -- 2026లో మరో ముఖ్యమైన అంశంగా 'వైటాలిటీ ఇండెక్స్'ను ప్రవేశపెట్టారు. దీని ద్వారా ఉద్యోగులు తమ ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని మరింత మెరుగ్గా అర్థం చేసుకోవడంతో పాటు, గతంలో నిర్వహించిన ఆరోగ్య పరీక్షల ఫలితాలతో ప్రస్తుత ఫలితాలను పోల్చుకుని తమ ఆరోగ్య పురోగతిని తెలుసుకునే అవకాశం కలుగుతుంది. వార్షిక వైద్య పరీక్షలు -- 2026లో దేశవ్యాప్తంగా సుమారు 24,020 మంది ఉద్యోగులు వైద్య పరీక్షలకు అర్హులు కాగా, ఈ కార్యక్రమం సంస్థకు చెందిన ఐదు తయారీ కేంద్రాల్లో నిర్వహించబడుతోంది. అమర హాస్పిటల్, అమర రాజా సంస్థల సమన్వయంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో నివారణాత్మక వైద్య సంరక్షణ, ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించడం మరియు ఆరోగ్యవంతమైన ఉద్యోగ బృందాన్ని నిర్మించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఉద్యోగుల ఆరోగ్యం కేవలం వైద్యపరమైన ప్రాధాన్యత మాత్రమే కాకుండా. సంస్థకు అత్యంత కీలకమైన ప్రాధాన్యత అని అమర రాజా నిబద్ధతను వార్షిక వైద్య పరీక్షల ద్వారా -- 2026 కార్యక్రమం మరోసారి నిరూపించారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ పై కఠిన చర్యలు తప్పవు. ఇద్దరు నిందితులకు 10000 జరిమానా




ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట.

- డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు -- ఇద్దరు నిందితులకు రూ.10 వేల చొప్పున జరిమానా. జరిమానాతో పాటు ఆరు రోజుల కమ్యూనిటీ సర్వీస్ విధించిన న్యాయస్థానం. రేణిగుంట ఆర్టీసీ బస్టాండ్, బజార్ వీధి పరిసరాల్లో పరిశుభ్రత పనులు. మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవు: జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., అన్నారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., ఆధ్వర్యంలో జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిబంధనల అమలు, ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో రేణిగుంట పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన రెండు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ కోర్టు, తిరుపతి తీర్పు వెలువరించింది.మద్యం సేవించి ద్విచక్ర వాహనాలు నడిపిన ఎం. రవినాయక్ (25), అనంతపురం బస్టాండ్ సమీపంలోని ఎస్టీ కాలనీ, మరియు కె. బాలసుబ్రహ్మణ్యం (52), వడమాల పేటలను దోషులుగా నిర్ధారించిన న్యాయస్థానం, ఒక్కొక్కరికి రూ.10,000/- చొప్పున జరిమానా విధించిన కోర్టు. అదనంగా, బి, ఎన్ ,ఎస్ ఎస్సెక్షన్ 23 ప్రకారం ఆరు రోజుల కమ్యూనిటీ సర్వీస్ చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. ఈ మేరకు 19-08-2026 నుండి 24-08-2026 వరకు రేణిగుంట ఆర్టీసీ బస్టాండ్, బజార్ వీధి మరియు పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత, నిర్వహణ పనులు చేపట్టాలని ఆదేశించింది. ఈ పనులను రేణిగుంట పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ పర్యవేక్షించడంతో పాటు, కమ్యూనిటీ సర్వీస్ పూర్తయిన అనంతరం ఫొటోలతో కూడిన నివేదికను 25-08-2026 ఉదయం 10:30 గంటలలోపు న్యాయస్థానానికి సమర్పించాలి.ప్రజలందరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖకు సహకరించాలనిఎస్పీ కోరారు.

# బీసీలకు అండగా తెలుగుదేశం పార్టీ



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

చిల్లకూరు మండల కేంద్రంలోని జ్యోతి వే బ్రిడ్జి వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం కూటమి ప్రభుత్వం బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించిన శుభ సందర్భంగా మండల బీసీ సెల్ అధ్యక్షులు మేకల కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని బీసీ నాయకులు అందరూ భారీ ఎత్తున పాల్గొని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.కేక్ ను కట్ చేసి, బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల బీసీ సెల్ అధ్యక్షులు మేకల కుమార్ మాట్లాడుతూ... తెలుగుదేశం ప్రభుత్వంలోనే బీసీల అభివృద్ధి జరుగుతుందని,నాడు బీసీల అభివృద్ధికి అన్న నందమూరి తారకరామారావు రిజర్వేషన్లు కల్పించారని , నేడు కూటమి ప్రభుత్వంలో 34 శాతం పెంచి ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు బీసీల మనసు గెలుచుకున్నాడని, బీసీలు అంటేనే తెలుగుదేశం ప్రభుత్వమని,ఈ శుభ సందర్భంలో ఈనెల 19 ని రాష్ట్ర బీసీల పండుగగా ప్రభుత్వం గుర్తించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి, స్టేట్ లైవ్ స్టాక్ డైరెక్టర్ గుండాల లీలావతి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు రావుల వెంకటేశ్వర్లు,నాయకులు అన్నం మునుశేఖర్ గౌడ్, చిట్టేటి నారాయణ, చేవూరు నాగరాజు, దేవస్థాన చైర్మన్ కోటా సతీష్ యాదవ్,షేక్ జిలాని భాష, సూర్యనారాయణ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో అన్నదానం



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

గూడూరు పట్టణం సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమం నందు, గూడూరు రూరల్ మండలం, నంతదాను పల్లి గ్రామానికి చెందిన, ఇనుకుర్తి శ్రీహరి జన్మదిన సందర్భంగా, వారి తల్లిదండ్రులు, ఇనుకుర్తి శ్రీనివాసులు నాయుడు శ్రీమతి శ్రీలక్ష్మీ, వారి సోదరుడు ఇనుకుర్తి సునీల్ కుమార్ పూర్తి సహాయ సహకారాలతో, ఈరోజు మధ్యాహ్నం, వృద్ధాశ్రమంలో వృద్ధులకు మంచి రుచికరమైన భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన, శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం కమిటీ మెంబర్ పేపళ్ల అమరయ్య నాయుడు మాట్లాడుతో, శ్రీహరి కి జన్మదినం సందర్భంగా, హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసుకుంటో, వారు నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ,సుఖ సంతోషాలతో ,ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని,, వృద్ధాశ్రమంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయటానికి ముందుకొచ్చిన, వారికి, వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని తెలియజేశారు ,ఇంకా మరి కొంతమంది మాట్లాడారు, ఈ కార్యక్రమంలో , పచ్చువ నరసింహ నాయుడు, ఆరికట్ల మధుసూదన్ నాయుడు ,కె,ఆర్ ,మ్, ఆశ్రమం నిర్వాహకురాలు, శ్రీమతి కల్యాణి గారు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన సదస్సు



ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.

ఏర్పేడు మండలం పాపా నాయుడు పేట జూనియర్ కాలేజీలు విద్యార్థులకు ఎయిడ్స్ ఎలా వ్యాప్తి చెందుతుంది తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు పాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు పాస్ స్వచ్ఛంద సంస్థ కమ్యూనిటీ కోఆర్డినేటర్ ఇందిరాన్ని మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి ఎలా సంక్రమిస్తుంది అక్రమ సంబంధాల వలన ఎయిడ్స్ వ్యాప్తి వచ్చే అవకాశం ఉందని ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులు యుక్త వయసులో ఎలాంటి చెడు వ్యసనాలకు పాల్పడవద్దని తెలిపారు అనంతరం ఎయిడ్స్ రాకుండా పాటించవలసిన పద్ధతులు కరపత్రం ద్వారా ఎయిడ్స్ వ్యాప్తి రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు అందించారు ఈ కార్యక్రమంలో జూనియర్ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

# తిరుమల దర్శనానంతరం తిరుపతి ఎయిర్పోర్ట్‌లో టాలీవుడ్ హీరో సాయి ధర్మతేజ నీ కలిసిన పనబాకం జయరాం




ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.

తిరుమల శ్రీవారి దర్శనం పూర్తి చేసుకొని తిరుగు ప్రయాణంలో ఉన్న టాలీవుడ్ ఎనర్జీ స్టార్ సాయి ధర్మతేజ ను పనబాకం జయరాం తిరుపతి విమానాశ్రయంలో కలవడం జరిగింది. ఈ సందర్భంగా టాలీవుడ్ హీరో సాయి ధర్మతేజ అభిమానులతో చాలా స్నేహపూర్వకంగా, సరళంగా మాట్లాడారు. తనను కలిసినందుకు సంతోషం వ్యక్తం చేసిన సాయి ధర్మతేజ , అభిమానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ అనుకోని భేటీ తనకు మరచిపోలేని అనుభూతిని మిగిల్చిందని పనబాకం జయరాం తెలిపారు. తిరుమల దర్శనం తర్వాత సాయి ధర్మతేజని కలవడం గోవిందుని ఆశీస్సులుగా భావిస్తున్నానని ఆనందం వ్యక్తం చేశారు.

# విద్యుత్ తీగ తగిలి వ్యక్తి దుర్మారణం - ఒకరు అరెస్ట్

**అడవి జంతువుల కోసం అమర్చిన విద్యుత్ తీగ కు తగిలి దుర్ఘటన:-**



ప్రజా భూమి ప్రతినిధి బంగారుపాళ్యం, చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్ పరిధి లోని 170 గొల్లపల్లి గ్రామానికి చెందిన నరసింహనాయుడు యొక్క మామిడి తోటలో ఆయనకు తెలియకుండా విద్యుత్ తీగలు అమర్చిన ఘటనలో ఒకరు అరెస్టయ్యారు.గుంతురు గ్రామానికి చెందిన మార్కొండయ్య, 35 సంవత్సరాలు, నా/శీ కన్నయ్య అనే వ్యక్తి అడవి జంతువుల కోసం మామిడి తోటలో రాత్రి 7 గంటలకు విద్యుత్ తీగలు అమర్చాడు. ఈ విషయం తెలియని చిన్న స్వామి అనే వ్యక్తి అదే రాత్రి అటువైపు వెళ్లి ప్రమాదవశాత్తు ఆ కరెంటు తీగకు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు.సమాచారం అందుకున్న వెంటనే పలమనేరు డి.ఎస్.పి డి. ప్రభాకర్ ఆధ్వర్యంలో సి ఐ కత్తి శ్రీనివాసులు, ఎస్ ఐ, పోలీస్ బృందం సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. కేసు నమోదు చేసిన పోలీసులు 170 గొల్లపల్లి నందునిందితుడైన మార్కొండయ్యను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.అడవి ప్రాంతాల్లో ఇలాంటి ప్రమాదకరమైన విద్యుత్ తీగలు అమర్చవద్దని, అలాంటివి కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని డి స్ పి,సీఐ, స్ ఐ ప్రజలను కోరారు.

# బ్రహ్మోత్సవాలపై ఈనెల 22వ తేదీన సమన్వయ సమావేశం

## - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు: కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో 2026 బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులతో ఈనెల 22వ తేదీన కాణిపాక ఈవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు .ఈ ఏడాది బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 14 నుంచి అక్టోబర్ 4వ తేదీ వరకు జరగనున్న నేపథ్యంలో, ఉత్సవాల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లపై చర్చించేందుకు అన్ని శాఖల అధికారులు హాజరుకావలెనని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించే ఈ సమావేశానికి పోలీస్, రెవెన్యూ, ఆర్టీసీ, వైద్య ఆరోగ్యం, పంచాయతీరాజ్, విద్యుత్, ఆర్అండ్బీ, అగ్నిమాపక, పంచాయతీ, ఆర్డబ్ల్యూఎస్, ఎక్సైజ్ తదితర శాఖలకు చెందిన అధికారులు హాజరుకానున్నారు.బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా అన్ని శాఖలు సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత అధికారులు సమావేశానికి తప్పనిసరిగా హాజరై ఉత్సవాల విజయవంతమైన నిర్వహణకు అవసరమైన చర్యలపై సమగ్రంగా చర్చించనున్నారు పై ప్రకటనలు. తెలిపారు.

# న్యాయస్థానం అందించిన ఉత్తర్వులు అమలు చేయండి



ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు

కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికల ముద్రణ విషయంలో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన ఉత్తర్వులను తక్షణమే అమలు చేయాలని 'శ్రీ వరసిద్ధి వినాయక దళిత సత్రం సంక్షేమ సేవా కమిటీ' అధ్యక్షులు ఆర్. రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం కాణిపాకం ఆలయ కార్యనిర్వహణాధికారికి తపాల ద్వారా ఒక వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాణిపాకపట్నం, పైపల్లె, సిద్ధంపల్లి వాసులను ఉభయదారులుగా ఆహ్వాన పత్రికలలో ముద్రించకూడదని దళిత సత్రం సేవా కమిటీ తరఫున 4న ఇచ్చిన ఫిర్యాదుపై రెండు వారాల్లోగా తగిన నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు న్యాయమూర్తి ఆదేశించినట్లు తెలిపారు. ఇందుకు ఎండోమెంట్ తరఫు లాయర్ కూడా సమ్మతించారని పేర్కొన్నారు. కాబట్టి, హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం దేవాదాయ శాఖ అధికారులు తమ ఫిర్యాదుపై స్పష్టమైన నిర్ణయం తీసుకుని, ఉత్తర్వులు జారీ చేసిన తర్వాతే బ్రహ్మోత్సవ పత్రికలను ముద్రించాలని కోరారు. అలా కాకుండా ముద్రణ చేపడితే కోర్టు దిక్కార నేరం కింద న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రవి ప్రసాద్, పరదేశి, మూర్తి, బాబు, మురగేష్, గిరి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి అభివృద్ధి పనులపై క్షేత్రస్థాయి పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్



ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:లి జిల్లాలో చేపడుతున్న జాతీయ రహదారి అభివృద్ధి పనుల్లో భాగంగా పాత్‌వే నిర్మాణం, అవసరమైన స్థల సేకరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ బుధవారం పూతలపట్టు మండలం వేము కాలేజ్ సమీపంలో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారి అభివృద్ధి పనులకు సంబంధించి పాత్‌వే నిర్మాణానికి అవసరమైన ప్రాంతాలను పరిశీలించి, స్థల సేకరణకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రహదారి అభివృద్ధి పనులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.స్థల సేకరణకు సంబంధించిన అంశాలను నిబంధనల ప్రకారం పరిశీలించి, సంబంధిత భూయజమానులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులు నిర్ణీత గడువులోగా పూర్తయ్యేలా సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. క్షేత్రస్థాయి పరిశీలనలో సంబంధిత రెవెన్యూ, జాతీయ రహదారుల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని 33/11 కెవి కోతి సమాధి విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్న కారణంగా గురువారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది.11 కెవి పార్లపల్లి రోడ్డు ఫీడర్ మరియు 11 కెవి రాజీవ్ నగర్ ఫీడర్ కిందకు వచ్చే ప్రాంతాల్లో లైన్ షిఫ్టింగ్ పనులు చేపట్టనున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. ఈ కారణంగా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని,వినియోగదారులు సహకరించాలని కోరారు.

# కర్మక్రియల కార్యక్రమం లో పాల్గొన్న బొజ్జల రిషితా రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.

ఏర్పేడు మండలం ఆమందూరు బీసీ కాలనీ కి చెందిన యూనిట్ ఇంచార్జి రాచేటి సుబ్రమణ్యం తండ్రి మునికృష్ణయ్య కర్మక్రియలకు హాజరై చిత్ర పటానికి నివాళులు అర్పించిన శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల ఋషిత రెడ్డి మరియు మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు, సీనియర్ నాయకులు పేరం ధనంజయులు నాయుడు , శివశంకర్ రెడ్డి, మోహన్ నాయుడు, బాబు నాయుడు, గాలి కృష్ణవేణి,రాఘవేంద్ర, చంద్ర శేఖర్ నాయుడు,కేశినేని సుబ్రమణ్యం, గుణా యాదవ్, కేకే రమణ, అశ్వద్ధామ, భూపతి నాయుడు, జయప్రకాష్ నారాయణ, చెవిరెడ్డి గోపాల్ రెడ్డి, నరసింహులు నాయుడు, శీను, బాలాజీ, మునీశ్వర్, సత్యం, గోపాల్, గణేష్ నాయుడు, కృష్ణయ్య,వై మనోహర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వంపై ప్రశంసా జల్లులు కురిపించిన డాక్టర్ రెడ్డి వారి గురువారెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.

బుధవారం ఏర్పేడు రాష్ట్ర శాసనసభలో గ్రంథాలయాల అభివృద్ధి నిర్వహణ అనే అంశాలపై చర్చ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు యువనేత నారా లోకేష్ గ్రంథాలయాల పటిష్టతకు కృషి చేస్తామని చెప్పడాన్ని హర్షం వ్యక్తం చేస్తున్న ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రెడ్డి వారి గురువారెడ్డి ఈ సందర్భంగా ఏర్పేడు గ్రంథాలయంలో మీడియా వారితో మాట్లాడుతూ నారా లోకేష్ రాష్ట్రంలో గ్రంథాలయాలు అంతరించిపోతున్న సమయంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రంథాలయాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న నిదర్శనమే మంగళగిరి లైబ్రరీని డిజిటల్ లైబ్రరీగా మార్చి ఈరోజు రెండు మూడు వందల మంది విద్యార్థులు కాంపిటేటివ్ ఎగ్జామ్స్ ప్రిపేర్ అవుతున్నారని విషయాన్ని వారు శాసనసభ వేదిక గా తెలియపరచడం జరిగింది అని గురువారెడ్డి అన్నారు అదేవిధంగా రాష్ట్రంలో గ్రంధాల మౌలిక వసతులు కల్పించాలని దానికి వచ్చేటటువంటి చెస్ వసూళ్లు అన్నీ కూడా గ్రంథాల ఎకౌంటుకే జమ అయ్యే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి ఆర్థిక మంత్రి ద్వారా కూడా చెస్ వసూల్ గ్రంథాలయ అకౌంట్ కి జమ అయ్యేవిధంగా నిర్ణయం తీసుకున్నాం అనే విషయాన్ని వారు శాసనసభ సాక్షిగా తెలియజేయడం స్వాగతిస్తున్నాం అని గురువారెడ్డి అన్నారు రాష్ట్రంలో ఉన్నటువంటి 175 గ్రంథాలయాలని ఆధునిక యుగంలో డిజిటలైజేషన్ చేసే విధంగా ఒక ప్రణాళికతో ముందుకు పోతున్నాం అని లోకేష్ గారు శాసనసభ సాక్షిగా రాష్ట్ర ప్రజలందరికీ గ్రంథాలయం పాఠకులకు విద్యార్థులకు తెలియపరిచారు దాన్లో భాగంగా గురవారెడ్డి మాట్లాడుతూ చిత్తూరు ఉమ్మడి జిల్లాలో మదనపల్లి తిరుపతి పలమనేరులను డిజిటల్ లైబ్రరీలు గా ఏర్పాటు చేస్తూ సిఎస్సార్ ఫండ్స్ ద్వారా శ్రీకాళహస్తి సత్యవేడులను కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో విద్యా మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రూపకల్పన చేయుడం జరుగుతుందనే విషయాన్ని తెలియపరుస్తూ తున్నామున్నారు. అదేవిధంగా శాసనసభలో జరిగిన సమావేశంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గ్రంథాలయాల అభివృద్ధి, విద్యార్థుల్లో పుస్తక పఠనంపై ఆసక్తి పెంపొందించడం గురించి చేసిన సూచనలపై జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డివారి గురువారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.విద్యార్థులు ఐఫోన్లు, ఐప్యాడ్లు వంటి డిజిటల్ పరికరాలకు దూరంగా ఉండి, గ్రంథాలయాల వైపు ఆసక్తి చూపుతూ పుస్తక పఠనాన్ని అలవాటుగా చేసుకునేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.అలాగే విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలతో కూడిన డిజిటల్ లైబ్రరీలు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, సి ఆర్ డి ఏ పరిధిలో సెంట్రల్ లైబ్రరీ గుడ్ గవర్నెన్స్ తో గ్లోబల్ ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ సెంటర్ గా అభివృద్ధి చేసి దేశంలో గర్వించదగ్గ లైబ్రరీగా తీర్చిదిద్దుతామని వారు శాసనసభ వేదికగా రాష్ట్ర ప్రజలకు సందేశం ఇవ్వడం జరిగిందని గురువారెడ్డి అన్నారు గ్రంథాలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించేందుకు ప్రభుత్వం మొగ్గు చూపడం అభినందనీయమని దానికి నిదర్శనం విద్యా మంత్రి నారా లోకేష్ శాసనసభ వేదికగా వారు చేసినటువంటి ప్రసంగం అనే విషయాన్ని రాష్ట్ర ప్రజలందరికీ తెలియపరుస్తున్నామని గురవారెడ్డి అన్నారు.గతంలో ఏ ప్రభుత్వాలు కూడా గ్రంధాలయాలు పట్టించుకున్న దాఖలాలు లేవు ఆనాడు నందమూరి తారక రామారావు మండల వ్యవస్థ తీసుకొచ్చి మండల సమాచారవిజ్ఞాన కేంద్రాల పేరుతో మండల స్థాయిలో గ్రంథాలయాన్ని తీసుకురావడం జరిగింది మరి ఈరోజు వారిని స్ఫూర్తిగా తీసుకున్నటువంటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వారిని ఆదర్శంగా తీసుకున్నటువంటి విద్యా మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో గ్రంథాలయాల అభివృద్ధి కోసం ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు పోతూ ఈరోజు శాసన సభ వేదికగా గ్రంథాల అభివృద్ధి కోసం వారు తీసుకున్న నిర్ణయాలు స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నామని గురువారెడ్డి అన్నారు ఈ సమావేశంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రెడ్డివారి గురవారెడ్డి తోపాటు స్థానిక గ్రంథాలయ అధికారి బిలాల్ పాల్గొన్నారు.

# ఏపీలో పంచాయతీల వారీగా ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల గుర్తింపునకు షెడ్యూలు విడుదల..



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామ పంచాయతీలలో ఎస్సీ, ఎస్టీ మరియు బీసీ ఓటర్లను గుర్తించి, ప్రత్యేక జాబితాలను రూపొందించే ప్రక్రియకు సంబంధించి అధికారిక షెడ్యూలువిడుదలయింది. ఈ ప్రక్రియను పారదర్శకంగా మరియు సక్రమంగానిర్వహించేందుకు పంచాయతీరాజ్ శాఖ తగిన మార్గదర్శకాలను జారీ చేసింది.

ముఖ్యమైన షెడ్యూలు వివరాలు...

ఇంటింటి సర్వే: ఈనెల 16వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ప్రత్యేకంగా ఇంటింటి సర్వే నిర్వహించి ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్లనుగుర్తిస్తారు.

ఓటర్ల జాబితాలో మార్కింగ్.

21 నుంచి 22వ తేదీ వరకు సేకరించిన వివరాల ఆధారంగా ఓటర్ల జాబితాలో సంబంధిత వర్గాలను స్పష్టంగా మార్కింగ్ చేస్తారు.

ముసాయిదా ప్రచురణ..

23వ తేదీన ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్లతో కూడిన ముసాయిదా జాబితానుప్రచురిస్తారు.

అభ్యంతరాల స్వీకరణ.

24 నుంచి 26వ తేదీ వరకు ముసాయిదా జాబితాపై ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరిస్తారు.

అభ్యంతరాలపై విచారణ..

27 నుంచి 31 వరకు అభ్యంతరాలను పరిశీలించి విచారణ జరిపి తుది నిర్ణయం తీసుకుంటారు.

గ్రామ సభల ఆమోదం..

సెప్టెంబరు 1 నుంచి 4వ తేదీ వరకు గ్రామ సభలలో ఈ జాబితాలనుసమర్పించి ధ్రువీకరిస్తారు.

తుది జాబితా ప్రచురణ..

సెప్టెంబర్ 5న ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్లను గుర్తించిన తుది ఓటర్ల జాబితానుఅధికారికంగా తయారు చేసి ప్రచురిస్తారు.

విధివిధానాలు మరియు మార్గదర్శకాలు..

గుర్తింపు అధికారి నియామకం: ప్రతి పంచాయతీకి ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల గుర్తింపు నిమిత్తం ప్రత్యేకంగా ఒక గుర్తింపు అధికారిని నియమించాల్సి ఉంటుంది.సంబంధిత పంచాయతీ కార్యదర్శి లేదా గ్రామ పంచాయతీ మినిస్టీరియల్ సిబ్బంది నుంచి జిల్లా పంచాయతీ అధికారి నియమిస్తారు.

మార్కింగ్ విధానం..

ఓటర్ల జాబితాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల పేర్లను ఎరుపు బాల్ పాయింట్ పెన్‌తో స్పష్టంగా మార్కింగ్ చేయాలి.

క్రాస్ చెకింగ్..

ఇతర ప్రభుత్వ శాఖలు లేదా సంస్థలు అందించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ జాబితాలతో వీటిని సరిపోల్చి (క్రాస్ చెక్) పరిశీలించాలి.

ముసాయిదా మరియు క్లెయిమ్స్ వివరాలు..

గుర్తింపు చేసిన అసలు జాబితాను మాస్టర్ కాపీగా ఉంచి, దాని ఆధారంగా మరో కాపీని తయారు చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్లతో కూడిన డ్రాఫ్ట్ ఎలక్ట్రోరల్ రోల్‌ను ప్రచురించాలి.?ఎవరికైనా ఓటరుగా పేరు చేర్చాలని కోరే వారు లేదా అభ్యంతరాలు తెలపడానికి తగిన ఫారాలను ఉపయోగించవచ్చు:

ఫారం-2: ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటరుగా కొత్తగా పేరు చేర్చాలని కోరేవారు దరఖాస్తు చేసుకోవడానికి.

ఫారం-3: ఒకరి పేరు ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటరుగా చేర్చడంపై ఇతరుల నుంచి అభ్యంతరం ఉంటే తెలపడానికి.

ఫారం-4: ఎవరి పేరు అయినా ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటరుగా చేర్చడంపై స్వయంగా అభ్యంతరం ఉంటే ఉపయోగించడానికి.

ఈ ప్రక్రియ మరియు ఓటరు జాబితాలకు సంబంధించిన మరింత అధికారిక సమాచారం కోసం సంబంధిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం లేదా పంచాయతీరాజ్ శాఖ వారి అధికారిక పోర్టల్స్‌ను సందర్శించవచ్చు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించండి- ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చిపెట్టండి

## -ఉత్తమ ప్రశంసల ఉద్యోగులకు ఘన సన్మానం.



ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం

రామచంద్రపురం మండలంలోని ప్రజలకు ప్రజా సేవకులైన అధికారులందరూ మెరుగైన సేవలు అందించి..... ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు మంచి పేరు తెచ్చి పెట్టేలా సమర్థవంతంగా విదులు నిర్వర్తించి ప్రశంసలు పొందాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఉత్తమ ప్రశంసలు పొందిన అధికారులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో కష్టపడి పని చేసేవారికి ప్రజల నుండి గుర్తింపు, ప్రశంసలు దక్కుతాయని పేర్కొన్నారు. రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ ఎన్ మురళీమోహన్ (చిన్న బాబు ) మాట్లాడుతూ అందరం సమిష్టిగా సమన్వయంతో పని చేస్తే ఖచ్చితంగా ప్రగతి సాధించవచ్చన్నారు. అధికారులు కూడా ప్రజా సేవే లక్ష్యంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. మాజీ ఎంపీపీ తానికొండ కేశవులు నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని, గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. సింగిల్ విండో చైర్మన్ జనార్దన్ చౌదరి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే పులివర్తి నాని కి అధికారులందరూ తోడ్పాటు అందించాలని కోరారు. మండలంలో కొంతమంది అధికారులు, ఉద్యోగులు మధ్య సమన్వయ లోపం, మరి కొంతమంది విధులకు సక్రమంగా హాజరు కాకపోవడం, ప్రజలకు సక్రమంగా సమాధానాలు ఇవ్వకుండా దురుసుగా ప్రవర్తిస్తున్న తీరుపట్ల నాయకులు కొంత అసహనాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఉద్యోగ విధులలో ఉత్తమ ప్రతిభ, ప్రగతి కనబరిచి 80 స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఉత్తమ ప్రశంసలు పొందిన ఎస్పీడీసీఎల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.గిరి, స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు అధికారిణి తేజోవతి, నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎత్తిరాజులు, గ్రామ రెవెన్యూ అధికారి జి రాజశేఖర్లను మండల టిడిపి నాయకులు, అధికారులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కే మధుసూదన్ రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు చేకూరు వెంకటప్రసాద్, రాయలచెరువు సాగునీటి సంఘాల ఉపాధ్యక్షులు కుప్పా త్యాగరాజులు, నరసింహారెడ్డి, ఎల్ సురేందర్ నాయుడు, బాబయ్య, పద్మనాభం, మల్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు రాజకీయ ప్రాధాన్యత.. సామాజిక న్యాయం టీడీపీతోనే సాధ్యం

**-వచ్చే ఫిబ్రవరిలోగా టైలర్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కోసం కృషి**

**-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టైలర్స్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాశవు స్వామి**



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం, సామాజిక న్యాయం కల్పించడంలో తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ముందుంటుందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర టైలర్స్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాశవు స్వామి పేర్కొన్నారు. బీసీల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. తిరుపతిలో టైలరింగ్ సంఘ సభ్యుల సమక్షంలో నిర్వహించిన కార్యక్రమంలో, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 34 శాతం స్థానిక సంస్థల రిజర్వేషన్లు కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. టైలర్ల సంక్షేమం కోసం కూడా ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని ఆకాశవు స్వామి తెలిపారు. సొసైటీ పరిధిలో ఉన్న టైలర్లందరికీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించేలా ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నానని, వచ్చే ఫిబ్రవరిలోగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుపతి టైలర్స్ యూనియన్ నాయకులు ఎక్సెల్ బాబు, రామ్మూర్తి, కుమార్, రాయల్ టైలర్, కృష్ణయ్య, మదన్ రాయల్, సుధాకర్ రాయల్, ఆది, హరి, నూర్జహాన్, ఉష, గురువారెడ్డి, శ్రీనివాసులు, అంజి, రమేష్, పుణ్యవతి, భాగ్య, గిరిజ, రాము తదితరులు పాల్గొన్నారు.

# మనసున్న నాయకుడు కేకే రమణ



ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం మేర్లపాక గ్రామంలో గ్రామ సరిహద్దుల్లో వేసినటువంటి పురాతన సీతాలమ్మ గ్రామ దేవత 1975 సంవత్సరానికి చెందిన ఎల్లరాళ్లను మేర్లపాక గ్రామానికి చెందిన పంచాయతీ ఇంచార్జ్ కేకే రమణ ఆధ్వర్యంలో మార్చడం జరిగింది. ఈ సందర్భంగా కేకే రమణ మాట్లాడుతూ గ్రామానికి మంచి చేసే విషయంలో ముందుంటానని గ్రామంలో పార్టీలు కి అతీతంగా నా దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తానని గ్రామంలోని అందరితో కలిసి ముందుకు సాగుతానని ఆయనఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కూటమి కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

# బంగారుపాళ్యం పట్టణంలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించిన పోలీసు సిబ్బంది

ప్రజాభూమి ప్రతినిధి బంగారు పాళ్యం,

"సురక్షిత చిత్తూరు -- మీ భద్రత మా బాధ్యత" కార్యక్రమంలో భాగంగా బంగారుపాళ్యం ప్రాంతంలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించిన బంగారుపాళ్యం ఇన్స్పెక్టర్ శ్రీ కత్తి శ్రీనివాసులు గారు, మరియు వారి సిబ్బంది. జిల్లా ఎస్పీ శ్రీ తుషార్ డూడి, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు "సురక్షిత చిత్తూరు -- మీ భద్రత మా బాధ్యత'' కార్యక్రమంలో భాగంగా బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని బంగారుపాళ్యం ప్రాంతంలో బంగారుపాళ్యం ఇన్స్పెక్టర్ శ్రీ కత్తి శ్రీనివాసులు గారు, మరియు వారి సిబ్బంది ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించి ప్రజలకు భద్రతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ, ప్రజల భద్రతే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. నేరాల నివారణలో పోలీసులతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో కీలకమని పేర్కొన్నారు. తమ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు, గుర్తు తెలియని వస్తువులు లేదా చట్టవ్యతిరేక కార్యకలాపాలు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-112కు సమాచారం అందించాలని సూచించారు.అలాగే మహిళలు, చిన్నారుల భద్రతకు సంబంధించిన అంశాలపై అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాల బారిన పడకుండా అపరిచితుల ఫోన్ కాల్స్, లింకులు, ఓటీపీలు మరియు బ్యాంకు వివరాలను ఎవరికీ వెల్లడించవద్దని ప్రజలకు అవగాహన కల్పించారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీటుబెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, మొబైల్ ఫోన్ వినియోగాన్ని పూర్తిగా నివారించాలని సూచించారు. ప్రజల సహకారంతోనే నేరాలను సమర్థవంతంగా అరికట్టడంతో పాటు, పోలీసు-ప్రజల మధ్య సాన్నిహిత్యాన్ని మరింత బలోపేతం చేసి "సురక్షిత చిత్తూరు -- మీ భద్రత మా బాధ్యత" లక్ష్యాన్ని విజయవంతంగా అమలు చేయగలమని అధికారులు తెలిపారు.



# ఈ నెలాఖరు కల్లా చెత్త నిర్వహణ ప్లాంట్ అందుబాటులోకి తేవాలి

## సెప్టెంబర్ లోపు రామాపురం డంపింగ్ యార్డు చెత్త నిర్వహణ పూర్తి కావాలి

### సుడిగాలి పర్యటన చేసిన కమిషనర్ ఎం. జయకృష్ణ.

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో తూకివాకం వద్ద చేపట్టిన చెత్త నిర్వహణ ప్లాంట్ (ప్రాసెసింగ్ ప్లాంట్) నిర్మాణ పనులను నాణ్యతతో ఈ నెలాఖరు లోపు పూర్తి చెయ్ అందుబాటులోకి తేవాలని, పనుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులను హెచ్చరించారు. బుధవారం ఉదయం నగరంలోని పలు ప్రాంతాల్లో కమిషనర్ సుడిగాలి పర్యటన చేశారు. నగరంలో పారిశుద్ధ్య పనులతో పాటు తూకివాకంలో నిర్మిస్తున్న ప్రాసెసింగ్ ప్లాంట్ నిర్మాణ పనులను, తడి, పొడి చెత్త, భవన నిర్మాణ వ్యర్థాల నిర్వహణ ప్లాంట్ల పనితీరు, రామాపురం డంపింగ్ యార్డు వద్ద జరుగుతున్న చెత్త నిర్వహణ పనులను అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. ముందుగా





తూకివాకం వద్ద జరుగుతున్న వేస్ట్ ప్రాసెసింగ్ (చెత్త నిర్వహణ)ప్లాంట్ నిర్మాణ పనులను పరిశీలించి పనుల ఆలస్యం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. చేయాల్సిన మేర పనులు జరగడం లేదని, పనిచేసే వారి సంఖ్య పెంచి, యంత్రాల వాడకాన్ని పెంచి ఇచ్చిన గడువు లోపు పనులు పూర్తి చేసి, ప్లాంట్ ను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను, నిర్మాణ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. ప్రభుత్వ ప్రాధాన్యత ప్రాజెక్ట్ పనుల నిర్మాణంలో ఆలస్యం చేస్తే సహించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తడి, పొడి చెత్త ప్లాంట్లు, గ్యాస్ ఉత్పత్తి ప్లాంట్, భవన నిర్మాణ వ్యర్థాల ప్లాంట్ పనితీరును పరిశీలించారు. భవన నిర్మాణ వ్యర్థాలను సేకరించి లోతట్టు ప్రాంతాల్లో ఎత్తు పెంచడం, నూతన రోడ్ల ఏర్పాటు వంటి వాటిలో వినియోగించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రామాపురం వద్ద గల డంపింగ్ యార్డును పరిశీలించారు. ప్రతి రోజు ఎంత చెత్త నిర్వహణ చేస్తున్నారు, ఎందుకు వినియోగిస్తున్నారు, ఇంకా ఎంత చెత్త ఉంది, ఇప్పటి లోపు పూర్తి అవుతుందనే విషయాలను తెలుసుకుని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.

కొన్ని రోజుల్లో జరగాల్సినంత పని జరగక పోవడం పట్ల నిర్వాహక సిబ్బందిని మందలించారు. ఇప్పటి వరకు ఉన్న మొత్తం చెత్త సెప్టెంబర్ మూడవ వారానికల్లా నిర్వహణ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్లాంట్ లో ఏరోజుకారోజు చేసిన పనిని రికార్డ్ చేసి సంబంధిత అధికారులను అప్పగించాలని నిర్వాహకులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.రమణ, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

# ఎన్నికలు వస్తే కూటమిని తరిమికొడతాం

- 26 నెలల్లో అభివృద్ధి ఏమి చేశారో చెప్పాలి బిబీటెక్ రవి సమాధానం చెప్పాలి
- స్థానిక ఎన్నికలకు సిద్ధంబి40 వార్డుల్లో జెండా ఎగురవేస్తాం - వైకాపా నాయకులు

ప్రజాభూమి,పులివెందుల

ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కూటమి ప్రభుత్వాన్ని తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. బుధవారం జగన్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్లు వరప్రసాద్, చిన్నప్ప, సింహాద్రి పురం మండల అధ్యక్షుడు దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ హఫీజ్ తదితరులు పాల్గొన్నా రు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 26 నెలలు అవుతున్నా పులివెందులలో ఏం అభివృద్ధి చేశారో టిడిపి



నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రోడ్లపై మాట్లాడే నైతిక విలువలు ఆయనకు లేవని విమర్శించారు. మొన్న జరిగిన జడ్పీటీసీ ఎన్నికల్లో పక్క నియోజకవర్గాల నుండి రౌడీలను, పోలీసుల ను అడ్డం పెట్టుకుని దౌర్జన్యంగా గెలిచారని ఆరోపించారు. ఓటు వేసేందుకు వచ్చిన ప్రజలను కూడా తరిమికొట్టారని, నల్లగొండవారిపల్లె ఓట్లను నల్లపరెడ్డిపల్లె, కనపల్లెకు మార్చారని ఆరోపించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 40 వార్డుల్లో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరవేస్తా మని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికలకు వైఎస్ కుటుంబం భయపడుతుందని బీటెక్ రవి చెప్పడం సిగ్గుచేటని అన్నారు. చంద్రబాబు నాయుడు కుళ్లు కుతంత్రాల రాజకీయం చేస్తున్నారని, ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారని పేర్కొన్నారు. బీసీలకు రిజర్వేషన్ ఇస్తామని చెప్పి బూటకపు హామీలతో వాడుకుంటున్నారని ఆరోపించారు. పులివెందులకు ఇద్దరు మంత్రులు వచ్చి ఏం చేశారో చెప్పాలని, ప్రాజెక్టుల్లో నీటిమట్టం తగ్గుతున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రాజెక్టుల్లో నీళ్లు ఉంటే అది ఎంపీ అవినాష్ రెడ్డి కృషి ఫలిత మేనన్నారు.కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్నది కూటమేనని, రోడ్లు, అభివృద్ధి గురించి మాట్లాడాల్సిన బాధ్యత వారిదేనని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ సమావేశంలో బాబురెడ్డి, దాసరి ఈశ్వరయ్య తదితర వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు హర్షనియం- మాసూలు చంద్రమోహన్

ప్రజా భూమి శింగనమల



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం హర్షనీయమని రాష్ట్ర తెలుగు యువత మాజీ కార్యదర్శి మాసూలు చంద్రమోహన్ అన్నారు. బీసీలకు స్థానిక సంస్థలలో సముచిత స్థానం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు, బీసీలకు ప్రాధాన్యత ఇచ్చే విషయములో తెలుగుదేశం పార్టీయే ముందు అని, ఇది బీసీల సామాజిక న్యాయం రాజకీయ సాధికారత దిశగా మరో కీలక అడుగని పేర్కొన్నారు ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు వరకు టిడిపి బీసీల అభ్యున్నతికి ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు, బీసీల హక్కులను కాపాడటమే టిడిపి ప్రభుత్వ ధ్యేయమని,అన్ని వర్గాలకు రాజ్యాధికారం,అందించాలని ఆలోచనతో ముందుకు వచ్చిన తొలి పార్టీగా టిడిపి చరిత్రలో నిలిచిపోతుందని బిసి రిజర్వేషన్లపై కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని అక్టోబర్ గా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించుకోవడం శుభ పరిణామమని బీసీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం అంటే బీసీలకు రాజకీయ సాధికారత కల్పించడం అని స్థానిక ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వడం అన్నది ఒక చారిత్రాత్మక నిర్ణయం అని మాసూలు చంద్రమోహన్ అన్నారు,

# క్వాంటమ్ కంప్యూటింగ్‌లో ట్రిపుల్ ఐటీ విద్యార్థి ప్రతిభ

## - సి.వి.ఎస్. మహేంద్రకు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా సన్మానం

ప్రజాభూమి, వేంపల్లె



క్వాంటమ్ కంప్యూటింగ్ రంగంలో ప్రతిభ కనబరిచిన ట్రిపుల్ ఐటీ ఆర్కే వ్యాలీ విద్యార్థి సి.వి.ఎస్. మహేంద్రను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సన్మానించారు. ఈ నెల 17న జరిగిన కార్యక్రమంలో ఎన్‌పీటీఈఎల్--ఏపీఎస్‌సీహెచ్‌ఈ క్వాంటమ్ కంప్యూటింగ్ ధ్రువపత్ర కార్యక్రమంలో సిల్వర్ మెడల్ సాధించినందుకు మహేంద్రకు ఈ గుర్తింపు లభించింది. జాతీయ స్థాయి ధ్రువపత్ర కార్యక్రమంలో ప్రతిభ కనబరిచి ట్రిపుల్ ఐటీ ఆర్‌కే వ్యాలీకి గుర్తింపు తీసుకువచ్చారు. మహేంద్ర సాధించిన విజయంపై ట్రిపుల్ ఐటీ ఆర్కే వ్యాలీ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ్ ప్రకాష్ ఆధ్వర్యంలో బుధవారం విశ్వవిద్యాలయ పరిపాలన, అధ్యాపక బృందం ఆయనను అభినందించింది. భవిష్యత్తులో విద్యా, పరిశోధన, సాంకేతిక రంగాల్లో మరిన్ని విజయాలు సాధించేలా కృషి చేయాలని విజయ్ ప్రకాష్ సూచించారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. పి. రవి కుమార్, డీన్--అకడమిక్స్ డా. రమేష్ డౌంకర్ కైలాష్, క్వాంటమ్ టెక్నాలజీస్ సమన్వయకర్త డా. ఎం. భాస్కరయ్యతో పాటు అధ్యాపకులు మహేంద్రను అభినందించారు. క్వాంటమ్ కంప్యూటింగ్, ఇతర అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాల్లో మరింతగా అభ్యసిస్తూ పరిశోధన, ఆవిష్కరణల దిశగా ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు. మహేంద్ర సాధించిన విజయం ట్రిపుల్ ఐటీ ఆర్కే వ్యాలీకి మైలురాయిగా నిలిచిందని, ఆధునిక సాంకేతిక రంగాల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి తోటి విద్యార్థులకు స్ఫూర్తినిస్తుందని అధ్యాపకులు పేర్కొన్నారు.

# ఓజిలి--నాయుడుపేట మండలాల పరిధిలో ఏపీఐఐసీ భూసేకరణపై సమీక్ష

ప్రజా భూమి ప్రతినిధి,ఓజిలి




జిల్లాలోని ఓజిలి, నాయుడుపేట మండలాలకు సరిహద్దుగా ఉన్న కుండం, కారూరు, మచ్చవరం, మనవాలి, కర్రబల్లవోలు, ఐపీ--అత్తివరం, ఐపీ--నాయుడుపేట, ఎమ్‌పిఎస్‌ఈజెడ్ గ్రామాలకు సంబంధించి రూపొందించిన ఉమ్మడి పటాన్ని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పరిశీలించారు.బుధవారం సాయంత్రం సూళ్లూరుపేట ఆర్డీఓ దేవేంద్ర రెడ్డి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ విజయ భరత్ రెడ్డిలతో కలిసి జిల్లా కలెక్టర్ ఉమ్మడి గ్రామ పటం, గ్రామ సరిహద్దులు, పారిశ్రామిక సరిహద్దులు, ఏపీఐఐసీ ద్వారా భూసేకరణకు సంబంధించిన భూముల వివరాలను పరిశీలించారు. కుండం, కారూరు, మచ్చవరం, మనవాలి తదితర గ్రామాలకు సంబంధించి మ్యాప్‌లో చూపించిన భూ విస్తీర్ణం, గ్రామ సరిహద్దులు, పారిశ్రామిక ప్రాంతాల పరిధి, ఏపీఐఐసీ భూసేకరణకు సంబంధించిన వివరాలను అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు.ప్రత్యేకంగా ఐపీ--అత్తివరం, ఐపీ--నాయుడుపేట, ఎమ్‌పిఎస్‌ఈజెడ్ పరిధిలోని పారిశ్రామిక సరిహద్దులు, సంబంధిత గ్రామాల భూసరిహద్దులతో సమన్వయం చేసుకునే విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. భూసేకరణకు సంబంధించిన రికార్డులు, మ్యాప్‌లో చూపించిన వివరాలు పరస్పరం సరిపోలేలా పరిశీలించి, అవసరమైన చోట స్పష్టత తీసుకురావాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.భూసేకరణ ప్రక్రియలో గ్రామాల వారీగా భూముల విస్తీర్ణం, సరిహద్దులు, పారిశ్రామిక అవసరాల కోసం గుర్తించిన భూమి తదితర అంశాలపై సమగ్రంగా పరిశీలన చేసి, రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఏపీఐఐసీ ఆధ్వర్యంలో చేపడుతున్న పారిశ్రామిక అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను నిబంధనల మేరకు, పారదర్శకంగా మరియు సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ పరిశీలనలో ఓజిలి తహసీల్దార్ అశోక్ కుమార్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి...

**-హియరింగ్ నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి**
**-సమీక్షా సమావేశంలో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్**

ప్రజాభూమి, హిందూపురం టౌన్




ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పూర్తి పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్, హిందూపురం నియోజకవర్గ ఎన్నికల అధికారి మౌర్య భరద్వాజ్ ఏఈఆర్‌ఓలకు సూచించారు. ఎస్‌ఐఆర్‌లో భాగంగా గురువారం నుండి హిందూపురం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించనున్న హియరింగ్ ప్రక్రియపై బుధవారం సాయంత్రం ఏఈఆర్‌ఓలతో జిల్లా జాయింట్ కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హియరింగ్‌కు వచ్చే అభ్యంతరాలు, క్లెయిమ్‌లను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ప్రతి దరఖాస్తును సంబంధిత ఆధారాలతో పరిశీలించి, అర్హత కలిగిన వారి పేర్లు ఓటరు జాబితాలో ఉండేలా, అనర్హుల పేర్లు కొనసాగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తూ ప్రతి దశలో పారదర్శకతను పాటించాలన్నారు. గురువారం నుంచి ప్రారంభం కానున్న హియరింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. హియరింగ్ సమయంలో వచ్చే అభ్యంతరాలను నిష్పక్షపాతంగా పరిశీలించి, నిర్ణీత నిబంధనల ప్రకారం పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో హిందూపురం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, తహసీల్దార్లు వెంకటేష్, సౌజన్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ అవినాష్ రెడ్డిని కలిసిన తొండూరు మండల యూత్ నాయకులు

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా - అవినాష్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి పులివెందుల పట్టణంలోని తన నివాస ప్రాంగణంలో బుధవారం ప్రజాదర్బార్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా తొండూరు మండలం నుండి పలువురు యూత్ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. గోటూరు, చెన్నంపల్లె, తిమ్మాపురం పేట గ్రామాలకు చెందిన పేట శీను, హరికృష్ణ రెడ్డి, గంగయ్య, విశ్వనాథ్, చెన్నయ్య, దస్తగిరి, సాయి తదితరులు పాల్గొన్నారు.యూత్ నాయకులు గ్రామాల్లోని సమస్యలను ఎంపీ అవినాష్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. రోడ్లు, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాల కొరత గురించి విన్నవించారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి స్పందిస్తూ మీరు తెలిపిన సమస్యలన్నింటినీ తప్పకుండా జగనన్న దృష్టికి తీసుకెళ్తాను. వాటి పరిష్కారానికి నా వంతు కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గొర్రెల సంఘం ఆధ్వర్యంలో వర్షాలు కురవాలని 108 బిందెలతో బొడ్రాయికి జలాభిషేకం

ప్రజా భూమి శింగనమల



శింగనమల: మండల కేంద్రంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని ఆకాంక్షిస్తూ గొర్ల సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా 108 బిందెల నీటితో బొడ్రాయికి జలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పండాలని, గ్రామాల్లో సుఖసంతోషాలు నెలకొనాలని బొడ్రాయిని ప్రార్థించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గొర్ల సంఘం సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం శింగనమలలోని శ్రీ ఆత్మారామాలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన భక్తులకు నిర్వాహకులు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.గొర్ల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో విజయవంతంగా కొనసాగింది.

# ఏరియా ఆసుపత్రిలో (సెంట్రల్ బ్యూరో అఫ్ హెల్త్ ఇంటలిజెన్స్ ) బృందం తనిఖీ

## సీడీ, ఎన్ సి డి రికార్డులను పరిశీలించిన అధికారులు

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్



ఏరియా ఆసుపత్రిని సెంట్రల్ బ్యూరో ఆఫ్ హెల్త్ ఇంటలిజెన్సీ అధికారులు సందర్శించి ఆసుపత్రిలోని సిడి ,ఎన్ సి డి లకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. రోజువారీగా నిర్వహిస్తున్న ఓపి , ఐ పి రికార్డులను పరిశీలించి, వ్యాధుల వివరాలను సక్రమంగా నమోదు చేయడం, సంబంధిత ఐ సి డి కోడ్లను ప్రతిరోజూ ఓపి , ఐపి రికార్డుల్లో అమలు చేయాలని ఆసుపత్రి సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా సి బి హెచ్ ఐ అధికారులు జి. రామచంద్ర, డిప్యూటీ డైరెక్టర్, డాక్టర్ రెడ్డి ప్రసాద్, ఎన్ సి డి ఇన్‌చార్జి, తిరుపతి, నాగేంద్ర, స్టాటిస్టికల్ ఆఫీసర్ ఆసుపత్రి రికార్డులను పరిశీలించారు. రికార్డుల నిర్వహణ, వ్యాధుల వర్గీకరణకు సంబంధించిన ఐసీడ్ కోడ్లను రోజువారీగా నమోదు చేయడం ద్వారా డేటా మరింత ఖచ్చితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మురళీకృష్ణ, సి ఎస్ ఆర్ ఎం ఓ డాక్టర్ మణి, నర్సింగ్ సూపరింటెండెంట్ రత్నకుమారి, హెడ్ నర్స్ విజయకుమారి, సీపీవో నాగరాజుతో పాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# మసకబారుతున్న ఫోటోగ్రాఫర్ల జీవితం

## -ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో ఉన్న అమ్మ స్టూడియో లో బుధవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ అసోసియేషన్ యూనియన్ అధ్యక్షుడు అల్లా బాకాష్,గౌరవ అధ్యక్షులు శివారెడ్డి, ప్రసాద్ ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ వ్యవస్థాపకుడు లూయిస్ జాకస్ మండే డాగు రే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని వైయస్సార్ ఫోటో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి స్వీట్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రతి ఫోటోగ్రాఫర్ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఫోటోగ్రాఫర్ల జీవితం మసకబారి పోతుందన్నారు. స్మార్ట్ ఫోన్లు రావడంతో కోటగారపర్ల పరిస్థితి గడ్డు కాలంగా మారింది అన్నారు. ప్రభుత్వం ఫోటోగ్రాఫర్లను గుర్తించి వారిని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్లు మస్తాన్, సురేంద్ర, నారాయణ, సుధాకర్, ప్రసాద్, రాజా పాల్గొన్నారు.

# రామేశ్వర శివాలయంలో ప్రత్యేక పూజలు

## పలు విగ్రహాలు ప్రతిష్ట - భక్తులకు అన్నదానం

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని బ్రాహ్మణపల్లి రోడ్డు శ్రీరామహాల్ నాగలకట్ట వద్ద శివాలయంలో నూతనంగా శివలింగ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని మూడు రోజుల నుంచి ఆలయ నిర్వాహకులు పురోహితులు కన్నుల పండుగ నిర్వహించారు. బుధవారం ఆలయంలో శివలింగతోపాటు సాయిబాబా



విగ్రహం, నవగ్రహాలు, కనకదుర్గమ్మ తల్లి విగ్రహం, వినాయకమయ్య విగ్రహాలను ప్రతిష్టించారు. కీర్తిశేషులు అల్లూరు కోటయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఆలయ నిర్వాహకులు కేశవ కుటుంబ సభ్యులు, మహేష్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి హోమాలు అభిషేకాలు చేశారు, ఈ సందర్భంగా భక్తులకు దాతల సహాయంతో అన్న ప్రసాదాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, రేఖ నాగేంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పి జి ఆర్ ఎస్ సమస్యలుమండలంలో పరిష్కరించుకుందాం- తహసిల్దార్ బాలమ్మ



ప్రజాభూమి, పుట్లూరు. పుట్లూరు మండలంలోని ప్రజలు పి జి ఆర్ ఎస్ ద్వారా వచ్చే వినతులను మండల స్థాయిలోనే పరిశీలించి వీలైనంత త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని పుట్లూరు తహసీల్దార్ బాలమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలు పరిష్కారం కోసం అనంతపురం జిల్లా కార్యాలయం వద్దకు వెళ్లి ఇచ్చే వినతులను మండల స్థాయిలోనే సంబంధిత శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని ఫిర్యాదులను పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతామని ఆమె తెలిపారు.

# పీజీఆర్ఎస్ సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరిస్తాం-తహసీల్దార్, శేషారెడ్డి

ప్రజాభూమి, శింగనమల



శింగనమల మండల పరిధిలో ప్రజలు పీజీఆర్ఎస్ (ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ) ద్వారా అందజేసే సమస్యలను మండల స్థాయిలోనే పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని శింగనమల తహసీల్దార్ తెలిపారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం అనంతపురం జిల్లా కలెక్టరేట్ కు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, మండల స్థాయిలోనే సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని ఫిర్యాదులను పరిష్కరించేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. పీజీఆర్ఎస్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును అధికారులు బాధ్యతగా తీసుకుని, క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారం చూపాలని సూచించారు.ప్రజలకు సంబంధించిన రెవెన్యూ, పింఛన్లు, భూములు, రేషన్ తదితర సమస్యలను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తహసీల్దార్ తెలిపారు.

# జిల్లాలో నీటి కొరత పూర్తిగా తగ్గించాలని

**జలవనరుల శాఖ మంత్రి రామానాయుడు కోరిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ**

ప్రజా భూమి శింగనమల



అనంతపురం జిల్లాకు అందుతున్న హెచ్ఎల్‌సీ (తుంగభద్ర హై లెవల్ కెనాల్) నీటిని మరింత సమర్థవంతంగా సద్వినియోగం చేసుకోవడం, రైతులకు సాగునీటి ప్రయోజనం కల్పించడం వంటి అంశాలపై చర్చించడం జరిగింది. అలాగే అనంతపురం జిల్లాలో నీటి లభ్యత, కాలువల సామర్థ్యం, సాగునీటి పంపిణీ తదితర అంశాలపై చర్చించి, హెచ్ఎల్‌సీ నీటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ని ఈ సందర్భంగా కోరడరం జరిగింది.



## ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలో సభ్యులుగా చేరండి : పి.వి. ఫణి కుమార్ పిలుపు

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలో 18 సంవత్సరాలు నిండిన బ్రాహ్మణ మహిళలు, పురుషులు రూ. 600 చెల్లించి సభ్యులుగా చేరి, సొసైటీ ద్వారా అందుతున్న వివిధ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పి.వి. ఫణి కుమార్ పిలుపునిచ్చారు.బుధవారం విజయవాడలోని బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ బ్రాంచ్ నందు పలువురికి నూతన సభ్యత్వాలను అందజేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం బ్రాహ్మణుల సంక్షేమానికి సంపూర్ణంగా కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం బ్రాహ్మణుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఈ సందర్భంగా ఆయన మండిపడ్డారు.ఈ సందర్భంగా ఆయన సొసైటీ అందిస్తున్న పథకాల వివరాలను వెల్లడించారు. 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన సొసైటీ సభ్యులు ప్రమాదవశాత్తూ లేదా సహజంగా మరణించినప్పటికీ, వారి డెత్ సర్టిఫికేట్ సమర్పించిన వెంటనే కుటుంబ సభ్యులకు రూ. 50,000 ఆర్థిక సాయం అందజేస్తారని తెలిపారు. బ్రాహ్మణులంతా రూ. 600 తో సభ్యత్వం పొంది సంఖ్యాబలాన్ని పెంచుకోవడంతో పాటు ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో విజయవాడ బ్రాంచ్ మేనేజర్ గొర్తి శ్రీనివాస్‌తో పాటు పలువురు సొసైటీ ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటల్లో అంతర పంటగా పూల తోటలు జీవవైవిధ్యం, దిగుబడుల పెంపుపై స్వర్ణ భారత్ ట్రస్ట్‌లో అవగాహన, క్షేత్ర శిక్షణ




**ICAR-DFR (పూణే) శాస్త్రవేత్తల సాంకేతిక మార్గదర్శకత్వం**

**పూల కిట్లతో 15-20% పెరగనున్న పంట దిగుబడి, నాణ్యత కృష్ణా జిల్లా ఉద్యాన శాఖ, APCNF సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల శిక్షణా కార్యక్రమం**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

ఉద్యాన పంటల్లో అంతర పంటలుగా పూల తోటలను పెంచడం ద్వారా జీవవైవిధ్యాన్ని కాపాడుకోవడమే కాకుండా పంట దిగుబడులను విశేషంగా పెంచవచ్చని కృష్ణా జిల్లా ఉద్యాన అధికారి జె. జ్యోతి తెలిపారు. ఉంగుటూరు మండలం అత్కూరులోని స్వర్ణ భారత్ ట్రస్ట్ ప్రాంగణంలో ఉద్యాన శాఖ, ప్రకృతి వ్యవసాయ విభాగం (APCNF) సంయుక్త ఆధ్వర్యంలో 'పూల విత్తనాల మినీ కిట్ల వినియోగం - పరాగసంపర్కం, జీవవైవిధ్యం, దిగుబడుల పెంపు' అనే అంశంపై 18, 19 తేదీల్లో రైతులు, సిబ్బందికి రెండు రోజుల ప్రత్యేక అవగాహన, క్షేత్ర సందర్శన కార్యక్రమం నిర్వహించారు.శాస్త్రవేత్తల సాంకేతిక విశ్లేషణ–ముఖ్య అంశాలు:మిత్ర పురుగులకు ఆహారం, ఆశ్రయం: పూల కిట్లలో వివిధ కాలాల్లో పూచే మొక్కలను ఎంపిక చేయడం వల్ల తేనెటీగలు, సీతాకోకచిలుకలు, సాలీళ్ళు, గొల్ల భామలు, తూనీగలు వంటి పరాగసంపర్క కీటకాలతో పాటు శత్రు పురుగులను తినే మిత్ర పురు గులకు నిరంతరం ఆహారం, ఆశ్రయం లభిస్తాయి.15-20% దిగుబడి పెరుగుదల: పరాగసంపర్కం సక్రమంగా జరగడం వల్ల పండ్ల అమరిక, నాణ్యత పెరిగి మొత్తం పంట దిగుబడిలో 15 నుండి 20 శాతం వరకు మెరుగుదల సాధ్యమవుతుంది.IPM పద్ధతుల ఆవశ్యకత: రసాయనిక పురుగుమందుల వాడకా న్ని తగ్గించి, సమగ్ర కీటక యాజమాన్యం (IPM) పాటించడం ద్వారా పర్యావరణహిత స్థిరమైన వ్యవసాయం సాధ్యమవుతుందని ICAR-DFR కీటక శాస్త్రవేత్త డా. ధ్యానేశ్వర్ మధుకర్ ఫిరాకే, వేమగిరి పరిశోధనా కేంద్ర శాస్త్రవేత్త డా. రాజు స్పష్టం చేశారు.పెనమలూరు, ఉంగుటూరు మండలాల్లో క్షేత్ర సందర్శన:కార్యక్రమంలో భాగంగా 19వ తేదీన శాస్త్రవేత్తలు, అధికారులు ఉంగు టూరు, పెనమలూరు మండలాల్లోని ఉద్యాన తోటలను సందర్శించారు. పొలాల సరిహద్దుల్లో పూల కిట్ల ఏర్పాటు, పరాగసంపర్క కీటకాల కదలికలను ప్రత్యక్షంగా పరిశీలించి రైతులకు పలు సాంకేతిక సూచనలు అందించారు. హాజరైన అధికారులు &ప్రతినిధులు:కి జిల్లా ఉద్యాన అధికారి జె. జ్యోతి అధ్యక్షత వహించగా, APCNF జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ పార్థసారథి, అడిషనల్ ప్రాజెక్ట్ మేనేజర్ నాగ మల్లీశ్వరి, ఉద్యాన అధికారులు చందు జోసెఫ్, హరిచంద్, జె. కీర్తి, ఎన్. మాన స, ఎన్. రమేష్, APCNF సిబ్బంది మరియు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ఎండిపోయిన వరి పొలాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారులు

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి



బుధవారం మచిలీపట్నం మండలంలోని పోతేపల్లి, పోతిరెడ్డి పాలెం, పొట్లపాలెం తదితర గ్రామాలలో సకాలంలో నీరు అందక ఎండిపోయిన వరి పొలాలను కృష్ణాజిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ జ్యోతి రమణి, అసిస్టెంట్ డైరెక్టర్ రమాదేవి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పంట పొలాలను స్వయంగా పరిశీలించిన అనంతరం అధికారుల బృందం రైతులతో మాట్లాడి పంటల పరిస్థితిని సమీక్షించి, పలు కీలక సూచనలు చేసింది.ముఖ్యమైన సూచనలు:ఫసల్ బీమా గడువు పెంపు: వరి పంట ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించడానికి కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 31వ తేదీ వరకు గడువు పొడిగించిందని జెడిఏ తెలిపారు. ఇప్పటివరకు ప్రీమియం చెల్లించని రైతులు వెంటనే మీ-సేవ కేంద్రా ల ద్వారా నమోదు చేసుకోవాలని కోరారు.పెట్టుబడుల్లో జాగ్రత్త వహించాలి: రాబోయే నెలల్లో వర్షపా తం చాలా తక్కువగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోందని, కాబట్టి రైతులు పంటపై అధికంగా పెట్టుబడులు పెట్టి నష్టపోవద్దని హెచ్చరించారు.ఈ-క్రాప్ నమోదు తప్పనిసరి: ప్రతి రైతు తప్పనిసరిగా తమ పంట వివరాలను 'ఈ-క్రాప్' (e-Crop) లో నమోదు చేయించుకోవాలని అసిస్టెంట్ డైరెక్టర్ రమాదేవి స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలు, పరిహారం అందడానికి ఇది చాలా కీలకమని పేర్కొన్నారు.ఈ క్షేత్ర సందర్శన కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి (ఏవో) ఎం. రామ్ కుమార్, వ్యవసాయ సహాయకులు (ఏఏఓలు) స్టాన్లీ, ఏసు కుమారి, నాగేంద్రబాబులతో పాటు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## పులివెందులలో టిడిపి జెండా ఎగురవేస్తాం

**సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉంటా ప్రజాదర్బార్‌లో బీటెక్ రవి**



ప్రజాభూమి,పులివెందుల

పులివెందులలో టిడిపి జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) పిలుపునిచ్చారు.బుధవారం టిడిపి కార్యాల యంలో ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజల సమస్యలను అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని తెలిపారు. పులివెందుల అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తమ ధ్యేయమన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం

**రైతులకు,ప్రజలకు అండగా ఉంటామని ఆర్డీవో**

ప్రజాభూమి,పులివెందుల

ప్రజా సమస్యల, రైతు సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని ఆర్డిఓ



చిన్నయ్య అన్నారు. బుధవారం పులివెందుల ఆర్డీవో కార్యాలయానికి వచ్చిన పలువురు రైతులు, ప్రజలు తమ భూ సమస్యలు,ఇతర సమస్యలపై ఆర్డీవో చిన్నయ్యకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగాఅర్జీదారుల సమస్యలను నేరుగా ఆలకించిన ఆర్డీవో,ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి చట్టపరిధిలో తగిన న్యాయం చేస్తామని స్పష్టం చేశారు.రెవెన్యూ సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా వేగంగా చర్యలు తీసుకుంటామని అర్జీదారులకు భరోసా కల్పించారు.

## వడ్డెర సామాజిక వర్గానికి సముచిత స్థానం

**చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం**

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి




వడ్డెర సామాజిక వర్గానికి చెందిన అనంతపురం జిల్లా వాసి దలవాయి రమాదేవిని గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నామినేట్ చేయడంపై మచిలీపట్నంలోని వడ్డెర సామాజిక వర్గ ప్రజలు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. బుధ వారం బలరామునిపేటలో వడ్డెర సంఘం నాయకులు, స్థానిక ప్రజలు కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు.కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలుఈ సందర్భంగా వడ్డెర సామాజిక వర్గ నాయకులు మాట్లాడుతూ:రాజకీయ ప్రాధాన్యత: తమ వర్గానికి ఎమ్మెల్సీ పదవి కేటాయించి తగిన ప్రాధాన్యతనిచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.నాయకులకు అభినందనలు: వడ్డెరల అభివృద్ధికి అండగా నిలుస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, గనులు-భూగర్భ వనరుల శాఖ మంత్రి కొల్లు రవీంద్రలకు ధన్యవాదాలు తెలియజేశారు.ఆశాభావం: రమాదేవి నామినేషన్ వడ్డెరలందరికీ గర్వకారణమని, రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వంలో తమ వర్గం మరింత అభివృద్ధి చెందుతుందనే నమ్మకం ఉందన్నారు.పాల్గొన్న ప్రముఖులుఈ కార్యక్ర మంలో టీడీపీ సీనియర్ నాయకులు వేముల దుర్గారావు, శివరాత్రి నాగరాజు, వేముల అంజి, ఆలకుంట్ల వీరన్న, బోసు దుర్గారావు, బండారు నాగరాజు, బత్తుల దుర్గారావు, గొర్రెపాటి గోపీచంద్, క్లస్టర్ ఇన్‌చార్జి పళ్ళపాటి సుబ్రహ్మణ్యం, 50వ డివిజన్ ఇన్‌చార్జి నాగరాజు, స్థానిక వడ్డెర సంఘం నాయకులు మరియు పెద్ద సంఖ్యలో సామాజిక వర్గ ప్రజలు పాల్గొన్నారు.

## ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె చిత్రపటానికి ఫోటోగ్రాఫర్ల నివాళులు

**జగ్గయ్యపేటలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం**



జగ్గయ్యపేట, ప్రజాభూమి

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని జగ్గయ్యపేటలోని సాయి స్టూడియో వద్ద స్థానిక ఫోటోగ్రాఫర్ల సంఘం సభ్యులు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈకార్యక్రమం లో జగ్గయ్యపేట పరిసర ప్రాంతాల ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ వృత్తి పట్ల ఉన్న గౌరవాన్ని చాటుకున్నారు.స్మరణ క్షణాలను అపురూప జ్ఞాపకాలుగా మలిచే ఫోటోగ్రఫీ ప్రాముఖ్యతను మరియు లూయిస్ డాగురే అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. అనంతరం ఒకరికొకరు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకుంటూ, వృత్తిపరమైన ఐక్యతను చాటారు. ఈ కార్యక్రమంలో అల్లి సత్యనారాయణ, అనుమంచిపల్లి శీను, గార్లపాటి వాసు, అల్లి చంద్రశేఖర్, ఆలమూరీ శేషు, ఉదార వెంకట ఉపేంద్ర, గార్లపాటి రవి కిరణ్, బ్రహ్మం,అఖిల్, ల్యాబ్ నాగేంద్ర, యాదవ్ శీను, బుజ్జి, పద్మజా శ్రీను, కరీం, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలపై టిడిపిది సెల్ఫ్ డబ్బా



**- బీసీల నిజమైన నేస్తం కాంగ్రెస్**

**- ఏపీసీసీ మీడియా చైర్మన్ డా. ఎన్. తులసి రెడ్డి**

ప్రజాభూమి, వేంపల్లె

బీసీల విషయంలో తెలుగుదేశం పార్టీది సెల్ఫ్ డబ్బా అని ఏపీసీసీ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డా. ఎన్. తులసి రెడ్డి విమర్శించారు. బుధవారం స్థానిక పట్టణంలో విలేకరులతో తులసి రెడ్డి మాట్లాడుతూ.. టిడిపిది ఆవిర్భావానికి ముందే బీసీల సాధికారతకు కాంగ్రెస్ పార్టీ కృషి చేసిందన్నారు. విద్య, ఉద్యోగాల్లో వెనుకబడిన తరగతులకు 25 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్‌దేనని తెలిపారు. అప్పటికి టీడీపీ, జనసేన, వైఎస్సార్‌సీపీ పార్టీలు ఉనికిలోనే లేవన్నారు. బీసీ కార్పొరేషన్, కమిషన్, డైరెక్టరేట్‌లను కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. బీసీల కోసం ప్రత్యేక హాస్టళ్లు, గురుకుల పాఠశాలలు, స్టడీ సర్కిళ్లు, ధోబీఘాట్లు కూడా కాంగ్రెస్ హయాంలోనే ప్రారంభమయ్యాయని తెలిపారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు 1994లోనే చట్టం చేశామని పేర్కొన్నారు. ఆ చట్టాన్ని తానే చేసినట్లు ఏపీ సీఎం చంద్రబాబు చెప్పుకోవడం శోచనీయమన్నారు. బీసీలకు న్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీ అయితే, తామే చేసినట్లు టీడీపీ చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని తులసి రెడ్డి అన్నారు.

## సమయం పాటించని ఓటర్ వెరిఫికేషన్ అధికారులు

**మండల ప్రజల ఆగ్రహం**



ప్రజాభూమి శింగనమల

శింగనమల మండల కేంద్రం తాసిల్దార్ కార్యాలయంలో ఓటర్ వెరిఫికేషన్‌లో అభ్యంతరాలు ఉన్న ఓటర్లకు సంబంధించి అధికారులు నిర్ణయించిన సమయాల అమలుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అభ్యంతరాలు స్వీకరించాల్సి ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అధికారులు నిర్దేశిత సమయాలను పాటించడం లేదని ఆరోపణలు,వినిపిస్తున్నాయి అధికారులు తమకు అనుకూలమైన సమయాల్లో మాత్రమే కార్యాలయానికి వస్తున్నారని, దీంతో అభ్యంతరాలు తెలియజేయడానికి వచ్చిన ఓటర్లు ఇబ్బందులు పడుతున్నారని పలువురు వాపోతున్నారు. మరోవైపు, కార్యాలయానికి వచ్చిన వారిని 3 గంటల నుంచి 5 గంటల మధ్య రావాలని సూచిస్తున్నారని, సమయం దాటితే అభ్యంతరాలు స్వీకరించబోమని చెబుతున్నారని వారు పేర్కొంటున్నారు.కలెక్టర్ స్పష్టంగా నిర్దేశించిన సమయాలను అధికారులు తప్పనిసరిగా పాటించాలని, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## సముద్రంలో వేటకు వెళ్తే శవమై వచ్చాడు..

**మునిగిపోయిన మత్స్యకారుడు పల్లేటి రాజు నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర రూ. 25 వేల తక్షణ సాయం.. రూ. 10 లక్షల పరిహారం హామీ!**



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

తీర ప్రాంతంలో విషాద ఛాయలు అలముకున్నాయి. సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారుడు పల్లేటి రాజు అకాల మరణం ఆ కుటుంబాన్ని తీవ్ర తీవ్ర శోకసంద్రంలో ముంచెత్తింది. మచిలీపట్నం తాళ్లపాలెం వైఎస్ఆర్ ఫిషర్ మెన్ కాలనీకి చెందిన రాజు మూడు రోజుల క్రితం వేటకు వెళ్లి ప్రమాద వశాత్తూ గల్లంతయ్యాడు.ఘటన సమాచారం తెలిసిన వెంటనే సమీపంలో ఉన్న 100 బోట్లతో గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ రాజు ఆచూకీ దొరకలేదు. అనంతరం పోలీసు, మెరైన్ అధికారులు రెండు రోజుల పాటు నిరంతరం శ్రమించి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అన్ని లాంఛనాలు పూర్తి చేసిన అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

కంటిపాపలా ఆదుకుంటాం: మంత్రి కొల్లు రవీంద్రబాధిత కుటుంబాన్ని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రత్యక్షంగా పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

తక్షణ ఆర్థిక సాయం: బాధిత కుటుంబానికి రూ. 25,000 తక్షణ ఆర్థిక సాయాన్ని అందజేశారు.

ప్రభుత్వ పరిహారం: త్వరలోనే ప్రభుత్వ పరంగా రూ. 10 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చారు.ఆదుకునే బాధ్యత మనదే: రాజు అకాల మృతి నన్ను తీవ్రంగా కలచివేసింది. ఈ నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా అన్ని విధాలా ఆదుకుంటాం.సురక్షిత వేట ముఖ్యం.. అప్రమత్తత అవసరం!తరచూ సముద్రంలో ఇలాంటి ప్రమాదాలు జరిగి అమాయక మత్స్యకారులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.

మత్స్యకారులు వేటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా లైఫ్ జాకెట్లు ధరించాలని కోరారు.మన జాగ్రత్తలో మనం ఉండటమే ప్రమాదాల నుంచి కాపాడుతుందని సూచించారు.బోట్ల లైసెన్సుల మంజూరు విషయంలో కొందరి నిర్లక్ష్యం కనిపిస్తోందని, అధికారులతో సమీక్షించి తగిన కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఘనంగా జిల్లా స్థాయి యోగా పోటీలు ముగింపు




**- రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా క్రీడాకారుల ఎంపిక**

ప్రజాభూమి, వేంపల్లె

కడప జిల్లా యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యోగా పోటీలు బుధవారం స్థానిక పట్టణంలోని వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి బాల, బాలికలు, మహిళలు, పురుష క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ, రాయలసీమ యోగా స్పోర్ట్స్ ఇన్‌ఛార్జి మనోహర్‌రెడ్డి, అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మారం శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కార్యదర్శి తేజ, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు శ్రీరాములు రెడ్డి, వడ్డారపు రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విజేతలకు బహుమతులు అందజేశారు. వివిధ వయసు విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించారు. న్యాయ నిర్ణేతలు క్రీడాకారుల ప్రదర్శనలను పరిశీలించి ప్రతి విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను ఎంపిక చేశారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను




రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 29, 30 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో వైఎస్సార్ కడప జిల్లా తరపున పాల్గొంటారని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు.


Printed by Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at and published at DOOR NO. 19-4-378, S T V NAGAR, NEAR OLD TVS SHOW ROOM, OPPOSITE TIRUPATHI (URBAN) editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .PRGINo. "APTEL/25/A2316,Phone No. Cell : 9502116677

# సివిల్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ

జిల్లా లో వివిధ గ్రాంట్‌ల కింద చేపట్టిన సివిల్ పనులను వేగవంతంగా పూర్తి చేసి,ఆయా వసతుల ను ప్రజలకు అందుబాటు లోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేశీధిర ప్రసాద్ వివిధ శాఖల ఇంజనీర్లను ఆదేశించారు.బుధవారం స్థానిక కలెక్టరేట్ లో పంచాయితీరాజ్, ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ,రహదారులు-భవనాల శాఖ , కాకినాడ నగరపాలక సంస్థ కు చెందిన ఇంజనీర్ల తో వివిధ గ్రాంట్ ల కింద చేపట్టిన సివిల్ పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.తొలుత పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వ ర్యంలో 15 వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన విలేజ్ క్లినిక్‌ల నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా సీఎస్ఆర్,నాబార్డ్,ఎంపీ ల్యాడ్స్, జాతీయ ఆరోగ్య మిషన్,జిల్లా మినరల్ ఫండ్,ఆసుపత్రి అభివృద్ధి నిధులు తదితర గ్రాంట్ల కింద చేపట్టిన పనులను కూడా వేగవంతం చేసి, నిర్దేశిత వసతులను ప్రజలకు త్వరి తగతిన అందుబాటులోకి తీసుకు రావాలని సూచించారు. వివిధ మండలాల్లో పురోగతి లో ఉన్న వివిధ అభివృద్ధి పనులపై ఇంజనీర్లతో సమీక్ష నిర్వహించి ప్రతి పనికి నిర్దిష్ట గడువులను విధించి, వాటి ప్రకారం పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.అభివృద్ధి పనులకు అవసరమై న స్థలాల సేకరణలో ఎదుర వుతున్న సమస్యల పరిష్కా రంపై ఈ నెల 22వ తేదీ శనివారం ఆయా శాఖల అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిల్లా లోని ప్రాంతీయ ఆసుపత్రులు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పనపై ఏపీఎంఎస్ఐడీసీ ఇంజనీర్ల తో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఆసుపత్రుల్లో చేపట్టిన సివిల్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అత్యవసరమైన, అత్యధిక ప్రాధాన్యత కలిగిన సేవలను ముందుగా అందు బాటులోకి తీసుకువచ్చే విధంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతుల కల్పన చేపట్టాలని సూచించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన పారిశుద్ధ్య పనులను మరింత వేగవంతం చేయాలని కాకినాడ నగరపాలక సంస్థ ఇంజనీర్లను ఆదేశించారు. కాకినాడ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (కౌడా) పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను ఈ నెలాఖరులోగా ప్రారంభించాలని స్పష్టం చేశారు.ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన,ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన తదితర గ్రాంట్ ల కింద మంజూరైన పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.

జాతీయ ఆరోగ్య మిషన్ కింద మంజూరైన పనులను ఈ నెలాఖరు లోగా చేయాలని ఆదేశించారు. ఆయుష్ భవనాల నిర్మాణాలు ఎటువంటి జాప్యాలకు తావు లేకుండా చేపట్టాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో ఏపీఎంఎస్ఐడీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సీహెచ్ రత్నాకర్,డివిజనల్ ఇంజనీర్ సిహెచ్. చక్రవర్తి, డీసీహెచ్ఎస్ డాక్టర్ మహేష్, పంచాయతీరాజ్ సూపరింటెండెంట్ ఇంజనీర్ రామకృష్ణారెడ్డి, రహదారులు- భవనాల శాఖ కాకినాడ కార్యనిర్వాహక ఇంజనీర్ టి.భార్గవి, పెద్దాపురం కార్యనిర్వాహక ఇంజనీర్ కె.రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ పోర్టును జాతీయ రహదారి 216తో అనుసంధానం

## నాలుగు వరుసల గ్రీన్ ఫీల్డ్ హైవే రహదారి నిర్మాణానికి కసరత్తు..



ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ

కాకినాడ పోర్టు దక్షిణ ద్వారం నుంచి ఉప్ప లంక వద్ద ఉన్న జాతీయరహదారి వరకు సుమారు 5కిలోమీటర్ల మేర ఈ కొత్త రహదారి ని నిర్మించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు.కాకినాడ పోర్టు దక్షిణ ప్రాంతం నుండి జాతీయ రహదారి సంఖ్య 216 వరకు నాలుగు వరుసల గ్రీన్ ఫీల్డ్ రహదారిని నిర్మించేందుకు బుధవారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధ్యక్షతన.. భాగస్వామ్య శాఖ అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ రహదారుల సంస్థ అధికారి బి. కృష్ణ మూర్తి..ఈకాకినాడ పోర్టు దక్షిణ ప్రాంతం నుండి జాతీయ రహదారి 216 వరకు నాలుగు వరుసల గ్రీన్ ఫీల్డ్ రహదారిని నిర్మించే ప్రాజెక్టు కు సంబంధించి గత జూలై నెల లో గౌరవ ప్రజాప్రతినిధుల తో నిర్వహించిన మొదటి సమావేశంలో సూచించిన సూచనలు, ఇందుకు అను గుణంగా క్షేత్రస్థాయిలో పరిశీలించిన వివరాల సమగ్ర నివేదికపై ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ.. కాకినాడ పోర్టు దక్షిణ ద్వారం నుంచి ఉప్పలంక వద్ద ఉన్న జాతీయ రహదారి వరకు సుమారు 5 కిలోమీటర్ల మేర ఈ కొత్త రహదారిని నిర్మించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం పోర్టు నుండి వచ్చే సరుకు రవాణా వాహనాలు కాకినాడ నగరం గుండా సుమారు 27 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోందని,దీనివల్ల సమయం,రవాణా ఖర్చులు పెరుగుతున్నాయని తెలిపారు.కొత్తగా నిర్మించనున్న ఈ ఐదు కిలోమీటర్ల రహదారి వల్ల రవాణా దూరం 22 కిలోమీటర్లు తగ్గడమే కాకుండా,ప్రయాణ సమయం 30 నుండి 40 నిమిషాల వరకు ఆదా అవుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ ప్రాజెక్టు ద్వారా నగరంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు, రహదారి భద్రత మెరుగుపడటం,ఇంధన ఆదా, పర్యావరణకాలుష్యం తగ్గడం,స్థానికులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ రహదారి మార్గనిర్ణయం, భూసేకరణ వంటి అంశాల లో పర్యావరణ, చట్టపరమైన నిబంధనలను ఖచ్చితంగా పాటించాలన్నారు. ఈ సమావేశంలో కాకినాడ పోర్టు, రైల్వే, అటవీ, మత్స్యశాఖ అధికారులు సూచించిన సూచనలను.. ఎన్.హెచ్.ఏఐ అధికారులు సిద్ధం చేసిన అలైన్మెంట్ తో మరోక దఫా సరిచూసు కోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.నాలుగు వరుసల గ్రీన్ ఫీల్డ్ రహదారి ప్రాజెక్టు పనులను వేగవంతం చేసేందుకు అవసరమైన సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్.. సంబంధితశాఖాధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి డా.టి. తిప్పే నాయక్ ఇతర భాగస్వామ్య శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఒకే చోట పునరావాసం కల్పించాలి

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం



గిరిజనేతర పోలవరం నిర్వాసితులందరికీ ఒకే చోట పునరావాసం కల్పించాలనీ, వైస్ ఎంపీపీ భవాని ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. వడ్డిగూడెం గ్రామంను వీఆర్పురం గ్రామంతో పా టు తాడువాయ, కొయ్యలగూడెం ప్రాంతాలలో పునరావాసం కల్పించాలనీ, గతంలో ప్రాజెక్ట్ అధికారి వారు చెప్పిన మాట ప్రకారమే గిరిజనేత్రులందరికీ ఒకే చోట పునరావువాసం ఏర్పాటు చేయాలనీ ఆమె కోరారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం త్యాగం చేస్తున్న గిరిజనే తర నిర్వాసితుల కుటుంబాలను విడదీసి వేర్వేరు ప్రాంతాలకు తరలించడం సమంజసం కాదని, తమ బంధువులు, కుటుంబ సభ్యులు, పరిచయస్తులు ఉన్న ప్రాంతాల్లోనే వడ్డీ గూడెం గ్రామ స్తులకు పునరావాసం కల్పించాలని, వి.ఆర్.పురం మండల వైస్ ఎంపీపీ భవాని అధికారులను కోరారు. గతంలో ప్రాజెక్టు అధికారులు ఇచ్చిన హామీ మేరకు గిరిజనేతర పోలవరం నిర్వాసి తులందరికీ ఒకే ప్రాంతంలో పునరావాసం కల్పించి, అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటు చేసిన అనంతరం మాత్రమే తరలింపు చర్యలు చేపడతామని చెప్పారని ఆమె గుర్తు చేశారు. ప్రస్తుతం గిరిజనేతర నిర్వాసిత కుటుంబాలకు తాడువాయి, కొయ్యలగూడెం పరిసర ప్రాంతా ల్లో ఇళ్ల కేటాయింపులు చేసి, ఒడ్డుగూడెం గ్రామంలో మరి కొన్ని కుటుంబాలకు మాత్రమే కొత్త పల్లికి తరలించే చర్యలు చేపట్టడం వల్ల కుటుంబాలు, బంధువులు విడిపోయే పరిస్థితి ఏర్పడు తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తపల్లి ప్రాంతానికి వెళ్లడం తమకు ఇష్టం లేదని పలువురు నిర్వాసితులు చెబుతున్నారని, తరతరాలుగా బంధాలు, అనుబంధాలతో కలిసి మెలిసి జీవిస్తున్న కుటుంబాలను ఒక్కసారిగా వేర్వేరు ప్రాంతాలకు పంపడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని భవాని తెలిపారు.

### కాజులూరు మండలంలో అకాడమిక్ ఇన్ స్ట్రక్టర్ల కోసం దరఖాస్తులకు ఆహ్వానం.

-మండల విద్యాశాఖ అధికారి డేవిడ్.

ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు.



రెండు హిందీ పండిట్ పోస్టులు ఖాళీలు భర్తీకోసం కాజులూరు మండల పరిధిలో అకాడమిక్ ఇన్ స్ట్రక్టర్లగా పనిచేయడానికి అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు కాజులూరు మండల విద్యాశాఖాధికారి డేవిడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.దరఖాస్తులు చివరి తేదీ ఈ నెల 21వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ఎస్ జి టి పోస్ట్ కి నెల జీతం 10 వేల రూపాయలు అలాగే స్కూల్ అసిస్టెంట్ పోస్టుకి 12 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు సంబంధిత విద్యార్హతలు , ప్రభుత్వ నిబంధనలు పాటించాలని,హిందీ భాషలో మంచి పరిజ్ఞానం కలిగి ఉండాలని అన్నారు.అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ నెల 21వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రకటనలో పేర్కొన్నారు.పూర్తి వివరాలకు కాజులూరు మండల విద్యాధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

### రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబుకి జనసేన యువనేత నాగేంద్ర శుభాకాంక్షలు.

ప్రజా భూమి ప్రతినిధి-కాజులూరు



రాజ్యసభ సభ్యులు, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ సానా సతీష్ బాబు పుట్టినరోజు పురస్కరించుకుని దేగల నాగేంద్ర ఫౌండేషన్ అధినేత ,జనసేన యువనేత బంధనపూడి మాజీ సర్పంచ్ దేగల తిరుమలవేణి సత్యనారాయణ తనయుడు దేగల నాగేంద్ర ఒక ప్రకటన ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు సతీష్ బాబు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై ఆయన నిరంతరం స్పందిస్తూ అండగా నిలుస్తున్నారని కొనియాడారు. కాకినాడ, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల్లో ఏ కార్యక్రమం తలపెట్టినా ఆయన వంతు పాత్ర ప్రత్యేకంగా ఉంటుందని నాగేంద్ర అన్నారు.పెన్షన్లు, నివాస గృహాలు, ఉద్యోగ అవకాశాలు వంటి ఏఅవసరమొచ్చినా తనవంతు సహాయ సహకారాలు అందిస్తూ నిరుపేదలకు ఆసరాగా నిలుస్తున్నారని నాగేంద్ర ఆయన సేవలను కొనియాడారు. సానా సతీష్ బాబు ఫౌండేషన్ ద్వారా ఉమ్మడి జిల్లాల్లో అనేక సామాజిక, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ముఖ్యంగా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడా పోటీలు నిర్వహించడంతో పాటు వైద్య సహాయం కోరే రోగులకు సీఎం రిలీఫ్ ఫండ్ అందిస్తూ ఎంతోమందికి భరోసానిచ్చారని వెల్లడించారు. ఢిల్లీలో బిజీగా ఉన్నప్పటికీ ప్రతి క్షణం ఇక్కడి ప్రజల సంక్షేమం గురించే ఆలోచిస్తూ సేవలు అందిస్తున్న ఆయన నిండు నూరేళ్లు ఆరోగ్యంగా వర్ధిల్లాలని కోరుకుంటూ, ఆయన తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.అలాగే బందనపూడి మాజీ సర్పంచ్ దేగల తిరుమలవేణి,దేగల సత్యనారాయణ తదితరులు సతీష్ బాబు కు శుభాకాంక్షలు తెలియజేశారు.

### స్టీల్‌వెల్‌పేటలో గడపగడపకు వైఎస్సార్



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

రామచంద్రపురం పట్టణ పరిధిలోని 2వ వార్డ్ స్టీల్‌వెల్‌పేటలో నిర్వహించిన గడపగడపకు వైఎస్సార్ కార్యక్రమంలో మాజీ రాజ్య సభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, రామచంద్రపురం కోఆర్డినేటర్ పిల్లి సూర్య ప్రకాష్ వైసిపి శ్రేణులతో పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకున్నారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజల సమస్యలను, స్థానిక అవసరాలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులను గెలిపిస్తే 2వ వార్డ్ అభివృద్ధికి మరింత ప్రాధాన్యతనిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని సూర్యప్రకాష్ కోరారు.ఈ కార్యక్ర మంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ఏజెన్సీ ప్రాంతంలో 100% ఉద్యోగాలు గిరిజనులతో భర్తీ చేయాలి

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.



ఏజెన్సీ ప్రాంతంలో 100% ఉద్యోగాలు గిరిజనులతో భర్తీ చేయాలనీ, అలాగే గిరిజన చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని కోరుతూ, మండలంలోని రేకపల్లి సెంటర్లో ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఒక్కరోజు రిలే నిరాహార దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పులి సంతోష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల్లో గిరిజనులకి ఇచ్చిన హామీ వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న కనీసం గిరిజనులకు ఇచ్చినటువంటి హామీ విషయంలో గిరిజన ఎమ్మెల్యేలు కూడా అసెంబ్లీలో ప్రస్తావించడం గాని, తీర్మానం ప్రవేశపెట్టడం గాని, జరగలేదు కాబట్టి తక్షణమే అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులతోటే 100% ఉద్యోగాలు భర్తీ చేసే విధంగా ఉద్యోగ నియామక చట్టం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే 1/70 చట్టం రక్షణకై ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ దీక్ష కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు సున్నం రాజులు, మండల ఎంపీపీ కారం లక్ష్మి, ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి పూణే ప్రదీప్ కుమార్, ఆదివాసీ నాయకులు సోయం చిన్నబాబు, పంకు సత్తిబాబు, సోడి మల్లయ్య, సారా పాండరాజు, గొర్రె వెంకటేశ్వర్లు, కుంజ కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

### వాహనాలను ఆకస్మిక తనిఖీ చేసిన సీఐ ఎస్ఐ..

ప్రజాభూమి ప్రతినిధి-కూనవరం

మండలంలోని జగ్గవరం క్రాస్ రోడ్డు వద్ద ఎటపాక సీఐ వి శ్రీకృష్ణ స్థానిక ఎస్ఐ బొడ్డు రామ కృష్ణ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా ఎవరికైతే వాహనాలకు సంబంధించి పత్రాలు లేనివారికి పత్రాలు తమ వద్ద ఉంచుకోవాలని అలాగే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని మద్యం సేవించకుండా అతివేగం వెళ్లకుండా వాహనాన్ని నడపాలని మీ ఇంటి వద్ద మిమ్మల్ని నమ్ముకొని ఒక కుటుంబం ఉందని వారికి అవగాహన కల్పించారు అలాగే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. యువతకు మద్యం గంజాయి దుర్వ్యసనాలకు దూరంగా ఉండాలని విద్యతో అన్ని సాధించవచ్చు ఆటల్లో నైపుణ్యం సంపాదించాలని వారు



తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీలకు రాజకీయ ప్రాధాన్యం టీడీపీతోనే...


- స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లపై హర్షం
- 2వ డివిజన్‌లో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం.. ఇంటింటికీ స్వీట్ల పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ రూరల్

బీసీలకు స్థానిక సంస్థల్లో తిరిగి మెరుగైన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై బీసీ వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోందని టీడీపీ కాకినాడ రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి దంపతులు అన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ పిల్లి దంపతుల ఆధ్వర్యంలో 2వ డివిజన్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి దంపతులు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల్లో బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెంచిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని అన్నారు. ఎన్టీఆర్ హయాంలో 1986లో స్థానిక సంస్థల్లో బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పించారని, 1995లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఈ కోటాను 34 శాతానికి పెంచినట్లు తెలిపారు. ఆ రిజర్వేషన్లు తదుపరి స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కొనసాగాయని పేర్కొన్నారు.అయితే గత వైసీపీ ప్రభుత్వం బీసీలకు న్యాయం చేస్తామని చెప్పి స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించిందని పిల్లి అనంతలక్ష్మి విమర్శించారు. దీంతో వేలాది మంది బీసీలకు రాజకీయ అవకాశాలు దూరమయ్యాయని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో 50కి పైగా బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసినప్పటికీ కనీసం కూర్చోవడానికి కుర్చీలు కూడా వేయకుండా అవమానించిందని ధ్వజమెత్తారు.

**బీసీలకు న్యాయం చేసే దిశగా నిర్ణయం**


స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు గ్రామీణ స్థానిక సంస్థల్లో 34 శాతం, పట్టణ స్థానిక సంస్థల్లో 33.13 శాతం రిజర్వేషన్లు అమలు చేసే దిశగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం బీసీలకు రాజకీయంగా మరింత అవకాశాలు కల్పిస్తుందని పిల్లి అనంతలక్ష్మి అన్నారు.స్థానిక సంస్థలకు ఎన్నికైన ప్రజాప్రతినిధుల ద్వారా గ్రామాలు, పట్టణాల సమస్యలను మరింత సమర్థంగా పరిష్కరించుకునే అవకాశం ఉం



టుందని తెలిపారు. స్థానిక సంస్థలకు కేంద్రం నుంచి వచ్చే ఆర్థిక సంఘం గ్రాంట్లు కూడా కీలకమని పేర్కొన్నారు.16వ ఆర్థిక సంఘం 2026-31 కాలానికి ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ స్థానిక సంస్థలకు సుమారు 16,627 కోట్లు, పట్టణ స్థానిక సంస్థలకు సుమారు 12,158 కోట్ల గ్రాంట్లను సిఫారసు చేసిందని అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయన్నారు.

**బీసీ నేతలపై కేసులతో వేధింపులు**

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో టీడీపీకి చెందిన బీసీ నాయకులను రాజకీయంగా లక్ష్యంగా చేసుకుని కేసులు పెట్టి వేధించారని పిల్లి అనంతలక్ష్మి ఆరోపించారు. అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, అయ్యన్నపాత్రుడు, పల్లా శ్రీనివాస్, కోన రవికుమార్ వంటి బీసీ నాయకులు గతంలో ఎదుర్కొన్న ఇబ్బందులను ఆమె ప్రస్తావించారు.అదేవిధంగా టీడీపీకి మద్దతుగా నిలిచిన బీసీ వర్గాలకు చెందిన పలువురిపై దాడులు, వేధింపులు జరిగాయని ఆరోపించారు. రేపల్లెలో అమర్నాథ్ గౌడ్ అనే కుర్రాడిని పెట్రోల్ పోసి తగలబెట్టారని,తోట చంద్రయ్య, కంచర్ల జయయ్య, నందం సుబ్బయ్య వంటి టీడీపీ కార్యకర్తలు, నాయకులు పార్టీ కోసం ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు.



**ఇంటింటికీ రెండేళ్ల పాలనపై ప్రచారం**

పాలాభిషేకం అనంతరం పిల్లి అనంతలక్ష్మి, టీడీపీ నాయకులు 2వ డివిజన్‌లో ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన కార్యక్రమాలపై కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజల నుంచి అభిప్రాయాలను తెలుసుకుంటూ, స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సామాజిక భద్రత, యువతకు ఉపాధి అవకాశాలు తదితర సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా టీడీపీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు.

బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెంచడంతో పాటు స్థానిక సంస్థలను బలోపేతం చేయడం ద్వారా గ్రామీ ణ, పట్టణ ప్రాంతాల అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని పిల్లి అనంతలక్ష్మి అన్నారు. బీసీలకు సామాజిక న్యాయం, రాజకీయ సాధికారత కల్పించడంలో టీడీపీ ముందుంటుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, క్లస్టర్ కన్వీనర్ లు,డివిజన్ కమిటీ , బూత్ కన్వీనర్లు, బీసీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాభూమి



## ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి–చాట్రాయి

చాట్రాయి మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం చాట్రాయిలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల ఫోటోగ్రాఫర్స్ యూనియన్ ప్రసిడెంట్ సవరం రామారావు ఆధ్వర్యంలో చాట్రాయి మండల ఫోటోగ్రాఫర్స్ అందరూ ఐక్యంగా చాట్రాయిలో సమావేశమై ఫ్లెక్సీలతో ర్యాలీ నిర్వహించి లూయిస్ డాగ్యురే చిత్ర పటానికి పుష్పగుచ్ఛం సమర్పించి పూలతో అభిషేకం చేసి తదనంతరం కేక్ కటింగ్ చేసి తదుపరి సీనియర్ ఫోటోగ్రాఫర్స్ అందరికీ షీల్డ్,శాలువాలతో సన్మానం చేసి యూనియన్ లో సభ్యులుగా ఉన్న ప్రతి ఒక్కరికి మొమెంటోళ్లు అంద చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రసిడెంట్ సవరం రామారావు ,సీనియర్ ఫోటోగ్రాఫర్స్ సోమిశెట్టి శ్రీనివాసరావు,పడగా షణ్ముఖ, వైస్ ప్రెసిడెంట్ గమిడిమిల్లి ప్రభాకర్, ట్రెజరర్ లింగోజు మురళి, సెక్రటరీ రెబ్బ సుమన్, జాయింట్ సెక్రటరీ ఇజ్జగాని కేశవ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు. పాలకొల్లు ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ ట్రేడ్ వెల్ఫేర్ అసోసియేషన్ 211/25 భవనం నందు యూనియన్ సభ్యులు మరియు పెద్దల ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ డే దినోత్సవాన్ని పురస్కరించుకొని అంగరంగ వైభవంగా యూనియన్ సభ్యుల ప్రోత్బలంతో యూనియన్ బిల్డింగ్ వద్ద ఉన్నటువంటి డాగురె విగ్రహానికి పూలమాలతో సత్కరించి తదుపరి కేక్ కటింగ్ కార్యక్రమం జరుపుకొని ఒకరికొకరు అభినందనలు తెలియ జేసుకున్నారు. ఈ సందర్భంగా విశ్వమానవ వేదిక (పాలకొల్లు) వృద్ధాశ్రమం కు వెళ్లి అక్కడ వృద్ధులకు పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ . గౌరవ అధ్యక్షులు . పెంచెట్టి శ్యామ్ బాబు అధ్యక్షులు . శీలం గంగాధర్ , కార్యదర్శి. వర్ధినీడి దుర్గారామప్రసాద్ , ట్రెజరర్. చెల్లుబోయిన యుగంధర్ శ్రీనివాస్ మరియు కార్యవర్గ సభ్యులు, సీనియర్ ఫోటోగ్రాఫర్స్ మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## వలసగట్టును పరిశీలించిన మైనింగ్ అధికారులు



ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలం తాడేపల్లి చొప్పరి మెట్ల గ్రామ పరిధిలోని వలసగట్టును బుధవారం మైనింగ్ అధికారులు పరిశీలించారు. పి.జె.ఆర్‌లో అందిన ఫిర్యాదు మేరకు గట్టును పరిశీలించిన అధికారులు, మైనింగ్ లీజుదారులకు సరిహద్దు రాళ్లు ఏర్పాటు చేసి బౌండరీ లైన్‌ను నిర్ధారించారు. ఇప్పటివరకు మైనింగ్ జరిగిన పరిధిని గుర్తించి, సంబంధిత వివరాలను సేకరించి ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తామని ఏలూరు జిల్లా ఇన్‌చార్జి డీడీ వెంకటరత్నం తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ సర్వేయర్ శ్రీనివాసరావు, ఆగిరిపల్లి మండల సర్వేయర్ రామకృష్ణ, వీఆర్వో ఆంజనేయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన బొజ్జల రిషిత రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి–శ్రీకాళహస్తి టౌన్



పట్టణంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మదన్ మోహన్ నాయుడు' కుమారుని వివాహ రిసెప్షన్ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సంతోషకరమైన వేడుకకు బొజ్జల రిషిత రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బొజ్జల రిషిత రెడ్డి నూతన దంపతులను ఆశీర్వదించి, వారి కుటుంబ సభ్యులతో పంచుకున్న ఆత్మీయ సంభాషణల విశేషా లు:మదన్ మోహన్ నాయుడు కుటుంబంలో జరుగుతున్న ఈ పండుగ లాంటి శుభకార్యంలో పాలుపంచుకోవడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. నూతన దంపతులకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్ల పాటు దిగ్విజయంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ వివాహ వేడుక వారి కుటుంబంలో మరింత ఆనందాన్ని నింపాలని ఆశీర్వదించారు.

## వీఓఏల సమీక్ష సమావేశంలో పాల్గొన్న పథక సంచాలకులు బి. శ్రీదేవి

ప్రజాభూమి ప్రతినిధి – బంగారుపాళ్యం

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గంలోని బంగారుపాళ్యం మండల మహిళా సమైక్య కార్యాలయంలో ఏపీఎం ఆధ్వర్యంలో వీఓఏల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పథక సంచాలకులు బి. శ్రీదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో మండల మహిళా సమాఖ్యల ద్వారా గ్రామ సంఘాలలో నిర్వహిస్తున్న అన్ని రకాల కార్యక్రమాలను సమీక్షించారు. గ్రామ సంఘాల పరిధిలో జరుగుతున్న కార్యకలాపాలు, స్వయం సహాయక సంఘాల పనితీరు, రుణాల చెల్లింపులు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. ప్రతి నెలా తాము చెల్లించిన అప్పుల వివరాలు, ఇంకా చెల్లించవలసిన అప్పుల వివరాలను 'మన డబ్బులు – మన లెక్కలు' యాప్ ద్వారా వాయిస్ రూపంలో విని తెలుసుకోవాలని పథక సంచాలకులు బి. శ్రీదేవి సూచించారు. స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన పుస్తకాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని తెలిపారు. అలాగే నాన్‌ఫామ్ ఎంటర్‌ప్రెన్యూర్లను, ఆహార ఉత్పత్తులను తయారు చేసే మహిళలను మరింతగా ప్రోత్సహించి వారి సంఖ్యను పెంచాలని సూచించారు. హెల్త్ అండ్ న్యూట్రిషన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటి వద్ద కిచెన్ గార్డెన్లను ఏర్పాటు చేసుకునేలా మహిళలను ప్రోత్సహించాలని తెలిపారు.
ఈ సమావేశంలో వీఓఏలతో పాటు సీసీలు, ఏపీఎం, ఎఫ్‌పీఓ, డీపీఎంయూ సిబ్బంది వై.ఎస్. రవికుమార్, సుబ్బారెడ్డి, హరిప్రసాద్, మధుసూదన్, శ్రీహరి, వేణు, మహిళా సమైక్య గ్రూప్ సభ్యులు, మహిళా సమైక్య కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు టీడీపీ శ్రేణులు సిద్ధం కావాలి

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం



రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు తెలుగుదేశం పార్టీ శ్రేణులంతా పూర్తి స్థాయిలో సంసిద్ధం కావాలని మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం పిలుపునిచ్చారు. రామచంద్రపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఆయన అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త చిత్త శుద్ధితో, సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని గ్రామ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీ యంత్రాంగాన్ని మరింత పటిష్టం చేయాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్న ప్రతి కుటుంబాన్ని కలిసి, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. టీడీపీకి కార్యకర్తలే వెన్నెముక అని పేర్కొన్న సత్యం పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తను గుర్తించి, వారికి తగిన ప్రాధాన్యత, గౌరవం కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పార్టీ విజయానికి కృషి చేసే నాయకులు, కార్యకర్తలకు భవిష్యత్తులో సముచిత గుర్తింపు లభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కొనేందుకు టీడీపీ శ్రేణులు ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో కార్యాచరణ ప్రారంభించాలని అన్నారు.

ప్రతి బూత్‌ను బలోపేతం చేసి, ప్రజలతో నిరంతరం మమేకమై పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. నాయకత్వం ఇచ్చే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కార్యకర్తలు ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాజులూరు,కె.గంగవరం, రామచంద్రపురం రూరల్ ,పట్టణ అధ్యక్షులు,డీసీలు,క్లస్టర్, కో–క్లస్టర్, సొసైటీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, యూనిట్, బూత్ స్థాయి సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి ఉత్తమ సేవా పతకం అందుకున్న క్లూస్ టీమ్ ఇన్‌చార్జ్

- **43 ఏళ్ల పోలీస్ సేవకు దక్కిన అరుదైన గౌరవం**
- **ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా పురస్కారం స్వీకరణ**

ప్రజాభూమి ప్రతినిధి–అనకాపల్లి

అనకాపల్లి జిల్లా పోలీస్ శాఖ ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో ఆర్ఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న సిరికి లక్ష్మీ నరసింహారావుకు ప్రతిష్టాత్మక ప్రెసిడెంట్ మెరిటోరియస్ సర్వీస్ మెడల్–2024 (ఉత్తమ సేవా పతకం) లభించింది. అమరావతి (నేలపాడు)లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. పోలీస్ విధుల్లో అత్యున్నత క్రమశిక్షణ, నిబద్ధతతో పాటు విశిష్ట సేవలు అందించినందుకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆయనను ఈ పురస్కారానికి ఎంపిక చేసింది.

**క్లూస్ టీమ్‌లో 25 ఏళ్ల విశేష సేవ**

లక్ష్మీ నరసింహారావుకు పోలీస్ శాఖలో 43 ఏళ్ల సుదీర్ఘ సేవా అనుభవం ఉంది. ఇందులో 25 ఏళ్లుగా విశాఖపట్నం సిటీ, అనకాపల్లి, ఏఎస్ఆర్ జిల్లాల్లో క్లూస్ టీమ్ విభాగంలో సేవలందించారు. హత్యలు, దొంగతనాలు, దోపిడీలు, అనుమానాస్పద మరణాలు తదితర కేసుల్లో సంఘటనా స్థలాల నుంచి కీలక భౌతిక ఆధారాలను నైపుణ్యంతో సేకరించారు. సేకరించిన ఆధారాలను ఎఫ్ఎస్ఎల్ ద్వారా దర్యాప్తు అధికారులకు అందించి, క్లిష్టమైన కేసుల్లో నిందితులకు న్యాయస్థానాల్లో శిక్షలు



పడేలా కీలకంగా వ్యవహరించారు. ఇప్పటివరకు ఆయనకు 70 క్యాష్ రివార్డులు, 20 జీఎస్సీలు, సేవా పతకం లభించాయి. వీటన్నింటికీ మకుటాయమానంగా ఇప్పుడు రాష్ట్రపతి ఉత్తమ సేవా పతకం దక్కడం విశేషం.

**ఎస్పీ తుహిన్ సిన్హా అభినందనలు**

రాష్ట్రపతి ఉత్తమ సేవా పతకం అందుకున్న ఆర్ఎస్‌ఐ లక్ష్మీ నరసింహారావును అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, బుధవారం తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, నేర దర్యాప్తులో శాస్త్రీయ ఆధారాల సేకరణ అత్యంత కీలకమని పేర్కొన్నారు. క్లూస్ టీమ్‌లో 25 ఏళ్లుగా లక్ష్మీ నరసింహారావు అందించిన సేవలు ప్రశంసనీయమని, ఆయన కృషికి దక్కిన సరైన గుర్తింపే ఈ పురస్కారమని కొనియాడారు. ఈ అవార్డు అనకాపల్లి జిల్లా పోలీస్ శాఖకు గొప్ప గౌరవమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు, క్లూస్ టీమ్ ఇన్‌స్పెక్టర్ టి. విజయ, తోటి సిబ్బంది పాల్గొని లక్ష్మీ నరసింహారావుకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

## జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం తిరుపతిలో
## కేంద్ర న్యాయశాఖ మంత్రిఅర్జున్ రామ్ మేఘవాలే వారిచే ఘనంగా ప్రారంభించబడిన ఉత్కర్ష మహోత్సవం 2026

ప్రజాభూమి ప్రతినిధి–తిరుపతి



జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం తిరుపతిలో రెండు రోజులపాటు నిర్వహించనున్న ఉత్కర్ష మహోత్సవం 2026ని ఈరోజు కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాలే ప్రారంభించడం జరిగింది. విశ్వవిద్యాల వైస్ –ఛాన్సర్ ప్రొ.జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి, శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ ప్రొ.మురళీ మనోహర్ పాటక్, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ కె వెంకట నారాయణ రావు మరియు వేదికపైన లక్నో క్యాంపస్ ఆచార్యులు ప్రొ.సర్వనారాయణ ఝా, కేంద్రీయ సంస్కృత విశ్వ విద్యాలయం శ్రీవాత్సవ, పెద్దలు మంత్రివర్యులకు ఆహ్వానం పలికి, స్వాగతించారు . అనంతరం దీప ప్రజ్వలనం చేసి ఈ ఉత్కర్ష మహోత్సవాన్ని ప్రారంభించడం జరిగింది. ముఖ్య అతిథి కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాలే మాట్లాడుతూ వికసిత భారత్‌కి దిశ, దశ చూపించేది సంస్కృతమే. సంస్కృతంలో ఉన్నటువంటి జ్ఞానాన్ని ప్రతి ఒక్కరూ చదివి అర్థం చేసుకొని, సామాజికంగా ఉపయోగపడే విధంగా తెలుసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. 2020 సెంట్రల్ సాంస్క్రిట్ యూనివర్సిటీ యాక్ట్ ద్వారా సెంట్రల్ సంస్కృత యూనివర్సిటీలు భారత దేశంలో సెంట్రల్ యూనివర్సిటీ హోదాను పొందడం జరిగిందని, ఈ మూడు కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయాల ద్వారా భారత దేశ సంస్కృతికి మూలమైనటువంటి సంస్కృత భాషను అధ్యయన అధ్యాపనం చేసి, అత్యంత ఉన్నత మార్గంలో ముందుకు వెళ్లడానికి ఒక దిక్సూచిగా ఆయన వర్ణించారు. ప్రపంచంలో కూడా సంస్కృత భాషలో ఉన్నటువంటి హిత వాక్యాలు, శ్లోకాలు గృహ ద్వారములకు కూడా రచించుకుని పెట్టుకోవడం సంస్కృత గౌరవాన్ని తెలియజేస్తుందని తెలియజేశారు. భారత ప్రభుత్వం సంస్కృత భాషను అభివృద్ధి పరచడానికి కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం ద్వారా అష్టాదశ ప్రాజెక్ట్ ద్వారా అనేక ప్రాజెక్టులు కూడా ఇస్తున్నామని తెలియజేశారు. సంస్కృతంలో ఉన్నటువంటి సాంకేతికత, విజ్ఞానం, అదేవిధంగా సంస్కృతంలో ఉన్నటువంటి శాస్త్రాలు, ఇతర ఆధునిక విషయాలతో కలిసి పరిశోధన చేసినట్లయితే ఉత్తమ ఫలితాలను సాధించవచ్చు అని తెలియజేశారు. మహోత్సవానికి విచ్చేసినటువంటి పండితులు, చక్కటి ఏదో మథన సదస్సులు నిర్వహించి తద్వారా సామాజిక ఉపయోగకరమైనటువంటి విషయాలను ఇతర విషయాలను వెలికి తీయాలని సూచించారు. అనంతరం విశ్వవిద్యాలయంలో మహా పరీక్ష ఉత్తీర్ణత సాధించినటువంటి అద్వైత వేదాంత విద్యార్థి వరదరాజన్ కు వేదాంతవిద్వన్మి సత్కారం మరియు నగదు బహుమతిని అందించారు. అంతటి చక్కటి విద్వాంసున్ని తయారు చేసినటువంటి గురువు అద్వైత వేదాంత విభాగ ఆచార్యులు డా.శ్రీహరి శివరాం దాయగుడే శాస్త్ర విధ్వన్మని బిరుదుతో సత్కరించడం జరిగినది. అదేవిధంగా కె.వి.ఎస్.ఎస్ అవధానికి, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం రిటైర్డ్ ఆచార్యుల ప్రొఫెసర్ ప్రతాప్ వారికి విశ్వవిద్యాలయం తరఫున ప్రాచ్య విద్యాభూషణ అవార్డులు ఇచ్చి సత్కరించడం జరిగినది. అనంతరం విశ్వవిద్యాలయం ద్వారా ప్రచురించబడిన సుమారు 25 పుస్తకాలకు పైగా లోకార్పణ చేసి, ఈ పుస్తక రచన ద్వారా లేఖకులు తెచ్చిన విషయాలను, పాఠకులు బాగా చదివి సంస్కృత జ్ఞానాన్ని సంపాదించాలని సూచించడం జరిగినది. అందరికీ ఉత్కర్ష మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విశ్వవిద్యాలయం వి.సి ప్రొ.కృష్ణమూర్తి మాట్లాడుతూ అర్జున్ మేఘవాల్ గారు అంతకుముందు కూడా విశ్వవిద్యాలయం విచ్చేసి ఉత్కర్ష మహోత్సవంలో వారి యొక్క శుభసందేశాన్ని అందించారు. మరి ఒకసారి ఆహ్వానం అంగీకరించి విశ్వవిద్యానికి రావడం వారికి సంస్కృత భాషా భారతీయ సంస్కృతి పై ఉన్నటువంటి అభిమాన గౌరవానికి ప్రతీక అని చెప్పి తెలియజేశారు వారికి విశ్వవిద్యాలయం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం శ్రీ లాల్ బహుదూర్ శాస్త్రి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం న్యూఢిల్లీ వి.సి ప్రొ.మురళీ మనోహర్ పాటక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా సంస్కృతాన్ని జనాభాషగా అధ్యయనం చేస్తూ, సంస్కృతం జ్ఞానాన్ని బాగా తెలుసు కుంటూ ముందుకు పోవాలని సూచించారు. మూడు విశ్వవిద్యాలయాల సంయుక్త ఆధ్వ ర్యంలో ఈ ఉత్కర్ష మహోత్సవం నిర్వహిం చడం ఆనందదాయకమైన విషయమని తెలియజేశారు. కార్యక్రమ కోఆర్డినేటర్ ప్రొ.కె.గణపతి భట్ సభా సంచాలకులుగా వ్యవహరించి కార్యక్రమాన్ని అంతటినీ అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగినది. అదేవిధంగా అడిషనల్ కోఆర్డినేటర్స్ డా.భారత భూషణ్ రథ్, డా. నాగరాజు భట్ కార్యక్రమాన్ని ఎంతో దిగ్విజయంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ కె వెంకటనారాయణ రావు, అక్కడమిక్ డీన్ ప్రొ.రజనీకాంత్ శుక్ల, లక్నో క్యాంపస్ ప్రిన్సిపాల్ ప్రొ.సర్వనారాయణ ఝా, కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఆచార్యులు శ్రీవాత్సవ మరియు విశ్వవిద్యాలయ స్టూడెంట్స్ వెల్ఫేర్ డీన్ ప్రొ. దక్షిణామూర్తి శర్మ విశ్వవిద్యాలయంలోని విభిన్న విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని అత్యంత దిగ్విజయంగా నిర్వహించడం జరిగింది.

# ఒక ఛాయాచిత్రం.. వెయ్యి మాటల భావం

- **క్షణాన్ని బంధించి.. శాశ్వత జ్ఞాపకంగా నిలిపే కళ ఫోటోగ్రఫీ**
- **సంఘటనలకు సజీవ సాక్ష్యాలుగా ఛాయాచిత్రాలు**
- **సమాజంలో ఫోటో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకం**
- **ప్రతిఒక్కరికీ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు**
- **ఫోటోగ్రఫీ పోటీల విజేతలకు నగదు బహుమతులు, సత్కారం**
- **ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి–విజయవాడ

ఒక ఛాయాచిత్రం.. వెయ్యి మాటల భావానికి ప్రతిరూపమని, ఒక క్షణాన్ని శాశ్వతంగా బంధించి ఆ క్షణంలోని భావోద్వేగాన్ని, సంఘటనను, చరిత్రను భావితరాలకు అందించే అద్భుతమైన కళ ఫోటోగ్రఫీ అని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా బుధవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో తొలుత జిల్లా కలెక్టర్ లక్ష్మీశ.. విజయవాడ ఆర్‌డీవో వెన్నెల శ్రీను, సమాచార, పౌర సంబంధాల శాఖ జోన్ – 2 ఆర్‌జేడీ పి.తిమ్మప్ప, జిల్లాస్థాయి ఫోటోగ్రఫీ పోటీల జ్యూరీ సభ్యులు టీఎస్ రెడ్డి (ఎఫ్ఆర్‌పీఎస్), సీహెచ్ విజయభాస్కరరావు (ఏఆర్‌పీఎస్), కె.రవికుమార్ తదితరులతో కలిసి ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగ్యురే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని.. ఫోటోగ్రఫీ అనేది క్షణాలను చిత్రాలుగా మలిచి, జ్ఞాపకాలను పదిలపరిచి, మాటలకు అందని కథలను ప్రపంచానికి చెప్పగల శక్తివంతమైన మాధ్యమం అని పేర్కొన్నారు. ఒక మంచి ఛాయాచిత్రం ఒక సంఘటనను సరైన విధంగా నిక్షిప్తం చేసి.. సమాజంలోని భావోద్వేగాలను, సంస్కృతిని, అభివృద్ధిని, ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. సమాజంలో జరుగుతున్న ముఖ్యమైన సంఘటనలను ప్రజలకు చేరవేయడంలో ఫోటో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమన్నారు. ఫోటో జర్నలిస్టుల్లోని ప్రతిభను ప్రోత్సహించి, గుర్తించి, సత్కరించేందుకు ఏటా జిల్లాస్థాయిలో ఫోటోగ్రఫీ పోటీలు నిర్వహిస్తున్నామని.. భవిష్యత్తులో వీడియో జర్నలిస్టులు, అమెచ్యూర్ ఫోటోగ్రాఫర్లను కూడా వీటిలో భాగస్వామ్యం చేస్తామన్నారు. ఈ పోటీల్లో



పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి అభినందనలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఆర్‌డీవో వెన్నెల శ్రీను మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సారథ్యంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు సంస్కృతి, కళలు, వారసత్వానికి కూడా ప్రాధాన్యమిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తూ ఫోటోగ్రాఫర్ల ప్రతిభను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఐఐ అండ్ పీఆర్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ పి.తిమ్మప్ప మాట్లాడుతూ జర్నలిస్టులు అక్షర సైనికులు అయితే ఫోటోగ్రాఫర్లు దృశ్య సైనికులు అని.. ఒక ఘటనను శాశ్వత జ్ఞాపకంగా పొందుపరిచే అద్భుత కళ ఫోటోగ్రఫీ అని పేర్కొన్నారు. ఫోటో జర్నలిస్టులు సమ దృష్టితో తీసే ఫోటోలు సామాజిక బాధ్యతకు ప్రతిరూపాలుగా నిలుస్తాయని, ఓ గొప్ప మార్పునకు, అభివృద్ధికి దోహదపడతాయని తిమ్మప్ప అన్నారు. ప్రముఖ ఫోటోగ్రాఫర్ టీఎస్ రెడ్డి, సీనియర్ ఫోటోగ్రాఫర్ విజయభాస్కరరావు తదితరులు ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు ఫోటోగ్రాఫర్ల తరఫున కలెక్టర్ లక్ష్మీశకు ధన్యవాదాలు తెలియజేశారు.

**27 మంది విజేతలకు నగదు బహుమతులు:**
ఆంధ్రప్రదేశ్ సంస్కృతి, వారసత్వం, పర్యాటకం, యువత, పీ4, ఆర్థిక అభివృద్ధి, సంక్షేమం, ఉత్తమ న్యూస్ పిక్చర్స్ విభాగాల్లో పోటీలు నిర్వహించగా... మొత్తం 221 ఛాయాచిత్రాల ఎంట్రీలుగా రాగా.. 27 ఉత్తమ ఛాయాచిత్రాలను జ్యూరీ సభ్యులు ఎంపిక చేశారు. వీరికి కలెక్టర్ లక్ష్మీశ అతిథులతో కలిసి నగదు బహుమతులు, ప్రశంసాపత్రం, జ్ఞాపికలను అందజేసి సత్కరించారు. కేటగిరీ 1 ఆంధ్రప్రదేశ్ సంస్కృతి, వారసత్వం, పర్యాటకంలో ప్రథమ బహుమతి వైవీవీ సత్యనారాయణ, ద్వితీయ బహుమతి ఎన్.కిశోర్, తృతీయ బహుమతి ఎం.ప్రశాంత్ సాధించగా యు.దుర్గారావు, పి.ప్రసాద్, వైవీ ఆనంద్, ఆర్‌వీ అప్పారావు, కె.తిరుపతయ్య, కేబీ నవీన్‌లు ప్రోత్సాహక బహుమతులు అందుకున్నారు. కేటగిరీ 2 యువత, పీ4, ఆర్థిక అభివృద్ధి, సంక్షేమంలో ప్రథమ బహుమతి జీఎన్ రావు, ద్వితీయ బహుమతి సీహెచ్ నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.